జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం 02 మార్చి 2026 | సంపుటి: 18 | సంచిక: 356 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వానసు నామ సంవత్సరం , మాఘ మాసము , ఫల్గుణం, తిథి: ద్వాదశి - 20:45:45 వరకు నక్షత్రం: పునర్వసు - 09:35:50 వరకు కరణం: బవ - 09:38:55 వరకు, బాల: వ - 20:45:45 వరకు పక్షం: శుక్ల యోగం: సౌభాగ్య - 17:01:49 వరకు వారం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL   http://www.prajajyothinews.com   Mail: prajajyothidaily@gmail.com

### మోదీ అధ్యక్షతన భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశం

**పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలపై చర్చ!**


పశ్చిమ ఆసియాలో నెలకొన్న తీవ్ర ఉద్రిక్త పరిస్థితులపై భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ గా చర్చించింది. రాజస్థాన్, గుజరాత్, తమిళనాడు, పుదుచ్చేరిలో రెండు రోజుల పర్యటన తర్వాత రాత్రి తొమ్మిదిన్నర గంటలకు

మిగతా1 2లో..

### దేశవ్యాప్తంగా 350 విమానాలు రద్దు..

మధ్యప్రాచ్యంలో కొనసాగుతున్న రాజకీయ ఉద్రిక్తతలు ఇప్పుడు భారతీయు ప్రయాణ ప్రణాళికలపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతున్నాయి. మార్చి 1వ తేదీ ఆదివారం నాడు, భారతీయ విమానయాన సంస్థలకు చెందిన 350 కి పైగా విమానాలు రద్దు

మిగతా 2లో..



# అలీ ఖమేనీ మృతి

## దాడుల్లో ఖమేనీ కుటుంబ సభ్యులు కూడా మరణం

- ఖమేనీ మృతిని ధ్రువీకరించిన ఇరాన్ మీడియా
- అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్త దాడులు
- రణరంగంగా మారిన పశ్చిమాసియా..
- సైనిక శక్తిని ప్రదర్శిస్తున్న అమెరికా-ఇజ్రాయెల్
- దాడులు, ప్రతిదాడులతో అతలాకుతలం
- ఆయిల్ ట్యాంకర్లపై ఇరాన్ కూడా దాడులు
- 40 రోజులపాటు సంతాపదినాలు ప్రకటన
- ఇజ్రాయెల్ దాడుల్లో ఇరాన్ మాజీ అధ్యక్షుడు మృతి



ఇజ్రాయెల్-అమెరికా సంయుక్తంగా చేసిన దాడుల్లో ఇరాన్‌కు గట్టి దెబ్బ తగిలింది. ఈ సంయుక్త దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ ప్రాణాలు కోల్పోయారు. ఈ విషయాన్ని ఇరాన్ మీడియా ధ్రువీకరించింది. ఆయనతో పాటు కుటుంబ సభ్యులు ఖమేనీ కూతురు, అల్లుడు, మనవరాలు మృతి చెందినట్లు ప్రకటించింది. 40 రోజుల పాటు సంతాప దినాలు పాటించనున్నట్లు అక్కడి ప్రభుత్వం వెల్లడించింది. ఇజ్రాయెల్, అమెరికా కలిసి పక్కా సమాచారంతోనే ఖమేనీని హతమార్చినట్లుగా సమాచారం. శనివారం ఖమేనీ తన కార్యాలయంలో సీనియర్ అధికారులతో సమావేశమయ్యారు. ఇదే అదునుగా భావించి సంయుక్త దాడులకు దిగినట్లు అమెరికా అధికారవర్గాలు పేర్కొన్నట్లు మీడియా కథనాలు వెలువడ్డాయి. ఇదిలా ఉండగా ఖమేనీ మృతికి సంబంధించి తమ దేశ సీనియర్ అధికారులకు స్పష్టమైన సమాచారం అందిదని ఇరాన్ ప్రకటనకు ముందు ఇజ్రాయెల్ మీడియా తెలిపింది. ఆయన మృతదేహాన్ని ఇరాన్ అధికారులు శిథిలాల నుంచి స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొంది. దీనికి సంబంధించిన ఫొటోలను ట్రంప్, నెతన్యాహు చూశారని వెల్లడించింది. ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీలో ఇరాన్ రక్షణ మంత్రి అజీజ్ నాసిర్జాదే, ఇస్లామిక్ రివల్యూషనరీ మిగతా 2లో..

### కొత్త నాయకత్వంతో చర్చలకు రెడీ

- ఇప్పటివరకు 8 మంది నాయకులు హతమయ్యారు
- ఇజ్రాయెల్-అమెరికా ఆపరేషన్ విజయవంతమైంది
- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటన

ఇరాన్‌కు వ్యతిరేకంగా ఇజ్రాయెల్-అమెరికా జరిపిన దాడుల్లో 48 మంది నాయకులు హతమయ్యారని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఈ ఆపరేషన్ విజయవంతమైందని, తాము ఊహించిన దానికంటే వేగంగా మిగతా 12లో..

పశ్చిమాసియాలో ఒక్కసారిగా యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా జరిపిన భారీ దాడిలో ఆ దేశ సర్వోన్నత నేత అయతొల్లా అలీ ఖొమైనీ (86) హతమయ్యారు. ఈ విషయాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ధ్రువీకరించారు. 36 ఏళ్లుగా ఇరాన్‌ను శాసిస్తున్న ఖొమైనీ మరణంతో 46 ఏళ్ల షియా పాలన కీలక మలుపు తీసుకుంది.ఈ దాడికి ప్రతీకారంగా ఇరాన్ వెంటనే ఎదురుదాడులకు దిగింది. ఇజ్రాయెల్‌తో పాటు అమెరికా సైనిక స్థావరాలున్న ఖతార్, బహ్రెయిన్, యూఏఈ, జోర్డాన్, కువైట్‌లపై డ్రోన్లు, క్షిపణులతో విరుచుకుపడింది. దీంతో పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్తతలు భగ్గుమన్నాయి. "తమ నిఘా, అధునాతన ట్రాకింగ్ వ్యవస్థల నుంచి ఖొమైనీ తప్పించుకోలేకపోయారు. ఇరాన్ ప్రజలు తమ దేశాన్ని తిరిగి చేజిక్కించుకోవడానికి ఇదే గొప్ప అవకాశం" అని ట్రంప్ తన ప్రకటనలో పేర్కొన్నారు.

### అమెరికా యుద్ధనౌకపై దాడి చేశాం

- యూఎస్ఎస్ అబ్రహం లింకన్‌పై భారీ దాడి
- ఇరాన్ ప్రభుత్వం సంచలన ప్రకటన

మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరుకున్నాయి. అమెరికా, ఇజ్రాయెల్ దాడులకు ప్రతీకారంగా పర్షియన్ గల్ఫ్‌లో ఉన్న అమెరికా యుద్ధ విమాన వాహక నౌక 'యూఎస్ఎస్ అబ్రహం లింకన్'పై భారీ దాడి చేసినట్లు ఇరాన్ ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) సంచలన ప్రకటన చేసింది. అమెరికా,



మిగతా 12లో..

### ఇరాన్ తాత్కాలిక సుప్రీం లీడర్‌గా అయతొల్లా అరాఫీ

పరిపాలన కోసం ముగ్గురు సభ్యులతో ప్రత్యేక కౌన్సిల్ ఏర్పాటు ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మరణంతో ఆ దేశం కీలక నిర్ణయం తీసుకుంది. ఆయన వారసుడిగా అయతొల్లా అలిరెజా అరాఫీని ఇరాన్ తాత్కాలిక సుప్రీం లీడర్‌గా ఆదివారం నియమించింది. టెహ్రాన్‌లోని నివాసంపై అమెరికా-ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడిలో ఖమేనీ మరణించినట్లు ఇరాన్ అధికారికంగా ప్రకటించింది. ఇస్లామిక్ విప్లవ నేత ఖొమేనీ మరణం తర్వాత, మిగతా 2లో..

### అవసరమైతే తప్ప బయటకు రావొద్దు

గల్ఫ్ దేశాల్లోని తెలుగువారికి రేవంత్ రెడ్డి సూచనలు

అమెరికా, ఇజ్రాయెల్ ఇరాన్‌పై జరిపిన దాడులు, అందుకు ప్రతీకారంగా ఇరాన్ ఎదురుదాడులు చేయడంతో మొత్తం గల్ఫ్ ప్రాంతంలో ఉద్రిక్తతలు తీవ్ర స్థాయికి చేరుకున్నాయి. ఈ సమయంలో తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి శనివారం ఒక ప్రకటన చేశారు. ఇరాన్, గల్ఫ్ దేశాలలో నివసిస్తున్న తెలుగు పౌరులందరూ అత్యంత అప్రమత్తంగా ఉండాలని, భారత రాయబార కార్యాలయాల మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అత్యవసరమైతే తప్పా, ఇళ్ల నుంచి బయటకు మిగతా 2లో..

# పేదల ఇళ్లు కూల్చేస్తావా..?

- ప్రజల ఇళ్లను కూల్చడమే పనిగా కాంగ్రెస్
- అందరం కలసి కాంగ్రెస్ ను ఎదుర్కోవాలి
- తెలంగాణను కాంగ్రెస్ నుంచి కాపాడుకోవాలి
- రేవంత్ ఒక రియల్ ఎస్టేట్ బ్రోకర్.!.
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్
- మూసీ నదీ పరివాహక ప్రాంతాల్లో పర్యటన
- ఇళ్లను కూల్చివేతలపై బాధితులతో చర్చ




తెలంగాణలో ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఇళ్ల కూల్చివేతలపై పెద్ద దుమారం రాజుకుంది. ఇప్పటికే ఖమ్మంలోని కూల్చివేతలపై ప్రజలు రేవంత్ సర్కారుపై తిరగబడ్డారు. మొత్తంగా ఇది పొలిటికల్ టర్న్ తీసుకుంది. దీనిపై బీఆర్ఎస్ కాంగ్రెస్ ల మధ్య మాటల యుద్ధం నడుస్తుంది. మూసీ నదీ పరివాహక ప్రాంతాల్లో ఇళ్లను కూల్చివేతలు అంశంపై బాధితులతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడారు. ప్రజలకు భరోసా ఇచ్చారు. రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమే అని చెప్పారు. అందరు కలసి ఒకరికి మరోకరు అండగా ఉండాలన్నారు. ఇటీవల ఒక చిన్నారి వచ్చి పాప వచ్చి కిడ్డీ బ్యాంక్ ఇచ్చి ఈ డబ్బులు తీసుకొని రేవంత్ రెడ్డిని మా ఇల్లు వదిలేయండని చెప్పమన్నారని విషయంను చెప్పారు. మరో పాప వచ్చి సార్ నా టెడ్డి బేర్ తీసుకొని మా ఇల్లు వదిలేయమని చెప్పండని చెప్పిందని అన్నారు. ప్రజాపాలన అంటూ రేవంత్ ప్రజల గోస తీసుకుంటున్నాడని ఎద్దేవా చేశారు.దేశం కోసం ప్రాణాలు సైతం పణంగా పెట్టి పోరాడి రిటైరైన తర్వాత వచ్చిన డబ్బులతో ఇల్లు కట్టుకుంటే రేవంత్ మా ఇళ్లను ఖాళీ చేయాలని మిగతా 12లో..

### ఖమ్మం భూదాన్ భూములలో భూ దందా

- అధికారుల ఉదాసీనతో రోడ్డుపాలైన సామాన్యులు
- అమాయకులకు కట్టబెట్టిన ప్రభుత్వ భూములు

ప్రభుత్వ భూములని తెలుసుకుని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో పేదలు కట్టుకున్న ఇళ్లను కూల్చిన అధికారులు... ఆ భూములు

మిగతా 12లో..

### మహారాష్ట్రలో ఘోర ప్రమాదం

- బాణసంచా గోడౌన్‌లో ఒక్కాసారిగా పేలుడు
- 15 మంది కార్మికులు మృతి.. 18 మందికి గాయాలు

బాణాసంచా కర్మాగారాల్లో మరణ మృదంగం ఆగడం లేదు. నిన్నటినుంచి మృత్యుఘోష వినిపిస్తోంది. నిన్న కాకినాడ జిల్లా వేట్లపాలెంలో పేలుడు జరిగిన 21 మంది కార్మికులు చనిపోయిన ఘటన మరువక ముందే అలాంటి

మిగతా 12లో..



# నిరుపేదలందరికీ ఇళ్లు, ఇంటి స్థలాలు

- వెలుగుమట్లలో ఈనెల 15లోగా నివాసయోగ్యం
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటన

వెలుగుమట్లలో ఇళ్లు కోల్పోయిన నిరుపేదలందరికీ ఈనెల 15వ తేదీలోగా నివాసయోగ్యంగా ఉన్న ప్రాంతాల్లో ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. వెలుగుమట్లలో భూదాన్‌కు సంబంధించిన 31 ఎకరాల భూముల్లో నిరుపేదలతోపాటు కొందరు ప్రభుత్వ ఉద్యోగులు, గతంలో ఇందిరమ్మ ఇళ్లు తీసుకున్న వారు పొరుగు జిల్లాల నుంచి కూడా వచ్చి ఉంటున్నారని మంత్రి తెలిపారు. వీళ్లలో కొందరు ఓ ముఠాకి రూ.30 వేల నుంచి రూ.8 లక్షల వరకు డబ్బు చెల్లించి షెడ్లు నిర్మించుకున్నారని చెప్పారు. ఆ ముఠాను అరెస్టు చేస్తామని అంతేకాక ముఠా వసూలు చేసిన డబ్బును రికవరీ చేసి బాధితులకు చెల్లిస్తామని మంత్రి స్పష్టం చేశారు. వెలుగుమట్ల బాధితులతో ఖమ్మం కలెక్టరేట్‌లో ఆదివారం సమావేశమైన మంత్రి పొంగులేటి ఈ మేరకు మాట్లాడారు. బాధితులందరికీ న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. అనంతరం మంత్రి పొంగులేటి విలేకరులతో మాట్లాడుతూ.. భూదాన్ భూముల్లో ఇళ్లు కోల్పోయిన మిగతా 12లో..

# సంపాదకీయం

## ఇరు దేశాలు కూర్చుంటేనే సయోధ్య

ప్రపంచంలో ఏ యుద్ధాలను తీసుకున్నా నష్టపోతున్నది ప్రజలే. ఆయా దేశాలు ఆర్థికంగా నష్టపోతున్నాయి. ప్రపంచ దేశాలను నష్టాల కుంపట్లో పడేస్తున్నాయి. రష్యా,ఉక్రెయిన్ యుద్ధం మొదలై నాలుగేళ్లు దాటింది. ఎందుకు యుద్ధం మొదలు పెట్టారో తెలియడం లేదు. అలాగని ముగింపు కూడా పలకడం లేదు. ఈ రావణ కాష్టం ఇప్పట్లో చల్లారేలా లేదు. అగ్రరాజ్యం తలచుకుంటే అంతే సంగతులని రష్యా నిరూపిస్తే... అమెరికా దానిని నిజం చేసింది. రష్యా బాటలోనే అమెరికా కూడా అడపాదడపా దాడులతో ప్రపంచాన్ని గుప్పిట పెట్టుకోవాలని చూస్తోంది. ట్రంప్ అధికారంలోకి వచ్చాక భౌతిక దాడులతో పాటు, ఆర్థిక దాడులతో ప్రపంచాన్ని బెంబేలెత్తిస్తున్నారు. ఇకపోతే ఒకప్పటి సోవియట్ యూనియన్‌లోని ఉక్రెయిన్ అధినేత జెలెన్‌స్కీ చేష్టల కారణంగా రష్యాతో కయ్యానికి దిగారు. పుతిన్, ఎలన్‌స్కీ ఇద్దరూ బాగానే ఉన్నారు. కానీ ఇరు దేశాల ప్రజలు తీరని సంక్షోభంలో కూరుకు పోయాయరు. వేలాదిమంది మృత్యువాత పడ్డారు. ఫిబ్రవరి 24వ తేదీతో ఉక్రెయిన్ యుద్ధం ఐదెయేట ప్రవేశించింది. దీనికి బాధ్యులైన నాటో కూటమి దేశాలు ఎలా, ఎప్పుడు ముగింపు పలుకుతాయో తెలియటం లేదు. నిజానికి ట్రంప్ కూడా ముగింపు చేసే సాహసం జరగడం లేదు. యుద్ధాలకు నేను ముగింపు పలుకుతున్నానని బీరాలు పలికిన ట్రంప్ ఈ యుద్ధాన్ని కూడా ఆపుతానని చెప్పినా, ఆ పని చేయలేక పోయారు. ఉక్రెయిన్ తాజా సంక్షోభానికి నాలుగేళ్లు నిండినప్పటికీ నిజానికి 2014 నుంచి ఈ అంతర్యుద్ధం కొనసాగుతున్నది. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత ఐరోపా ఖండంలో దీర్ఘకాలం సాగిన పోరుగా ఇప్పటికే చరిత్రలో ఉక్రెయిన్ సంక్షోభం నమోదైంది. ఇది ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రపంచం మీద ప్రభావం చూపుతున్నది. ఏ దేశం కూడా ఎదుర్కోని తీవ్రమైన ఆంక్షలను రష్యా మీద నాటో కూటమి దేశాలు అమలు చేస్తున్నాయి. రష్యాతో వాణిజ్య లావాదేవీలు నిర్వహించే భారత్ తదితర దేశాల మీద కూడా అపరాధ పన్నుల విధింపు, ఇతర చర్యలు తీసుకుంటామని అమెరికా బెదిరిస్తున్న సంగతి తెలిసిందే. రష్యా నుంచి చమురు కొనకుండా చేసిన ట్రంప్ ఎలా పెత్తనం సాగిస్తున్నాడో గమనించవచ్చు. ఇప్పటి వరకు ఉక్రెయిన్ పోరులో రెండు దేశాలకు జరిగిన నష్టాల గురించి పరస్పరం అతిశయోక్తులు తప్ప నిజానిజాలు వెల్లడి కావటం లేదు. రెండు వైపులా 20 లక్షల మంది సైనికులు గాయపడటం లేదా మరణించి ఉంటారన్నది ఒక అంచనా. పన్నెండున్నర లక్షల మంది రష్యన్లు మరణించి నట్లు ఉక్రెయిన్ అధికారులు అంచనా వేస్తున్నారు. అయితే సిఎస్ఐఎస్ అనే సంస్థ 3.25 లక్షల మంది మరణించటంతో సహా పన్నెండు లక్షల మంది రష్యా వైపు బాధితులు ఉన్నట్లు చెబుతున్నది. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత ఏ పోరులోనూ ఇంత నష్టం జరగలేదు. తమకు వ్యతిరేకంగా నాటో విస్తరణ పేరుతో ఉక్రెయిన్‌కు సభ్యత్వ మిచ్చి తమ ముంగిటకు అణ్వాయుధాలను మోహరించాలన్న అమెరికా ఎత్తుగడలను వమ్ము చేస్తూ గతంలో తన ప్రాంతంగా ఉన్న క్రిమియా ద్వీపాన్ని రష్యా ఆ ఏడాది విలీనం చేసుకుంది. ఉక్రెయిన్ పాలకులు అప్పటి నుంచి రష్యన్లు మెజారిటీగా ఉన్న తమ డాన్‌బాస్ ప్రాంతంపై దాడులకు మిలిటరీని దించారు. దానికి వ్యతిరేకంగా ఆ ప్రాంతంలో తలెత్తిన తిరుగుబాటుకు రష్యా మద్దతు ఇచ్చింది. సైనిక చర్య ప్రారంభించి నప్పటి నుంచి నాలుగేళ్ల కాలంలో 26 శాతం ఉక్రెయిన్ ప్రాంతాన్ని తన ఆధీనంలోకి తెచ్చుకుంది. మెల్లమెల్లగా కొత్త ప్రాంతాలకు చొచ్చుకుపోతున్నది. ఈ నాలుగేళ్ల యుద్ధ పర్యవసానాలను పరిశీలిస్తే ఇది అంత తేలికగా ముగిసేలా లేదు. పుతిన్ కూడా వదిలేలా లేరు. ఇప్పుడున్న యథాతథ స్థితిలో పోరు ముగించటానికి తాము సిద్ధమేనని, అయితే డాన్‌బాస్ తూర్పు ప్రాంతంలో తమ మిలిటరీ అక్కడే ఉండాలని జెలెన్‌స్కీ పట్టుబడుతున్నాడు. ఉక్రెయిన్ తిరుగుబాటు ప్రాంతాలకు స్వాతంత్ర్యం ఇవ్వాలని, దాని మిలిటరీ బలం, ఆయుధాలను పరిమితం చేయాలని, మరేదేశ మిలిటరీ ఏ రూపంలోనూ ఉక్రెయిన్ గడ్డ మీద ఉండకూడదని పుతిన్ పునరుద్ఘాటిస్తున్నాడు. అయితే అమెరికా ప్రభావంలో ఉన్న జెలెన్‌స్కీ మాత్రం పాత సోవియట్ బంధాన్ని మరచి వ్యవహరించడమే యుద్ధానికి హేతువుగా గుర్తించాలి. ప్రస్తుతం రష్యా ఆధీనంలో ఉన్న ప్రాంతం పారిశ్రామికంగా, మిలిటరీ రవాణాకు కీలకమైన రైల్వేలు, రోడ్లు ఈ ప్రాంతంలోనే ఉన్నందున వాటిని వదులుకొనేందుకు పుతిన్ సిద్ధంగా లేడు. ఇకపోతే దాడుల కారణంగా ఉక్రెయిన్ జనాభా 4.2 కోట్ల మందిలో నాలుగో వంతు మంది ఇతర దేశాలకు తరలిపోయినట్లు చెబుతున్నారు. రష్యా ఆధీనంలోని ప్రాంతాలలో 50 లక్షల మంది నివశిస్తున్నారు. క్రిమియాతో సహా 26 శాతం భూ భాగాన్ని ఉక్రెయిన్ కోల్పోయింది. అయితే జెలెన్‌స్కీ దళాలు తిరిగి స్వాధీనం చేసుకున్న ప్రాంతాలను తీసి వేస్తే ఆ మొత్తం 20 శాతానికి తగ్గినట్లు మరొక అంచనా. గత మూడు సంవత్సరాల్లో పెద్దగా రష్యన్లు ముందుకు పోలేదని మరి కొందరు చెబుతున్నారు. రష్యా సైనిక చర్య ప్రారంభం నుంచి నాలుగేళ్లలో ఉక్రెయిన్ ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా నష్టపోయింది. రష్యా ప్రధాన కేంద్రీకరణ మౌలిక సదుపాయాలను నాశనం చేయటం, ఆర్థిక మూలాలను దెబ్బ తీయటంపైనే కొనసాగుతున్నది. విద్యుత్ సరఫరా తీవ్రంగా దెబ్బతిన్న కారణంగా ఫ్యాక్టరీలను నడిపేందుకు డీజిల్ జనరేటర్లను ఆశ్రయించాల్సిన దుస్థితి. మిలిటరీ చర్య ప్రారంభించిన తొలి రోజుల్లో పుతిన్ యంత్రాంగం వేసిన అంచనాలు దెబ్బతిన్నాయి. నాటో కూటమి దేశాలు ఉక్రెయిన్‌కు అవసరమైన ఆయుధాలు, ఆర్థిక సాయంతో పాటు రష్యన్ మిలిటరీ కదలికల గురించి కీలకమైన సమాచారాన్ని అందించటంతో తీవ్రమైన ఎదురుదెబ్బలు తగిలాయి. దాంతో వ్యూహం మార్చు కోవాల్సి వచ్చింది. కొన్ని వారాల్లో కీవ్ పతనం అవుతుందన మాస్కో అంచనాలు తప్పాయి. రష్యా కోరిన విధంగా కొంత ప్రాంతాన్ని కోల్పోయి ఒప్పందం చేసుకుంటే సరే లేకపోతే ఉక్రెయిన్ గెలిచే అవకాశాలు లేవని డోనాల్డ్ ట్రంప్ గతేడాది నవంబరులో బహిరంగంగానే చెప్పాడు. గతేడాది ఇరాన్ మీద దాడులు, మరోసారి హెచ్చరికలు, వెనిజులా అధ్యక్షుడిని అపహరించిన డోనాల్డ్ ట్రంప్ రష్యా మీద చర్యకు ఎందుకు వెనకాడుతున్నట్లు అని కొందరు విశ్లేషకులు ప్రశ్నిస్తున్నారు. రష్యా మీద ఎన్ని ఆంక్షలు విధించినప్పటికీ అవి పనిచేయటం లేదని ట్రంప్‌కు అర్ధమైంది. మొత్తానికి ఈ రావణ కాష్టం చల్లారేలా లేదు. ఇరు దేశాలు కూర్చుంటేనే సయోధ్య కుదరగలదు. అమెరికాలాంటి దేశాలు, నాటో జోక్యం వల్లనే ఇది మరింత ముదిరిందన్న సుస్పష్టం.

# అలీ ఖమేనీ మృతి

మొదటిపేజీ తరువాయి..

గార్డ్ కార్ప్స్ కమాండర్ మహ్మద్ పక్పూర్ కూడా మరణించినట్లు సమాచారం. ఖమేనీని అమరవీరుడిగా ఇరాన్ ప్రభుత్వం అభివర్ణించింది. ఇరాన్ గొప్పనాయకుడు, పండితుడిని కోల్పోయినట్లు పేర్కొంది. ఖమేనీ హత్య, నిరంకుశులపై గొప్ప తిరుగుబాటుకు లాంచ్ ప్యాడ్ అవుతుందని ఇరాన్ జాతీయ భద్రతా మండలి పేర్కొంది. ఈ పెద్ద నేరానికి సమాధానం చెప్పకుండా వదలబోమని ఇరాన్ క్యాబినెట్ హెచ్చరించినట్లు తెలుస్తోంది. మధ్యప్రాచ్యంలో ఇరాన్‌ను ప్రాంతీయ శక్తిగా మార్చడానికి ఖమేనీ ప్రయత్నించారు. 1989లో ఆయతుల్లా రుహోల్లా ఖమేనీ మరణం తర్వాత పగ్గాలు చేపట్టినప్పటి నుంచి ఖమేనీ ఇస్లామిక్ రిపబ్లిక్‌ను నాటకీయంగా మార్చేశారు. షియా ముస్లిం మతాధికారుల పాలనను పరిపుష్టం చేశారు. పారామిలిటరీ రివల్యూషనరీ గార్డ్‌ను తన పాలనకు ఆధారమైన అతి ముఖ్యమైన సంస్థగా నిర్మించారు. ఆపరేషన్ తొలిరోజే ఖమేనీ మృతిచెందినప్పటికీ పశ్చిమాసియాలో భీకర యుద్ధం కొనసాగుతోంది. గల్ఫ్ అంతటా యుద్ధ జ్వాలలు ఎగసిపడుతున్నాయి. ఇరాన్ లక్ష్యంగా అమెరికా, ఇజ్రాయెల్ భారీ దాడులకు దిగాయి. ఇరాన్ అధికారికంగా ఎలాంటి ప్రకటనా చేయలేదు. గతానికి భిన్నంగా ఈసారి పగటి వెలుగులోనే అమెరికా దాడులకు దిగింది. శనివారం ఇజ్రాయెల్, అమెరికాలు సంయుక్తంగా ఇరాన్‌పై దాడులు ప్రారంభించాయి. ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ కార్యాలయమే లక్ష్యంగా దాడులు చేశాయి. అయితే ఆ సమయంలో ఖమేనీ అక్కడ లేరని అధికారిక వర్గాలు తెలిపాయి. కాగా, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇరాన్ పై పోరాటాన్ని ప్రారంభించామని పేర్కొనగా, పెంటగాన్ దీనికి 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ' అని పేరు పెట్టింది. మరోవైపు ఇరాన్ నుంచి ఎదురవుతున్న అస్తిత్వ ముప్పును ఎదుర్కోవడమే లక్ష్యంగా తాము దాడులకు దిగామని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు తెలిపారు. మరోవైపు ఇజ్రాయెల్-అమెరికా చేసిన దాడుల్లో దక్షిణ ఇరాన్‌లోని బాలికల పాఠశాలలో 86 మంది విద్యార్థులు మరణించారు. ఈ విషయాన్ని ఇరాన్ ప్రభుత్వ వార్తా సంస్థ ఐఆర్ఎన్ఏ వెల్లడించింది. హోర్మోజ్‌గాన్ ప్రావిన్స్‌లోని మినాబ్ నగరంలో ఈ దాడి జరిగిందని ఐఆర్ఎన్ఏ పేర్కంది. వాస్తవానికి ఈ సిటీలో ఇరాన్ పారామిలిటరీ లివల్యూషనరీ గార్డ్‌కు చెందిన ఒక స్థావరం ఉంది. టెహ్రాన్‌లోని నిఘా కార్యాలయం సమీపంలో మూడు పేలుళ్లు సంభవించాయి. 200 యుద్ధ విమానాలతో ఇరాన్‌లోని 500 లక్ష్యాలపై దాడులు చేసినట్లు ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించింది. ఇరాన్ ఒకవైపు, అమెరికా-ఇజ్రాయెల్ కూటమి మరోవైపు నిలిచి తమ సైనిక శక్తిని ప్రదర్శిస్తున్నాయి. ఈ మూడు దేశాల మధ్య ఉన్న సైనిక సామర్థ్యాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన ఆయుధ సంపత్తి కలిగిన అమెరికా, సంఖ్యాపరంగా బలమైన ఇరాన్, సాంకేతికతలో మేటి అయిన ఇజ్రాయెల్ మధ్య పోరు ఆసక్తికరంగా మారింది. అమెరికా తన ప్రయోజనాల కోసం పశ్చిమాసియాలో సుమారు 40,000 మంది సైనికులను, అత్యాధునిక యుద్ధనౌకలను మోహరించింది. యూఎస్ఎస్ జెరాల్డ్ ఆర్ ఫోర్డ్, యూఎస్ఎస్ అబ్రహాం లింకన్ వంటి భారీ విమానవాహక నౌకలు ఈ ప్రాంతంలో ఉన్నాయి. వీటిలో ఎఫ్-35 స్టెల్త్ యుద్ధ విమానాలు సిద్ధంగా ఉన్నాయి. బహ్రెయిన్‌లో అమెరికా నేవీ 5వ ఫ్లీట్ ప్రధాన కార్యాలయం ఇక్కడే ఉంది. ఖతార్ (అల్ ఉదైద్)లో సెంట్రల్ కమాండ్ హెడ్ క్వార్టర్స్, 10 వేల మంది సైనికులు ఉండగా.. యూఏఈ ఒ కువైట్‌లో డ్రోన్లు, నిఘా విమానాలకు కీలకంగా ఉన్నాయి. దీంతో పాటు థాడ్, పేట్రియాట్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్ శత్రు క్షిపణులను అడ్డుకోవడానికి మోహరించారు. దీర్ఘకాలిక ఆంక్షలు ఉన్నప్పటికీ, ఇరాన్ స్వదేశీ సాంకేతికతతో భారీ క్షిపణి వ్యవస్థను నిర్మించుకుంది. 6.1 లక్షల మంది క్రియాశీల సైనికులు, 2 లక్షల మంది సుశిక్షిత ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కోర్ దళం దీని ప్రధాన బలంగా మారింది. ఇరాన్‌లో 2,000 కిలోమీటర్ల పరిధితో 3,000కు పైగా బాలిస్టిక్ క్షిపణులు ఉన్నాయి. ఇరాన్ వద్ద వేల సంఖ్యలో ఆత్మాహుతి డ్రోన్లు ఉన్నాయి. దాదాపు 6,000 నౌకాదళ మందుపాతరలతో హోర్ముజ్ జలసంధిని మూసివేసే సత్తా ఇరాన్‌కు ఉంది. ఇజ్రాయెల్ సంఖ్యాబలం కంటే నాణ్యత, వేగంపై ఆధారపడుతుంది. ఎఫ్-35, ఎఫ్-16 వంటి 600కు పైగా అధునాతన యుద్ధ విమానాలు ఉన్నాయి. కచ్చితమైన లక్ష్యాలను ఛేదించడంలో ఇవి ప్రపంచంలోనే మేటి. క్షిపణి రక్షణ, ఐరన్ డోమ్ స్వల్ప శ్రేణి రాకెట్లను అడ్డుకుంటుంది. డేవిడ్ స్లింగ్, యారోలు మధ్యంతర, సుదూర క్షిపణులను గగనతలంలోనే ధ్వంసం చేస్తాయి. అణ్వాస్త్రాలు గురించి అధికారికంగా ప్రకటించకపోయినా, ఇజ్రాయెల్ వద్ద 90కి పైగా అణ్వాస్త్రాలు, 6,500 కి.మీ పరిధి గల జెరికో-3 క్షిపణులు ఉన్నాయి. మిడిల్ ఈస్ట్ లో జరుగుతున్న యుద్ధంలో సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మరణం తర్వాత, మాజీ అధ్యక్షుడు మహమూద్ అహ్మదీనెజాద్ కూడా ప్రాణాలు కోల్పోయారు. ఇరాన్ లేబర్ న్యూస్ ఏజెన్సీ ఆదివారం (మార్చి 1) నాడు ఇజ్రాయెల్-అమెరికా సంయుక్తంగా చేపట్టిన వైమానిక దాడుల్లో మహమూద్ అహ్మదీనెజాద్ మరణించారని పేర్కొంది. ఆయన 2005 నుండి 2013 వరకు ఇరాన్ అధ్యక్షుడిగా సేవలు అందించారు. ఈశాన్య టెహ్రాన్ లోని నర్మాక్ లోని మాజీ అధ్యక్షుడు అహ్మదీనెజాద్ నివాసం లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్, అమెరికా ఎయిర్ స్ట్రైక్స్ చేసింది. అందులో ఆయనతో పాటు పలువురు బాడీగార్డులు మరణించారని నివేదిక పేర్కొంది. అధ్యక్షుడు కావడానికి ముందు, అహ్మదీనెజాద్ అర్దబిల్ ప్రావిన్స్ గవర్నర్ గా, టెహ్రాన్ మేయర్ గా సేవలు అందించారు. ఆయన పాశ్చాత్య వ్యతిరేక వైఖరితో గుర్తింపు పొందారు. అహ్మదీనెజాద్ పలుమార్లు ఇజ్రాయెల్ ఉనికిని తీవ్రంగా ఖండించారు. ప్రపంచ పటం నుండి ఇజ్రాయెల్‌ను తాను తొలగిస్తానని కూడా గతంలో పలుమార్లు వ్యాఖ్యానించారు. అయతుల్లా అలీ ఖమేనీ మరణంపై ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పేజేష్కియాన్ సంతాపం ప్రకటించారు. అత్యున్నత నాయకుడి మరణం తర్వాత కొత్త నాయకత్వ మండలి తన పనిని ప్రారంభించిందని పేర్కొన్నారు. అమెరికా, ఇజ్రాయెల్ ల దాడులకు ఇరాన్ ఆర్మీ గట్టిగా సమాధానం ఇస్తుందన్నారు. ఖమేనీ మరణం కేవలం పశ్చిమ ఆసియా రాజకీయాల్లోనే కాకుండా, 36 సంవత్సరాల పాటు ఇరాన్ పై నియంత్రణను కొనసాగించిన ఆయన పాలనపై కొత్త చర్చను కూడా లేవనెత్తింది. ఖమేనీ ఇరాన్ లో తన పూర్వీకుడు అయతుల్లా రుహోల్లా ఖమేనీ వలె ప్రభావవంతంగా ఉన్నారని చెబుతున్నారు. రుహెల్లా 1979 లో ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్ ను స్థాపించి గుర్తింపు పొందారు. అయతుల్లా అలీ ఖమేనీ మరణించిన తరువాత, కాశ్మీర్ నుండి కర్ణాటక వరకు, భారతదేశంలోని వివిధ ప్రాంతాలలో షియా వర్గానికి చెందిన ప్రజలు ఆదివారం వీధుల్లోకి వచ్చి ఈ పరిణామాలపై ఆగ్రహం మరియు దుఃఖాన్ని వ్యక్తం చేశారు. న్యూఢిల్లీ, బీహార్, జార్ఖండ్ మరియు తెలంగాణాలో కూడా సంతాపం మరియు నినాదాలు చేసిన దృశ్యాలు కనిపించాయి, ఇక్కడ ఖమేనీ పోస్టర్లను పట్టుకున్న నిరసనకారులు అమెరికా మరియు ఇజ్రాయెల్ సైనిక చర్యలపై తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. పశ్చిమాసియాలో యుద్ధం మరింత తీవ్రమవుతోంది. దాడులు, ప్రతిదాడులతో ఆ ప్రాంతమంతా అతలాకుతలం అవుతోంది. ఇరాన్ ఇప్పుడు ఆయిల్ ట్యాంకర్లపై కూడా దాడులకు దిగుతోంది. ఒమన్ వార్తా సంస్థ తెలిపిన వివరాల ప్రకారం, ముసందమ్ ద్వీపకల్పం సమీపంలో 15 మంది భారతీయ సిబ్బందితో ప్రయాణిస్తున్న పలావు జెండా కలిగిన ఆయిల్ ట్యాంకర్‌పై ఇరాన్ దాడి చేసింది.

ఆదివారం జరిగిన ఈ దాడిలో నలుగురు వ్యక్తులు గాయపడినట్లు ఒమన్ అధికారులు ప్రకటించారు. శనివారం ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడులు ప్రారంభించాయి. దీనికి ప్రతీకారంగా ఇరాన్- ఇజ్రాయెల్ సహా పలు గల్ఫ్ దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తోంది. ముఖ్యంగా ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మరణించారని ఆదివారం తెల్లవారుజామున టెహ్రాన్ ప్రకటించిన తర్వాత, ఇరాన్ ప్రతీకార తన దాడులను తీవ్రత మరింత పెంచింది. ముసందమ్ గవర్నరేట్‌లోని ఖసాబ్ రేవుకు సుమారు 5 నాటికల్ మైళ్ల దూరంలో 'స్కైలైట్' అనే ఆయిల్ ట్యాంకర్‌పై ఈ దాడి జరిగినట్లు ఒమన్ మెరైన్ సెక్యూరిటీ సెంటర్ తెలిపింది. అయితే నౌకలో ఉన్న మొత్తం 20 మంది సిబ్బందిని (వీరిలో 15 మంది భారతీయులు, ఐదుగురు ఇరాన్ పౌరులు ఉన్నారు) సురక్షితంగా ఖాళీ చేయించినట్లు అధికారులు పేర్కొన్నారు. గాయపడిన నలుగురు సిబ్బందికి వివిధ స్థాయిల్లో చికిత్స అందిస్తున్నట్లు సమాచారం. ఈ ఘటనకు సంబంధించి భారత్ ఇప్పటికే సంబంధిత అధికారులతో సంప్రదింపులు జరుపుతోంది.

### మోదీ అధ్యక్షతన భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశం

మొదటిపేజీ తరువాయి..

ఢిల్లీ చేరుకున్న ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. అమెరికా, ఇజ్రాయెల్ దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మృతి తర్వాత పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులను ఈ భేటీలో సమీక్షించారు. సభ్యులు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, హోంమంత్రి అమిత్ షా, విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోభాల్, ప్రధాని మోదీ ముఖ్య కార్యదర్శులు మిశ్రా, శక్తికాంతదాస్, అనిల్ చౌహాన్, కేబినెట్ కార్యదర్శి సోమనాథన్, విదేశాంగ కార్యదర్శి విక్రం మిస్త్రీ ఈ సమావేశంలో పాల్గొన్నారు. పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులు, భారత్‌పై వాటి ప్రభావాన్ని ఉన్నతాధికారులు ఈ భేటీలో వివరించినట్లు సంబంధితవర్గాలు తెలిపాయి. పశ్చిమాసియాలోని భారతీయుల భద్రత, దుబాయ్, దోహా, ఆ ప్రాంతంలోని ఇతర విమానాశ్రయాల్లో చిక్కుకుపోయిన వారితోపాటు పరిస్థితులు మరింత విషమిస్తే ఎలా వ్యవహరించాలనే అంశంపై ప్రధానంగా చర్చించినట్లు తెలుస్తోంది. పశ్చిమాసియాలోని గగనతలం దాదాపు మూతపడింది. దేశ భద్రతపై అత్యున్నత నిర్ణయాలను క్యాబినెట్ కమిటీ ఆన్ సెక్యూరిటీ (సీసీఎస్) సమావేశంలో తీసుకుంటారు. ఈ కేబినెట్‌కు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షత వహించగా హోం శాఖ మంత్రి అమిత్ షా, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సభ్యులుగా ఉన్నారు. ఇంకా పలువురు ఉన్నతాధికారులు కూడా ఈ సమావేశంలో పాల్గొనే అవకాశం ఉంటుంది. అంతకుముందు పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో దేశ భద్రతపై అత్యున్నత నిర్ణయాలు తీసుకునే క్యాబినెట్ కమిటీ ఆన్ సెక్యూరిటీ సమావేశమైంది.

### దేశవ్యాప్తంగా 350 విమానాలు రద్దు..

మొదటిపేజీ తరువాయి..

అయ్యాయి. పౌర విమానయాన మంత్రిత్వ శాఖ తాజా డేటా ప్రకారం, మధ్యప్రాచ్య గగనతలంలో విధించిన ఆంక్షల కారణంగా విమానయాన రంగంలో ఈ పెద్ద అంతరాయం ఏర్పడింది. ప్రారంభంలో 444 విమానాలు రద్దు అవుతాయని భావించినప్పటికీ, ఈ సంఖ్య 350కి పరిమితం కావడం ఉపశమనం కలిగించింది. ఫిబ్రవరి 28న 410 దేశీయ విమానాలు రద్దు చేస్తున్నట్లు విమానయాన మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. దేశంలోని అత్యంత రద్దీగా ఉండే విమానాశ్రయాలు ఈ అంతర్జాతీయ సంక్షోభం భారాన్ని భరిస్తున్నాయి. ్రూ× వర్గాల సమాచారం ప్రకారం, ఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో 100 విమానాలు నిలిచిపోగా, ముంబై విమానాశ్రయంలో 125 విమానాలు రద్దు అయ్యాయి. తాజా ఉద్రిక్త పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, భారతదేశంలోని అన్ని ప్రధాన విమానాశ్రయాలను అప్రమత్తంగా ఉంచారు. మంత్రిత్వ శాఖ, విమానయాన సంస్థలు, విమానాశ్రయ నిర్వాహకులు నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నారు. ప్రయాణీకుల రద్దీని నిర్వహించడానికి, అవసరమైన సహాయం అందించడానికి, ఏదైనా ఊహించని మళ్లింపులను సజావుగా నిర్వహించడానికి విమానాశ్రయాలలో సీనియర్ అధికారులను నియమించారు

### అవసరమైతే తప్ప బయటకు రావొద్దు


మొదటిపేజీ తరువాయి..

రావొద్దని సూచించారు. ఏదైనా అత్యవసర పరిస్థితి ఏర్పడితే, కేంద్ర ప్రభుత్వంతో కలిసి ప్రతి తెలుగు పౌరుడిని సురక్షితంగా వెనక్కి తీసుకురావడానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ ఉద్రిక్త పరిస్థితుల్లో తెలంగాణ ప్రభుత్వం తమ ప్రజల రక్షణ పట్ల ఆందోళన చెందడం సహజం. ఎందుకంటే లక్షలాది మంది తెలుగు వారు ఈ గల్ఫ్ దేశాలలోనే ఉపాధి పొందుతూ తమ కుటుంబాలను పోషించుకుంటున్నారు. సంబంధిత దేశాల్లోని భారత రాయబార కార్యాలయాలు, కాన్సులేట్‌లతో నిరంతరం సంప్రదింపులు జరపాలని, అవసరమైన చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆయా దేశాల్లో నివసిస్తున్న తమ పౌరుల పరిస్థితిని తెలంగాణ ప్రభుత్వం నిశితంగా గమనిస్తోందని ఆయన తెలిపారు. తెలంగాణ పౌరుల భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని రేవంత్ రెడ్డి తన సందేశంలో పేర్కొన్నారు. తెలుగు సోదర సోదరీమణులందరూ సురక్షితంగా ఉంటారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మవద్దని, కేవలం అధికారిక సమాచారాన్ని మాత్రమే విశ్వసించాలని ఆయన కోరారు. అక్కడ చిక్కుకున్న వారిని పరిస్థితులను అర్థం చేసుకుని క్షేమంగా భారత్‌కు తరలించడానికి చర్యలు తీసుకోవాలని విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్ జైశంకర్ ను రేవంత్ రెడ్డి కోరారు. మొత్తం గల్ఫ్ ప్రాంతం యుద్ధ జ్వాలల్లో చిక్కుకున్న ఈ సమయంలో, సీఎం రేవంత్ ఇచ్చిన ఈ భరోసా అక్కడ నివసిస్తున్న వారి కుటుంబాలకు ఊరటనిచ్చింది. గల్ఫ్ సంక్షోభం సమయంలో తెలంగాణ ప్రభుత్వం ఇటువంటి సవాలును ఎదుర్కోవడం ఇదే తొలిసారి కాదు. జూన్ 2025లో ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధ సమయంలో కూడా తెలంగాణకు చెందిన 25 మందిని (ఏడుగురు ఇరాన్ నుండి, 18 మంది ఇజ్రాయెల్ నుండి) సురక్షితంగా స్వస్థలాలకు తీసుకువచ్చారు.

### ఇరాన్ తాత్కాలిక సుప్రీం లీడర్‌గా అయతొల్లా అరాఫీ

మొదటిపేజీ తరువాయి..

ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మరణంతో ఆ దేశం కీలక నిర్ణయం తీసుకుంది. ఆయన వారసుడిగా అయతొల్లా అలిరెజా అరాఫీని ఇరాన్ తాత్కాలిక సుప్రీం లీడర్‌గా ఆదివారం నియమించింది. టెహ్రాన్‌లోని నివాసంపై అమెరికా-ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడిలో ఖమేనీ మరణించినట్లు ఇరాన్ అధికారికంగా ప్రకటించింది. ఇస్లామిక్ విప్లవ నేత ఖొమేనీ మరణం తర్వాత, 1989 నుంచి ఖమేనీ ఇరాన్ అత్యున్నత నాయకుడిగా కొనసాగుతూ వచ్చారు. ఖమేనీ మరణం తర్వాత దేశ పాలనా వ్యవహారాలను పర్యవేక్షించేందుకు ముగ్గురు సభ్యులతో



కూడిన కౌన్సిల్‌ను ఏర్పాటు చేశారు. ఇందులో అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్, జ్యుడీషియరీ చీఫ్ గులాంహొస్సేన్ మొహసెని ఎజెయి, గార్డియన్ కౌన్సిల్ జ్యూరిస్ట్ ఉంటారని 'ఐఆర్ఎన్ఏ' (ఐఆర్ఎన్ఏ) వార్తా సంస్థ తెలిపింది. ఇరాన్ రాజ్యాంగం ప్రకారం, 88 మంది సభ్యులున్న అసెంబ్లీ ఆఫ్ ఎక్స్‌పర్ట్స్ తదుపరి పూర్తిస్థాయి సుప్రీం లీడర్‌ను ఎన్నుకునే వరకు ఈ కౌన్సిల్ బాధ్యతలు నిర్వహిస్తుంది. రష్యన్ మీడియా సంస్థ 'ఆర్టీ' (ఆర్టీ) కథనం ప్రకారం.. 1959లో ఇరాన్‌లోని మేబోద్‌లో జన్మించిన అయతొల్లా అరాఫీ, షియా మతగురువుగా, ఇస్లామిక్ న్యాయనిపుణుడిగా పేరు పొందారు. 2016 నుంచి ఇరాన్ ఇస్లామిక్ సెమినరీస్ మేనేజ్‌మెంట్ సెంటర్ హెడ్‌గా, ప్రఖ్యాత కోమ్ సెమినరీ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. దేశ చట్టాలను, ఎన్నికలను పర్యవేక్షించే శక్తివంతమైన గార్డియన్ కౌన్సిల్‌లో కూడా ఆయన సభ్యుడిగా ఉన్నారు. గతంలో 2008 నుంచి 2018 వరకు అల్-ముస్తఫా ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ప్రెసిడెంట్‌గా కూడా అరాఫీ పనిచేశారు.

**FORM IV**
**(Rule 8)**

**UNDER THE PRESS AND REGISTRATION OF BOOKS ACT, 1867 STATEMENT ABOUT OWNERSHIP AND OTHER PARTICULARS ABOUT NEWSPAPER PRAJA JYOTHI**

| | | |
|---|---|---|
| 1. Place of Publication | : | Adilabad, Rangareddy (Hyderabad), Nizamabad, Warangal |
| 2. RNI NO. | : | TELTEL/2008/24799 |
| 3. Periodicity of its publication | : | DAILY |
| 4. Printer's Name | : | V. SRINIVAS REDDY |
| Nationality | : | INDIAN |
| Address | : | H.No. 1-2-125/1, Shanti Nagar, Adilabad-504 001. T.S. |
| 5. Publisher's Name | : | V. SRINIVAS REDDY |
| Nationality | : | INDIAN |
| Address | : | H.No. 1-2-125/1, Shanti Nagar, Adilabad-504 001. T.S. |
| 6. Editor's Name | : | V. SRINIVAS REDDY |
| Nationality | : | INDIAN |
| Address | : | H.No. 1-2-125/1, Shanti Nagar, Adilabad-504 001. T.S. |
| 7. Names and addresses of individuals who own the newspaper and partners or shareholders holding more than one percent of the total capital | : | SAI KRISHNA PUBLICATIONS (Partnership Firm)<br>(1) V SRINIVAS REDDY H.No. 1-2-125/1, Shanti Nagar, Adilabad-504 001. T.S.<br>(2) V MANJULA REDDY H.No. 1-2-125/1, Shanti Nagar, Adilabad-504 001. T.S. |

I, V SRINIVAS REDDY, here by declare that the particulars given above are true to the best of my knowledge and belief.

Sd/-
**V SRINIVAS REDDY**
**Publisher**

Date: 28.02.2026

## పేదల ఇంటి కలను నిజం చేస్తున్న ఇందిరమ్మ ఇల్లు పథకం

• మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ





**మంచిర్యాల, 1, మార్చి (ప్రజా జ్యోతి) :**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇల్లు పథకం పేదల సొంతింటి కలను నిజం చేస్తోందని మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ అన్నారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 6వ డివిజన్‌లో లబ్ధిదారు అయిన కనకమ్మ నిర్మించుకున్న నూతన ఇందిరమ్మ ఇంటికి సురేఖ గృహప్రవేశం చేసి మున్సిపల్ మేయర్ ధర్మి మధుకర్ తో కలిసి ఆ ఇంటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా సురేఖ మాట్లాడుతూ, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి పక్కా గృహం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. గృహప్రవేశం చేసిన లబ్ధిదారు కనకమ్మకు సురేఖ, మేయర్ మధుకర్ లు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారు కనకమ్మ సురేఖను శాలువాతో ఘనంగా సన్మానించారు. తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించడంలో సహకరించిన మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, సురేఖకు ఈ సందర్భంగా లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఇల్లు లేని నిరుపేదలకు ఈ పథకం కొండంత అండగా నిలుస్తోందని లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 7వ డివిజన్ కార్పొరేటర్ వేల్పుల రవిందర్, 29వ డివిజన్ కార్పొరేటర్ బండారి సుధాకర్, 3వ డివిజన్ కార్పొరేటర్ పత్తి ప్రకృతి--వెంకటేష్, నస్పూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి నూకల రమేష్, వివిధ విభాగాల అధికారులు, కాంగ్రెస్ నాయకులు, మహిళా ప్రతినిధులు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## రాముని చెరువు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన కార్పోరేటర్లకు ఘన సన్మానం





**మంచిర్యాల,1, మార్చి, (ప్రజా జ్యోతి) :**
రాముని చెరువు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నూతనంగా ఎన్నికైన 51వ, 52వ డివిజన్ కార్పోరేటర్లు స్వప్నా- శ్రీనివాస్ నీలి అలాగే స్రవంతి -రవికిషోర్ రావు లకు సాదర ఆహ్వానం పలికి ఘనంగా, ఆత్మీయంగా సన్మానం చేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రాముని చెరువు కట్టపై నెలకొన్న పలు సమస్యలను కార్పోరేటర్ల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్యలను ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు మరియు కొక్కిరాల సురేఖ ల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేసి, అభివృద్ధి చర్యలు చేపడతామని ఈ సందర్భంగా కార్పోరేటర్లు హామీ ఇచ్చారు. వారి సహృదయ స్పందనకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ, కార్యక్రమానికి హాజరైన వాకర్స్ మిత్రులు, పెద్దలందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ విషయాన్ని మంచిర్యాల రాముని చెరువు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు వెల్లడించారు

## ఫిజికల్ సైన్స్ రాష్ట్రస్థాయి టాలెంట్ పరీక్షలో కిష్టాపూర్ విద్యార్థి ప్రతిభ

**జన్నారం, మార్చ్ 1 (ప్రజాజ్యోతి) :** ఇటీవల నిర్వహించిన ఫిజికల్ సైన్స్ రాష్ట్రస్థాయి టాలెంట్ పరీక్షల్లో జన్నారం మండలంలోని కిష్టాపూర్ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని అనన్య రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు సాధించిందని, విద్యార్థిని అనన్య గైడ్ టీచర్ రమేష్ ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ రమేష్ చేతుల మీదుగా మెమెంటో తో పాటు సర్టిఫికెట్ మరియు ప్రైజ్ మనీ అందుకున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుండ రాజన్న తెలిపారు. ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ లో రాష్ట్రస్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించిన విద్యార్థిని అనన్య ను శనివారం రోజున పాఠశాలలో జరిగిన జాతీయస్థాయి సైన్స్ దినోత్సవ వేడుకలలో జన్నారం ఫారెస్ట్ డివిజన్ అధికారి రామ్మోహన్ మరియు ప్రధానోపాధ్యాయులు గుండ రాజన్న ఉపాధ్యాయ బృందం విద్యార్థుల తల్లిదండ్రులు ఘనంగా సన్మానించారు. రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు సాధించిన పట్ల అనన్యను మంచిర్యాల జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్య గ్రామ సర్పంచ్ వాసాల నరేష్ అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ శ్రీమతి మంగ పాఠశాల ఉపాధ్యాయులు జాడి మురళి, దాముక కమలాకర్, గోవర్ధన చారి, గుండి నరహరి శర్మ ,వావిలాల వాసు, బుచ్చి లింగయ్య, ప్రకాష్, నాగేష్, మణెమ్మ ,జ్యోతిశీల, అశోక్, కాంతయ్య, శ్రీనివాస్, రజిత రాణి, సుస్మిత,అజీమ్,స్వప్న తదితరులు అభినందించారు.

## ఎస్ ఎస్ సి 1999-2000. బ్యాచ్ 30వెల నగదు ఆర్థిక సహాయం



**ఖానాపూర్ మార్చ్ 1( ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1999 -2000 సంవత్సరం వరకు చదువుకున్న విద్యార్థుల ఆధ్వర్యంలో వారితో కలిసి చదువుకున్న బాల్యమిత్రుడు నజీముద్దీన్ రెండు కిడ్నీలు ఫెయిల్ అయి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని కులమతాలకు అతీతంగా మిత్రులు ఏకమై రూ30 వేలు నగదు 50 కేజీల బియ్యం ఆదివారం నజీముద్దీన్ స్వగ్రామమైన మండలంలోని దిలావర్పూర్ గ్రామానికి వెళ్లి అందచేసి తమ ఉదారతను చాటుకున్నారు ఈ కార్యక్రమంలో బ్యాచ్ మిత్ర బృందం జన్నారపు శంకర్,వేల్పుల నవీన్ కుమార్,బుర్ర రమేష్ గౌడ్,ఎనగందుల నరేష్,లోకిని జూన్ కుమార్,సట్ల శశిధర్ గట్ల రవికుమార్, అజార్, కత్తి మహేందర్, రాసమల్ల భద్రయ్య, కటకం సంతోష్, ఆకుల రవికుమార్ గడ్డి గణేష్,గడ్డి నరేష్,దాతృక లక్ష్మణ్ దిలాల్పూర్ గ్రామ ఉపసర్పంచ్ ఓరగంటి రాజేశ్వర్ గ్రామస్తులు గుగ్గిళ్ళ సంతోష్ గౌడ్,గుగ్గిళ్ళ. రాజేశ్వర్ గౌడ్, కమర్ తదితరులు పాల్గొన్నారు. మిత్రుల సహాయంతో బాధితుడు సంతోషం వ్యక్తం చేశారు.

### బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవనంపై

# నిషేధాజ్ఞల కొనసాగింపు

• డీజే సౌండ్స్, అనుమతి లేని డ్రోన్లపై కఠిన చర్యలు
• పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



**మంచిర్యాల, 1, మార్చి (ప్రజా జ్యోతి) :**
సాధారణ పౌరులు, ముఖ్యంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల, పెద్దపల్లి జోన్‌లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను కొనసాగిస్తున్నట్లు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదివారం తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి కొందరు వ్యక్తులు అసాంఘిక చర్యలకు పాల్పడుతున్నారనే పలు ఫిర్యాదులు అందిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. మద్యం మత్తులో వీధులు, రోడ్లపై అసభ్య పదజాలంతో ప్రవర్తించడం వల్ల ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుతోందని, ప్రజల భద్రత మరియు శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా ఈ నిషేధాజ్ఞలు విధించినట్లు తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు 1, మార్చి, 2026 నుంచి 1, ఏప్రిల్,2026 వరకు అమల్లో ఉంటాయని, పరిస్థితులను బట్టి కాలపరిమితిని పొడిగించే అవకాశం ఉందన్నారు. నిషేధాజ్ఞలను ఉల్లంఘించిన వారిపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్ 223, హైదరాబాద్ నగర పోలీస్ చట్టం 1348 ఫసలీ నిబంధనల ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**డీజే సౌండ్స్, అనుమతి లేని డ్రోన్లపై నిషేధాజ్ఞల పొడిగింపు :** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల, పెద్దపల్లి జోన్‌లలో డీజే సౌండ్స్ వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగించినట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. చిన్నపిల్లలు, వృద్ధులు, రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యాన్ని నివారించేందుకు భారీ శబ్దంతో కూడిన డీజే సౌండ్స్ వినియోగంపై నిషేధం విధించినట్లు చెప్పారు. వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజలను సమీకరించేందుకు డీజే సౌండ్స్ వినియోగిస్తున్నట్లు గమనించామని తెలిపారు. అయితే కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ అవసరమైతే సంబంధిత డివిజన్ ఏసీపీ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని, మైక్ సెట్ వినియోగానికి సంబంధించి స్పష్టమైన మార్గదర్శకాలు అమల్లో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ నిషేధాజ్ఞలు కూడా 1, మార్చి, 2026 నుంచి 1, ఏప్రిల్,2026 వరకు అమల్లో ఉంటాయని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్ 223, హైదరాబాద్ నగర పోలీస్ చట్టం 1348 ఫసలీ ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌లలో రామగుండం పోలీస్ కమిషనరేట్ యాక్ట్--2016 లోని సెక్షన్ 7(1), సెక్షన్ 22(1)(ఏ ) నుండి (ఎఫ్ ), సెక్షన్ 22(2)(ఏ ), 22(2)(బి ), సెక్షన్ 22(3), అదేవిధంగా సిటీ పోలీస్ యాక్ట్ 1348 నం. ×శ ఫసలీ -- సెక్షన్ 30, పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం 1, మార్చి,-2026 ఉదయం 6 గంటల నుంచి 1, ఏప్రిల్,2026 ఉదయం 6 గంటల వరకు అమల్లో ఉంటాయని, ఈ కాలవ్యవధిలో రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు. ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించాలంటే ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. బంద్‌ల పేరిట సంస్థలు, కార్యాలయాలను బలవంతంగా మూసివేయించేందుకు ఒత్తిడి చేయడం, బెదిరింపులకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు శాఖకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కోరారు.

## ప్రతి డివిజన్ తమ ఇల్లు అన్న భావనతో పనిచేయాలి

– ప్రజలకు నాణ్యమైన సేవలే లక్ష్యం – ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు





**మంచిర్యాల, 1 మార్చి (ప్రజా జ్యోతి):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లలో పనిచేస్తున్న అధికారులు ప్రతి డివిజన్‌ను తమ స్వంత ఇల్లు అన్న భావనతో తీసుకొని బాధ్యతాయుతంగా పనిచేసి ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు సూచించారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులు, డివిజన్ ఆఫీసర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మౌలిక వసతులు, పారిశుధ్యం, తాగునీటి సరఫరా, డ్రైనేజీ, రోడ్ల నిర్వహణ తదితర సేవలు సక్రమంగా అందేలా నిరంతర పర్యవేక్షణ ఉండాలని అధికారులకు సూచించారు. ప్రతి డివిజన్‌లో సమస్యలు తలెత్తకముందే ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మున్సిపల్ వర్కర్లకు అవసరమైన పరికరాలు, యూనిఫాంలు వెంటనే అందజేయాలని కార్పొరేషన్ కమిషనర్‌ను ఎమ్మెల్యే ఆదేశించారు. ముఖ్యంగా పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించి నగరాన్ని పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. ఈ సమావేశంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జి. అన్వేష్, మేయర్ ధర్మి మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య--మహేష్, వివిధ శాఖల అధికారులు, డివిజన్ ఆఫీసర్లు, కార్పొరేటర్లు పాల్గొన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అధికారులు నగరంలోని 60 డివిజన్లకు సంబంధించిన శానిటేషన్ స్థితిగతులపై సమగ్ర వివరాలు అందించారు. ప్రతి డివిజన్‌లో పారిశుద్ధ్య నిర్వహణ, మురుగు కాలువల శుభ్రత, చెత్త సేకరణ, వ్యర్థాల నిర్వహణ వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా మేయర్ ధర్మి మధుకర్ మాట్లాడుతూ, నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో శానిటేషన్ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. వారి సేవలను మరింత సమర్థంగా వినియోగించుకొని రోజువారీ పారిశుద్ధ్య పనులు సక్రమంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ కమిషనర్ జి. అశోక్, మునిసిపల్ కార్పొరేషన్ మేనేజర్ కరుణాకర్ , రెవెన్యూ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ ఈఈ రాజేందర్, శానిటరీ సూపర్వైజర్ కుమారస్వామి, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా కమిషన్ సిఫారసులు సవరించాలి



**జన్నారం, మార్చ్ 1 (ప్రజాజ్యోతి) :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అధికారిక విద్యా కమిషన్ సిఫారసులను సవరించాలని తెలంగాణ ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ అధ్యక్షులు జాదవ్ వెంకట్రావు విద్యా కమిషన్‌ను డిమాండ్ చేశారు. ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యా కమిషన్ సిఫారసులు ఉపాధ్యాయుల మనోభావాలు దెబ్బ తీసే విధంగా ఉన్నాయని, ముఖ్యంగా జీతభత్యాల గురించి ప్రస్తావించడం చాలా దారుణమైన విషయమని అన్నారు. ఇరవై సంవత్సరాలుగా ఉద్యోగం చేస్తున్న ఒక ప్రభుత్వ ఉద్యోగి తన యొక్క చివరాకరి నేల జీతం లక్ష యాభై వేలు ఉండటంలో తప్పేంటని ప్రశ్నించారు. ప్రభుత్వం కమిషన్ ఉపాధ్యాయ ఉద్యోగుల వేతనాలనే చూస్తుంది కానీ వారు అంకితభావంతో ప్రభుత్వ పథకాలను ప్రభుత్వం యొక్క అభివృద్ధిలో భాగమనే విషయాన్ని మర్చిపోతున్నారని గుర్తు చేశారు. ముఖ్యంగా విద్యాశాఖలోని ఉపాధ్యాయులు ఎలాంటి అవినీతి అక్రమాలకు పాల్పడకుండా వేతన జీవులుగానే రిటైర్డ్ అయ్యే వరకు ఉంటున్నారని రిటైర్డ్ అయిన తర్వాత కుటుంబ బాధ్యతలు వారి యొక్క 30 సంవత్సరాల ఆస్తి చూసుకుంటే ఎంతుంటుందో ఒకసారి ఆలోచించాలని, ఈ విధంగా ఉపాధ్యాయుల మనోభావాలు దెబ్బతీసే విధంగా సిఫార్సులు చేయడం సరికాదని వేరే డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న ఉద్యోగస్తులు ఇప్పుడిప్పుడే ఉద్యోగస్తుల యొక్క వేతనాలు పెరుగుతున్నాయి. గత 25 సంవత్సరాల క్రితం ప్రభుత్వ ఉద్యోగంలో చేరినప్పుడు వారి యొక్క వేతనాలు ఏ విధంగా ఉండే పెరిగిన ధరల కానుగుణంగా ఒక ఉద్యోగి రిటైర్డ్ అయ్యే నాటికి వారి కుటుంబ పోషణ వారి యొక్క పిల్లల చదువులకయ్యే ఖర్చు ఈ రోజులలో లక్షలలో ఉంటుందని అన్నారు. ఏదేమైనా విద్యాభివృద్ధికి పాఠశాలల అభివృద్ధికి మౌలిక వసతుల కల్పనకు ప్రతి పాఠశాలలో కంప్యూటర్లు, విద్యార్థులకు పూర్తిస్థాయి మౌలిక వసతులు, పూర్తి స్థాయి కార్పొరేట్ స్థాయిలో అన్ని హంగులు కల్పించేలా పాఠశాల అభివృద్ధి గురించి సిఫార్సులు చేయాలి కానీ, ఉపాధ్యాయుల వ్యక్తిగతగా వారిని కించపరిచే విధంగా అవమానపరిచే విధంగా ఉండరాదని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు భూక్య రాజేష్ నాయక్, రాష్ట్ర నాయకులు బాదావత్ ప్రకాష్ నాయక్, రాములు నాయక్ పేర్కొన్నారు. అదేవిధంగా వెంటనే ఉపాధ్యాయుల బకాయిలను చెల్లించాలని పిఆర్సిని విడుదల చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## ఉపాధ్యాయుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా విద్యా కమి షన్ నివేదిక

పిఆర్ టియు
ఆదిలాబాద్ జిల్లా శాఖ





**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 1, (ప్రజా జ్యోతి) :**
రాష్ట్రంలో విడుదలైన విద్యా కమిషన్ నివేదిక ఉపాధ్యా యుల ఆత్మగౌరవాన్ని దెబ్బ తీసే విధంగా ఉందని పిఆర్ టియు తెలంగాణ ఆదిలాబా ద్ జిల్లా శాఖ తీవ్రంగా ఖండిం చింది. జిల్లా కేంద్రంలో నిర్వ హించిన సమావేశం లో జిల్లా అధ్యక్షుడు ఆడే నూర్ సింగ్, ప్రధాన కార్యదర్శి నర్ర నవీన్ యాదవ్ మాట్లాడుతూ నివే దికలోని పలు అంశాలను తీ వ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలి పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్ పౌ రులను తీర్చిదిద్దే ఉపాధ్యా యులు దేశానికి నిర్మాతలని, అలాంటి గౌరవనీయ వృత్తిని తక్కువ చేసి చూపించేలా ని వేదిక ఉండటం బాధాకరమని అన్నారు. తెలంగాణ విద్యా క మిషన్ రూపొందించిన “తెలంగాణ విద్యా విధానం--2026” నివేదికలో ఉపాధ్యాయుల వే తనాలు, ప్రమోషన్లు, నియా మకాలపై వ్యాఖ్యానించడం క మిషన్ పరిధి దాటి చేసిన చ ర్యగా అభివర్ణించారు. రాబో యే నియామకాల విషయం లో రెగ్యులర్ పోస్టులను పక్క నబెట్టి కాంట్రాక్ట్, అప్రెంటిషిప్ విధానాలను సూచించడంని రుద్యోగులు, ఉపాధ్యాయులను అవమానించేలా ఉందని మండిపడ్డారు. విద్యా గణాం కాల ఆధారంగా మదింపు చే పట్టడం వల్ల విద్యారంగంలో అనారోగ్యకరమైన పోటీ పరి స్థితులు ఏర్పడతాయని ఆం దోళన వ్యక్తం చేశారు. ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఒక ప్ర ధానోపాధ్యాయుడు, నలుగు రు ఉపాధ్యాయులు ఉండేలా చర్యలు తీసుకోవాలని డి మాండ్ చేశారు. డిజిటల్ వి ద్య, కృత్రిమ మేధస్సు (ఎ×), వృత్తి విద్య, క్రీడా విద్యలను విద్యా వ్యవస్థలో భాగం చే యాలని సూచించారు. ఉపా ధ్యాయుల వేతనాలు ద్రవ్యో ల్బణానికి అనుగుణంగా గౌర వప్రదంగా ఉండాలని పేర్కొ న్నారు. విద్యా కమిషన్ నివే దికలో తక్షణ మార్పులు చేసి విద్యా నిపుణుల సూచనలను పరిగణనలోకి తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. లేనిప క్షంలో ఉపాధ్యాయుల తరపు న ఉద్యమానికి దిగాల్సి వ స్తుందని హెచ్చరించారు.

## మంచిర్యాల 58వ డివిజన్ బీజేపీ కార్పొరేటర్ బొట్ల అనిత సత్యంకు ఘన సన్మానం



**మంచిర్యాల, 1, మార్చి (ప్రజా జ్యోతి) :** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ 58వ డివిజన్ నుంచి భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా ప్రజల ఆదరాభిమానాలతో అత్యధిక మెజారిటీతో కార్పొరేటర్‌గా గెలుపొందిన సామాజిక ఉద్యమ కారుడు, బీసీ సంఘాల నాయకుడు, ఆర్ఎంపీ డాక్టర్‌గా డివిజన్ ప్రజలకు రాత్రింబవళ్లు వైద్య సేవలు అందించిన పద్మశాలి సంఘం జిల్లా నాయకుడు శ్రీమతి అండ్ బొట్ల అనిత-సత్యంను ఆదివారం ఘనంగా సత్కరించారు. తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక, జిల్లా శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సేవా సంస్థ, బీసీ సంఘాల ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలుసుకుని కార్పొరేటర్‌గా గెలుపొందిన సందర్భంగా హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువాతో ఆత్మీయ సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బొట్ల సతన్న, బొట్ల అనిత--సత్యం భవిష్యత్తులో ఇంకా ఉన్నత స్థానాలకు అధిరోహించాలని భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, పద్మశాలి సంఘం జిల్లా నాయకుడు చిందం మొగిలి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



**జన్నారం, మార్చ్ 1 (ప్రజాజ్యోతి) :** ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని తిమ్మాపూర్ గ్రామ సర్పంచ్ గుగ్గులావత్ సంగీతా రవి నాయక్, వైద్య శిబిరం నిర్వాహకులు చిందం చంద్రయ్య అన్నారు. ఆదివారం మండలంలోని తిమ్మాపూర్ గ్రామపంచాయతీలో కరీంనగర్ సన్ రైజ్ హాస్పిటల్, యజమాని నూతి వెంకటేష్, చందు సహకారంతో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరంలో గ్రామంలోని ప్రజలకు డాక్టర్ రమణి, డాక్టర్ దేవా శ్రీను ఆధ్వర్యంలో 152 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందచేశారు. సమస్య తీవ్రంగా ఉన్న వారిని గుర్తించి కరీంనగర్ ఆసుపత్రికి వస్తే వారికి ఉచితంగా చికిత్సలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జన్నారం మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు జాడి గంగాధర్, తిమ్మాపూర్ ఉపసర్పంచి వేముల నాగేష్, డైరెక్టర్ ప్రదీప్ నాయకులు జునుగురి మల్లయ్య, చిందం శ్రీనివాస్, దేవ రాజమౌళి వార్డు సభ్యులు బోర్లకుంట శివశంకర్, చిందం స్వప్న, పెరుగు కృష్ణవేణి, అజ్మీరా దేవిక, డాక్టర్ మల్లేష్ గోవింద నాయక్, ప్రోగ్రాం మేనేజర్ కొంతం రాజశేఖర్, కోఆర్డినేటర్ సతీష్ తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

## 3న హోలీ పండుగ జరుపుకోవాలి

వైదిక బ్రాహ్మణ గ్రామ కమీటిల నిర్ణయం



**ఖానాపూర్ మార్చ్ 1(ప్రజా జ్యోతి) :** హోలీ పండగ (రంగుల) మార్చ్ 3మంగళవారం మధ్యాహ్నం 1గంట వరకు జరుపుకోవాలని నిర్మల్ జిల్లా ఖానాపూర్ వైదిక బ్రాహ్మణ హిందు ఉత్సవ, గ్రామ కమిటీల ఆధ్వర్యంలో ఆదివారం నిర్ణయం జరిగింది ఈ మేర కు స్థానిక లక్ష్మీ వెంకటేశ్వర ప్రాంగణంలోని ప్రసన్నాంజనేయ దేవాలయం లో బ్రాహ్మణ సంఘ అధ్యక్షులు నిమ్మగడ్డ సందీప్ శర్మ హిందు ఉత్సవ సమితి వ్యవస్థాపకులు అల్లాడి వెంకటేశ్వర్లు అధ్యక్షులు మంత్రరాజం సురేష్ ఖానాపూర్, తిమ్మాపూర్, వీడీసీల అధ్యక్షులు బిసి రాజన్న సతీష్ రావు దేశ్పాండేలా ఆధ్వర్యంలో నిర్ణయించారు 2 తేదీ సోమవారం కామ దహనం 3 మంగళవారం చంద్రగ్రహణం ఉన్నందున 1 వరకు హోలీ ముగించుకోవాలని తెలిపారు సమస్త హిందువులంతా ఈ విషయాన్ని గమనించి మసులుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో హిందూ ఉత్సవ సమితి కార్యదర్శి శెట్టి శ్యామోహన్రావు ఉపాధ్యక్షులు బిసి రమేష్ లక్ష్మి వెంకటేశ్వర ఆలయ కమిటీ అధ్యక్షులు అడ్డగట్ల రాజన్న ప్రచార కార్యదర్శి చింతామణిశ్రీనివాస్ కృష్ణ స్వామితో పాటు కావలి సంతోష్ తుమ్మనపల్లి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## కచ్ కంటి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలకు భూమి పూజ చేసిన సర్పంచ్



**ఆదిలాబాద్ టౌన్, మార్చ్ 1 (ప్రజాజ్యోతి) :** అదిలాబాద్ మండలం కచి కంటి గ్రామ పంచాయతీ కి ఎనర్జీ ఎస్ ద్వారా పది లక్షల నిధులు మంజూరు కాగా ఆదివారం ప్రాథమికొన్నత పాఠశాలకు గ్రామ సర్పంచ్ కుర్ర దత్తు భూమి పూజ చేశారు. అనంతరం సర్పంచ్ కుర్ర దత్తు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో దేశంలో ప్రతి గ్రామానికి నిధులు వచ్చి గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. కచ్ కంటి గ్రామానికి నిధులు మంజూరు కావడంతో ఇందుకు సహకరించిన స్థానిక ఎమ్మెల్యే పాయల్ శంకర్, ఎంపి గోడం నగేష్ గార్ల కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ముస్కు రాజేందర్, వార్డ్ సభ్యులు, మరియు బిజెపి సీనియర్ నాయకులు మేకల నర్సింగ్, యువజన నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా అంబేద్కర్ జాతర కమిటీ ఆధ్వర్యంలో ఎస్సీ ఎస్టీ కౌన్సిలర్లకు సన్మానం

నారాయణ పేట నియోజకవర్గం ప్రతినిధి మార్చి 01, (ప్రజా జ్యోతి) నారాయణపేట జిల్లా కేంద్రం అంబేద్కర్ భవన్ లో పేట మున్సిపాలిటీ కి నూతనంగా ఎన్నికైన ఎస్సీ ఎస్టీ కౌన్సిలర్లు, యు మహేష్ 9వ వార్డు, రాఘవేంద్ర 5వ వార్డ్,జయశ్రీ 10 వ వార్డ్ కౌన్సిలర్లను అంబేద్కర్ జిల్లా జాతర కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా



సన్మానించారు.ఈ సందర్భంగా జిల్లా జాతర కమిటీ సభ్యులు ఈశ్వరమ్మ టి మాధవ్,చంటి చిన్ని కృష్ణ తదితరులు మాట్లాడుతూ.. నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లు ఆ వార్డుల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల కోసం కృషి చేయాలని జాతర కమిటీ తరపున సూచించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ మమ్మల్ని సంబంధించిన జిల్లా జాతర కమిటీ కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తూ.. మా వంతు ఏ అవసరమొచ్చిన సంఘానికి అందుబాటులో ఉంటామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆజమ్మ, నాగమ్మ,హన్మంతు,గోపి పాండు,టి.హన్మంత్,అరుణ్, వెంకటేష్,నరసింహ,శివ,బాబు,తదిత రులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు: ఎస్పీ డాక్టర్ వినీత్.

ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు, సమావేశాలు, బహిరంగ కార్యక్రమాలు, సభలు జిల్లాలో నిషేధం.

నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి మార్చ్ 01 ప్రజా జ్యోతి శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా నారాయణపేట జిల్లా వ్యాప్తంగా ఈ నెల రోజుల పాటు "30 పోలీస్ ఆక్ట్" అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... 30 పోలీస్



ఆక్ట్ మార్చ్ 31వ తేది వరకు అమల్లో ఉన్నందున జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు, సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు వంటి కార్యక్రమాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమ్మిగుడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడా నికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. అనుమతులు లేకుండా పై కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులపై చట్టపర మైన చర్యలు తప్పవని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. సోషల్ మీడియా నందు అనవసరమైన విషయాలను, మతాల మధ్య చిచ్చు పెట్టే అంశాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబడతాయని తెలిపారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని తెలిపారు. నిషేధం లో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా అందరూ పాటించాలని ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తు దరఖాస్తు చేసుకునీ అనుమతులు తీసుకోవాలని ఎస్పి కోరారు.

## నేషనల్ సైన్స్ డే షుగర్ వ్యాధి పై సెమినార్

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతీ) మార్చి 01: ఫిబ్రవరి 28 న నేషనల్ సైన్స్ డే సందర్భంగా తెలంగాణ ప్రభుత్వంచే టీఎస్.ఎస్ సిఈ ఆర్ టి ఆధ్వర్యంలో జరిగిన ఒక రోజు సెమినార్ లో షుగర్ వ్యాధి పై వివరించిన డాక్టర్ సుధారాణి.అలంపూర్ నియోజ కవర్గం ఎర్రవల్లి మండలం యాక్తాపూర్ గ్రామానికి చెందిన డాక్టర్ సుధారాణి గవర్నమెంట్ ఆధ్వర్యంలో జరిగిన సైన్స్ డే సందర్భంగా షుగర్ వ్యాధి ద్వారా మానవ శరీరంలో కలిగే దుష్ప్రభావాలు. తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించారు. షుగర్ వ్యాధి



తగ్గించడానికి ఉపయోగించే ఓషధాల వల్ల కలిగే దుష్ప్రభావాలు షుగర్ వ్యాధి ని తగ్గించడానికి తెలంగాణ ప్రాంతంలో దొరికే ఔషద మొక్కలు వాటి ఫలితాల గురించి ఈ సెమినార్ లో చర్చించారు.డాక్టర్ సుధారాణి మనోపాడ్ గురుకుల జూనియర్ కాలేజీ లో తాత్కాలిక అధ్యాపకురాలిగా ప్రస్తుతం పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా యక్తాపూర్ గ్రామ ప్రజలు డాక్టర్ సుధారాణి ని అభిన దించారు.

## కల్యాణ లక్ష్మి-షాదీముబారక్ పతకాలు పేదలకు వరం

-ఎమ్మెల్యే డాక్టర్.రాజేష్ రెడ్డి

నాగర్ కర్నూల్ : మార్చ్ 01 ప్రజా జ్యోతి కల్యాణ లక్ష్మి –షాదీముబారక్ పతకాలు పేదలకు వరం అని ఎమ్మెల్యే డాక్టర్.కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అన్నారు.ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తిమాజీపేట మండలానికి సంబంధించిన కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ లబ్ధిదా రులకు చెక్కులను పంపిణీ చేశారు.లబ్ధిదారులు తమకు అందించిన సాయానికి కృతజ్ఞతలు తెలుపుతూ,ప్రభుత్వానికి మరియు ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి కికృతజ్ఞతలు తెలిపారు.ప్రజా సంక్షేమం కోసం మరింత సమర్థంగా పనిచేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని,అందరూ కలిసి రాష్ట్రాభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తిమాజీపేట మండల్ ప్రెసిడెంట్ వెంకట్ రామ్ రెడ్డి,స్థానిక ప్రజాప్రతి నిధులు,మండల ముఖ్య నాయకులు,ప్రభుత్వ అధికారులు,లబ్ధిదా రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఎమ్మార్పీఎస్ అమరవీరుల వేడుకలను ఘనంగా నిర్వహించిన ఎమ్మార్పీఎస్ నాయకులు

కొల్లాపూర్ మార్చి 1 ప్రజా జ్యోతి పట్టణ పరిధిలో ఉన్న బాబు జగజీవన్ రావ్ విగ్రహం దగ్గర ఆదివారం రోజు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఏబిసిడి వర్గీకరణ కొరకు ప్రాణ త్యాగాలు చేసిన అమరవీరులను స్మరించుకుంటూ వారి చిత్రపటాలు పెట్టి పూలమాలలు సమర్పించిన ఎమ్మార్పీఎస్ నాయకులు. జాతీయ కమిటీ ఉపాధ్యక్షుడు మంద నరసింహ మాట్లాడుతూ. మాదిగ దండోరా ఉద్యమాన్ని మొదట్లో మందకృష్ణ నాయకత్వంలో కేవలం 20మంది యువకులు ప్రారంభించిన ఈ ఉద్యమం...అనతి కాలంలోనే అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అంతటా వ్యాపించింది మాదిగల సహజ సామాజిక న్యాయానికి అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహా అన్ని రాజకీయపార్టీలు మద్దతుగా నిలిచాయి. జస్టిస్ రామచంద్రరాజు కమిషన్ ఆధారంగా ఎస్సీలలో మాదిగ మాదిగ ఉపకులాల ప్రజలు వెనుకబడి ఉన్నారని వారికి విద్యా ఉద్యోగ అవకాశాలు దక్కడం లేదని ప్రభుత్వం గుర్తించింది మాదిగల పోరాటాలు ఆమరణ నిరహార దీక్షల ఫలితంగా 2000 సంవత్సరంలో రాష్ట్రపతి ఆర్డినెన్స్ ద్వారా ఎస్సీ రిజర్వేషన్లను ఏబీసీడీలుగా వర్గీకరిస్తూ చట్టం జరిగింది ఇది నాలుగేళ్లపాటు అమల్లో ఉంది.అయితే వర్గీకరణ అనేది దళితుల్లో ఐక్యత దెబ్బతీస్తోందని మాలల సామాజిక వర్గానికి చెందిన కొందరు సుప్రీంకోర్టుకెళ్లారు. దీంతో కేవలం రాష్ట్రపతి ఆర్డినెన్స్ ద్వారా షెడ్యూల్డు కులాల వర్గీకరణ కుదరదని దీనికి పార్లమెంటు ఆమోదం తప్పనిసరని స్పష్టం చేస్తూ అప్పటి దాకా నాలుగేళ్లపాటు అమల్లో ఉన్న ఏబీసీడీల వర్గీకరణను సుప్రీంకోర్టు కొట్టివేసింది.దీంతో మాదిగలు మాదిగ ఉపకులాల ప్రజలు మళ్లీ మలిదశ. మాదిగ ఆది జాంబవదూ మాతంగి మక్కాలు చంబర్ మాదిగగా వారసులను పిలువబడినది, దళితులకు చెందిన సమూహం దక్షిణ భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ కర్ణాటక తెలంగాణ తమిళనాడు ఉత్తర భారత దేశంలోని మహారాష్ట్ర ఒడిశా చతిస్గడ్ రాష్ట్రాలలో షెడ్యూల్ కులంగా మాదిగలను గుర్తించబడినది. ఉత్తర భారత దేశంలో మాదిగలను సంబర్ అని పిలుస్తారు షెడ్యూల్ కులాల జాబితాలో 32వ కులం తెలంగాణలో జాబితాలలో 31వ కులం మాదిగగా ఈ కులస్తులు పూర్వం మృతి చెందిన పశువుల తోలు తీసి వ్యవసాయ పొలాలు దుల్లడానికి రైతులకు గడానికి తోలు ఆంద్రేలు చేసేవారు తొండాలు అని క్షుద్ర కులాలకు తోలుతో చెప్పులు కుట్టేవారు వారికి ఆంద్రా రంపం ఎద్దు కొమ్ము పనిముట్లు ఉండేవి పెళ్లిళ్లకు పశువులు చనిపోయిన తర్వాత ఫోను తెలిచి తంగేడి చెక్క తోడు రెండు కలిపి కరగల్లలో వారం రోజులు మరిగించి తప్పెడ తయారు



చేసేవారు దానితో పెళ్లిళ్లకు డప్పు కొట్టడం ఆనవాయి ద్యంగా వాళ్ళ వృత్తి. తెలంగాణ రాష్ట్రంలో కోలను పాకలో 2000 సంవత్సరం పూర్వం నుండి మాదిగ జాంబవంతుల మఠం ఉండేది. తెలంగాణ పల్లెల్లో మాదిగ కుటుంబంలో సాంప్రదాయకంగా పెళ్లిళ్లు జరిగే టప్పుడు కొన్ని గ్రామాలు వీరిని వీరభద్ర వెళ్లే ఆచారం ఉంటుంది ఒంటి నిండా పసుపు కుంకుమ పూసుకొని ఎర్రటి పచ్చని చీరలు వళ్లంతా అలంకరించుకొని ఒక చేతిలో ఖడ్గం ఒక చేతిలో విల్లంబు ధరించి డప్పు వాయిద్యాలతో ముందుకు సాగుతూ అతనిని పవిత్ర పాదాలు భూమికి తాకకుండా చీరలు పరిచేవారు అతనిని వెనకాలే పెళ్లి కుమారుడు పెళ్లికూతురు వెళుతూ ఉంటారు కొద్ది దూరం పోయాక ఒక చెట్టు దగ్గర పూజలు చేసి అక్కడ భోజనం పెట్టి వస్త్రాలు వదులుతారు, ఇది జాంబవంతుని వారసులకు ఉన్న మాదిగల చరిత్ర ఇప్పటికీ నాటి నుండి నేటి వరకు సాంప్రదాయంగానే మాదిగల ఆచారంతోనే పెళ్లి పద్ధతులు పెళ్లి కుమారుడుని చేసేటప్పుడు పందిట్లో పెళ్లి కుమారుని చేతికి ఉన్న గోర్లు కాలికి ఉన్న గోర్లను ఒడిబియ్యంతో తీసుకొని ఊరి పొలిమేర అవతలకు వెళతారు అలా తీసుకు వెళ్లిన తర్వాతనే పెళ్లి కుమారుని సిద్ధం చేస్తారు పెళ్లి కుమారుని గోర్లను తీసుకొని వెళ్లేటప్పుడు ఒంటరిగాడు వచ్చే ఒంటరిగాడు వచ్చే అని కేకలు పెట్టుకుంటూ ఊరి పోలేమేరా దాటి పోతారు. అలా ఇప్పటికీ పెళ్లి సాంప్రదాయంగా వ్యవస్థలో నడుస్తున్నది. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు మన్యం శ్రీ మంద కృష్ణ మాదిగ 30 సంవత్సరాలుగా సుదీర్ఘ పోరాటంలో తన వెన్నంట ఉండి ఏబిసిడి వర్గీకరణ కొరకు ప్రాణ త్యాగాలు చేసిన



అమరవీరులకు జోహార్లు, 2024 సంవత్సరంలో ఏబిసిడి వర్గీకరణ సాధించడంలో మాదిగ జాతి వారసులు లబ్ధి పొందిన ఉద్యోగాలు 25 వేల ఉద్యోగాలు రావడం జరిగింది. ఆ తరువాత మళ్లీ మాల సోదరులు సుప్రీంకోర్టుకు వెళ్లి ఎస్సి వర్గీకరణను కొట్టివేయడం, మాదిగ జాతి వారసులకు మళ్లీ మొదటికి వచ్చింది ఈ సమస్యని మన్యం శ్రీ కృష్ణ మాదిగ. మాదిగలను ఉప కులాలను ఏకం చేసి హైదరాబాద్ ఫేరేడు జింకన్న గ్రౌండ్లో లక్షలాదిమంది బహిరంగ సభ ఏర్పాటు చేసి ఆ సభకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అవకానించి ఆ తరుణంలోనే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాదిగల జనాభాను చూసి మాదిగలకు నిజంగా అన్యాయం జరుగుతుందని భావించి. ఏబిసిడి వర్గీకరణ వీళ్ళకు అవసరమని మళ్లీ ఏబిసిడి వర్గీకరణను అమలు చేసింది భారతీయ జనతా పార్టీ రథసారధి మహారథుడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్వారంలో ఏబిసిడి వర్గీకరణ సాధించాం. ఈ దళిత మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు మన్యం శ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వరంలో ఏబిసిడి వర్గీకరణను సాధించుకున్నామని మరొకసారి ఈ సందర్భంగా గుర్తు చేసుకుంటున్నాం. ఇక్కడ స్థానికంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాదిగల ఓట్లతో ఆరుసార్లు ఎమ్మెల్యేగా మూడుసార్లు మినిస్టర్ గా కొనసాగుతున్నారు అంటే అందులో భాగంగా మా ఓటు బ్యాంకు ఉంది అని అమరవీరుల సందర్భంగా మంత్రిగారికి విన్నపిస్తున్నాం. మొన్న జరిగిన కొల్లాపూర్ మున్సిపాలిటీ ఎన్నికల్లో మాదిగలకు అన్యాయం జరిగిందని ఈ సందర్భంగా తెలియపరుస్తున్నాము మున్సిపాలిటీలో మాదిగలను గుర్తించి మంత్రి వైస్ చైర్మన్గా మాదిగలకు ఇవ్వాల్సినది అని అమరవీరుల అనుస్మరించుకుంటూ మంత్రికి విన్నపించుకుంటున్నాం. కొల్లాపూర్ లో 30 సంవత్సరాలుగా మాదిగలు ఉన్నారన్న సంగతి కూడా పాలకవర్గానికి కనబడత లేదా వినపడతలేదా మాదిగలకు రాజకీయంగా మాదిగలకు అన్యాయం జరుగుతుందని మంత్రికి విన్నపించుకున్నారు. ఇప్పటికైనా మంత్రి జూపల్లి కృష్ణారావు మా మాదిగలను గుర్తించి మాదిగలకు తగు న్యాయం చేస్తారని అమరవీరుల త్యాగాల సందర్భంగా వివరిస్తున్నాం. రాబోయే జిల్లా పరిషత్ మండల పరిషత్ ఎన్నికలలో మాదిగలను గుర్తించి మాదిగలకు రాజకీయంగా ఉన్నత స్థానం కల్పిస్తారని రాష్ట్ర ప్రభుత్వానికి అమరవీరుల సాక్షిగా గుర్తు చేస్తున్నాం. కార్యక్రమంలో జిల్లా నాయకులు పుట్టపాక రాము. కొల్లాపూర్ మాజీ తాలూకా అధ్యక్షులు నాగులపల్లి లక్ష్మయ్య మాదిగ. కొల్లాపూర్ తాలూకా అధ్యక్షులు సంకటి కురుమయ్య. కొల్లాపూర్ టౌన్ అధ్యక్షులు మేస్త్రి బాలయ్య. ఎమ్ ఎస్ ఎఫ్ డివిజన్ అధ్యక్షులు కారంగి నరసింహ. తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం నాయకులు చందన్ గౌడ్. తదితరులు పాల్గొన్నారు.

# సమాజ మార్పుకు 'పంచ పరివర్తన' మార్గం

- వనపర్తిలో ప్రతిష్ఠిత వ్యక్తుల సమావేశం

వనపర్తి ప్రతినిధి, మార్చి 1 (ప్రజాజ్యోతి): రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) శతాబ్ది ఉత్సవాల సందర్భంగా సమాజ జాగృతికి చేపడుతున్న వివిధ కార్యక్రమాలను పరిచయం






చేయడానికి ఆదివారం వనపర్తి పట్టణంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్లో జోగులాంబ–వనపర్తి జిల్లాల ప్రతిష్ఠిత వ్యక్తుల సమావేశం నిర్వహించారు. ప్రాంత బౌద్ధిక్ ప్రముఖ్ కూర జయదేవ్, విభాగ్ సంఘచాలక్ యేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య వక్తలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో సానుకూల పరివర్తన తీసుకురావాలంటే ఐదు అంశాలను ఆచరించాలని సూచించారు. సామాజిక సమరసత సమాజంలోని అందరూ ఒకటేనన్న భావనతో కుల, మత, వర్గ భేదాలు లేకుండా పరస్పరం గౌరవించుకుంటూ జీవించాలని పేర్కొన్నారు. శ్రీరాముడు వనవాస సమయంలో గుహుడు, శబరితో చూపిన సమానత్వ భావనను ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. కుటుంబ ప్రబోధన్ పిల్లలకు భౌతిక సౌకర్యాలతో పాటు జీవన విలువలను కూడా కుటుంబం, పాఠశాలల ద్వారా బోధించాల్సిన అవసరం ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రకృతి పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడవచ్చని సూచించారు. భాషా–వేష ధారణ పరిరక్షణ మాతృభాష, మాతృదేశం పట్ల గౌరవ భావం కలిగి స్వీయ సంస్కృతిని కాపాడుకోవాలని అన్నారు. పౌర నియమా ప్రతి పౌరుడు తన బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించాలి. ప్రభుత్వ నియమ నిబంధనలను గౌరవిస్తూ నడుచుకోవాలని పిలుపునిచ్చారు. 'పంచ పరివర్తన' ద్వారా గుడి, బడి, అమ్మఒడిని సంరక్షించడం ద్వారానే సమాజ రక్షణ సాధ్యమని వక్తలు తెలిపారు. సమాజ రక్షణలో ప్రజలను జాగృతం చేయడం సంఘం విధి అని, ఘర్షణలను ఎప్పుడూ ప్రోత్సహించదని స్పష్టం చేశారు. సంఘాన్ని బయట నుంచి చూసి అభిప్రాయం ఏర్పరచుకోకుండా, లోపలికి వచ్చి కార్యక్రమాలను పరిశీలించాలని ఆహ్వానించారు. శాఖల్లో పాల్గొని వ్యక్తి నిర్మాణం ద్వారా సమాజ నిర్మాణం బలపడుతుందని వివరించారు. అనంతరం హాజరైన ప్రతిష్ఠిత వ్యక్తులు సందేహాలకు సమాధానాలు ఇచ్చారు. ఈ సమావేశానికి వివిధ రంగాలకు చెందిన వ్యాపారులు, వైద్యులు, న్యాయవాదులు, ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగులు, రాజకీయ నాయకులు హాజరయ్యారు.

# ఆంగ్ల భాష పై అదుర్స్ సరస్వతి విద్యార్థులు

ఎర్రవల్లి/ఇటిక్యాల (ప్రజాజ్యోతీ) మార్చి 01: అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండల కేంద్రం లోనిఎర్రవల్లి శ్రీ సరస్వతి ఇంటర్నేషనల్ స్కూల్ నందు ఘనంగా ఆంగ్లభాష సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎర్రవల్లి మండల ప్రస్తుత విద్యాశాఖ అధికారి అమీర్ పాషా మాజీ విద్యాశాఖ అధికారి ఈ రాజు ఎర్రవల్లి గ్రామ సర్పంచ్ అనిత కృష్ణ సాగర్ విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.చిన్నారులు చేసిన ఆంగ్ల ప్రదర్శన మరియు ఆంగ్ల భాష ప్రాధాన్యతను తెలుపుతూ ప్రత్యేక ఆకర్షణంగా నిలిచింది. చిన్నారులు చేసిన ఆక్టివిటీలు తెలిపే విధానంలో ఆంగ్లంలోనే మాట్లాడడం





ఎంతగానో నచ్చిందని విద్యార్థులను మరియు పాఠశాల యాజమాన్యాన్ని ముఖ్య అతిథులుగా విచ్చేసిన అతిధులు అభినందించడం జరిగినది.ఈ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేకంగా రూపొందించిన రైల్వే జంక్షన్ నమూనా, ప్రాథమిక సరస్వతి ఆరోగ్య కేంద్రంను ఆంగ్ల రచయిత షేక్స్పియర్ రచించిన దా మర్చంట్ ఆఫ్ వెన్నిస్ ఇట్టి కార్యక్రమానికి విచ్చేసిన ప్రేక్షకులను మరియు ఎంతగానో అలరించింది. ఈ కార్యక్రమంలో భాగంగా సరస్వతి రేడియో పాడ్ కాస్ట్ మరియు ఇన్స్టాగ్రామ్ పేజ్ లాంచ్ చేయడం సరస్వతి మూవీ క్లాప్ కొట్టడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీ వీర గోవర్ధన్ రెడ్డి,డైరెక్టర్ శ్రీ వీర శ్రీనివాస్ రెడ్డి, కరస్పాండెంట్ శ్రీమతి మధులిక రెడ్డి,ప్రిన్సిపాల్ సుధీర్ కుమార్, సంధ్యారెడ్డి,మరియు అధ్యాపక బృందం విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మాదిగ అమరవీరుల త్యాగాలు మరువలేనివి.

చిన్నంబావి, మార్చి 1 (ప్రజాజ్యోతి) చిన్నంబావి :మండల పరిధిలోని కొప్పునూర్ ఎస్సీ బాలుర వసతి గృహ అధికారి రవీందర్ రెడ్డి ఎస్సీ ఏ బి సి డి వర్గీకరణ కోసం జరిగిన 30 ఏళ్ల పోరాటంలో అమరులైన మాదిగ అమరవీరుల త్యాగాలు మరువలేనివని మాదిగ అమరవీరుల సంస్కరణ దినోత్సవం సందర్భంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి పత్రికా ప్రకటన విడుదల చేస్తూ మాట్లాడుతూ—— "మాదిగల ఆత్మగౌరవ పోరాటం కేవలం ఒక వర్గానికి మాత్రమే పరిమితం కాదు. కులం, మతం అనే తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందినప్పుడే దేశం నిజంగా సస్యశామలం అవుతుంది" అని అన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం మాదిగ సమాజం చేసిన త్యాగాలు ఎప్పటికీ మరువలేనివని పేర్కొన్నారు.ఉద్యమ స్ఫూర్తి – మందకృష్ణ మాదిగ మాదిగ ఉద్యమానికి జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చిన మహోన్నత నాయకుడు మందకృష్ణ మాదిగను ఈ సందర్భంగా





ప్రత్యేకంగా స్మరించారు. మాదిగలలో చైతన్యం నింపి, వర్గీకరణ ద్వారా న్యాయం సాధించాలనే లక్ష్యంతో నిరంతరం పోరాడిన ఆయన జీవితం నేటి యువతకు మార్గదర్శకమని అన్నారు."మందకృష్ణ మాదిగ గారి ఉద్యమం మనకు ఆత్మవిశ్వాసాన్ని, హక్కుల కోసం ప్రశ్నించే ధైర్యాన్ని నేర్పింది. ఆయన చూపిన బాటలోనే మాదిగ సమాజం ముందుకు సాగాలి" అని రవీందర్ రెడ్డి.అన్నారు.సేవాభావానికి నిలువెత్తు నిదర్శనం.కుల, మత భేదాలు లేకుండా అందరితో కలిసిపోయే మనస్తత్వంతో పనిచేస్తూ, విద్యార్థుల సంక్షేమమే ధ్యేయంగా సేవలందిస్తున్న రవీందర్ రెడ్డి గారు కొప్పునూర్లో పనిచేయడం తమకు గర్వకారణమని స్థానికులు తెలిపారు. మరో నాలుగు నెలల్లో ఆయన పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో ఒకవైపు బాధగా ఉన్నప్పటికీ, "సార్ ఆశీస్సులు ఎప్పటికీ మాకు మార్గదర్శకంగా ఉంటాయి" అని కొప్పునూర్ దళిత ప్రజానీకం ఆకాంక్షించారు.

# తిరిగి సొంతగూటికి చేరుకున్న బిఆర్ఎస్ నాయకులు

-బీజేపీ నుంచి 20 మంది నాయకులు గులాబీ గూటికి

చిన్నంబావి, మార్చి 1 (ప్రజాజ్యోతి) చిన్నంబావి మండలం కొప్పునూర్ గ్రామంలో రాజకీయంగా కీలక పరిణామం చోటుచేసుకుంది. బీజేపీ పార్టీకి చెందిన కొప్పునూర్ గ్రామ నాయకులు 20 మంది, అలాగే వెల్లటూరు గ్రామానికి చెందిన పలువురు బీజేపీ నాయకులు భారత రాష్ట్ర సమితిలో చేరారు.ఈ కార్యక్రమం కోల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి మరియు బీఆర్ఎస్ నాయకుడు అభిలాష్ రావు సమక్షంలో జరిగింది. చేరికైన నాయకులకు పార్టీ



కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, పార్టీలో కష్టపడిన కార్యకర్తలకు తగిన గుర్తింపు, అవకాశాలు లభిస్తాయని తెలిపారు. యువతకు పెద్దపీట వేసే పార్టీ బీఆర్ఎస్ అని, ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. అభిలాష్ రావు కూడా మాట్లాడుతూ, గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు కార్యకర్తలకు అండగా నిలిచే పార్టీ బీఆర్ఎస్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో చిన్నంబావి మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కేశిరెడ్డి చిన్నారెడ్డి, నంది రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ఆనంద్ యాదవ్, చిన్నంబావి మాజీ సర్పంచ్ రంజిత్, తగరం ఆటో కుర్మయ్య, కుమార్ వడ్డేమాన్, రామకృష్ణ ఉగ్ర, నరసింహ కత్తి, నారాయణ తగరం, వకీల్ బాలకిష్టయ్య, రాజ్‌కుమార్ కత్తి, వెంకటస్వామి కత్తి, కృష్ణయ్య తగరం, హిట్లర్ నరసింహ తగరం, నాగరాజు తగరం, శీలం నాగేంద్రం (మాజీ సర్పంచ్), నరసింహ కత్తి, శాలు నాగ వడ్డేమాన్, మద్దిలేటి తగరం, దేవర పోగు శివ, మోహన్‌కుమార్ వడ్డేమాన్ తదితరులు పాల్గొన్నారు.

# సనాతన ధర్మ పరిరక్షణ ప్రతి భారతీయుడి కర్తవ్యం

-ఎమ్మెల్యే డాక్టర్. రాజేష్ రెడ్డి

నాగర్ కర్నూల్ : మార్చ్ 02 ప్రజా జ్యోతి సనాతన ధర్మ పరిరక్షణ అలయెన్స్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సాయి గార్డెన్స్‌లో సనాతన ధర్మ పరిరక్షణ కోసం





రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కుచుకుళ్ల రాజేష్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్. రాజేష్ రెడ్డి మాట్లాడుతూ సనాతన ధర్మ పరిరక్షణ ప్రతి భారతీయుడి కర్తవ్యమని సమాజంలో ధార్మిక విలువలు,ఆచారాలు,సంప్రదాయాలను కాపాడటంలో అందరూ ఐక్యంగా పనిచేయాలని ముఖ్యంగా యువత ధార్మిక చైతన్యంతో ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని దేవాలయాలు,ధార్మిక మరియు ఆధ్యాత్మిక సంస్థలు,కుల సంఘాలు, అర్చకులు,పౌరోహిత్య సంఘాల ఐక్యవేదికగా ఏర్పడి సనాతన ధర్మ పరిరక్షణ కోసం కలిసి పనిచేయడం అభినందనీయమని,స్వామీజీలు, పీఠాధిపతులు,గురూజీల మార్గదర్శకత్వంలో భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించి ధార్మిక చైతన్యాన్ని విస్తరించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ సమావేశంలో మునిసిపల్ చైర్మన్ తీగల సునేంద్ర ,వైస్ చైర్మన్ బాదం రమేష్ వివిధ దేవాలయాల ప్రతినిధులు, ఆధ్యాత్మిక నాయకులు,సంఘాల ప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పీఏడిపై డయాబెటిస్ బాధితులకు అవగాహన అవసరం

- చికిత్స ఆలస్యం అయితే కాలు కోయాల్సిన ప్రమాదం
- డా. ఎస్. శ్రీకాంత్ రాజు




**హన్మకొండ జిల్లా ప్రతినిధి, మార్చి 01, (ప్రజా జ్యోతి) :** డయాబెటిస్ రోగుల్లో కాళ్లకు రక్తప్రసరణ తగ్గించే పెరిఫెరల్ ఆర్టీరియల్ డిసీజ్ (పీఏడి)పై అవగాహన అత్యవసరమని యశోద హాస్పిటల్స్ (హైటెక్ సిటీ యూనిట్) సీనియర్ కన్సల్టెంట్ వాస్క్యులర్, ఎండోవాస్కులర్ సర్జన్, క్లినికల్ డైరెక్టర్ డా. ఎస్. శ్రీకాంత్ రాజు తెలిపారు. ఆదివారం వరంగల్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. డయాబెటిస్ ఉన్నవారిలో పీఏడి సమస్య వేగంగా పెరుగుతోందని, చిన్న గాయాలు కూడా మానకుండా పుండ్లుగా మారే ప్రమాదం ఉందన్నారు. నరాల దెబ్బతినే సమస్య కారణంగా కొందరికి నొప్పి తెలియకపోవచ్చని హెచ్చరించారు. నడిచేటప్పుడు కాళ్లలో నొప్పి, త్వరగా అలసిపోవడం, పాదాలు చల్లగా ఉండటం, మానని గాయాలు, వేళ్లు నల్లబడటం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. సకాలంలో కాళ్ల రక్తప్రసరణ పరీక్ష, డాప్లర్ స్కాన్ వంటి పరీక్షల ద్వారా సమస్యను ముందుగానే గుర్తించి చికిత్స చేయవచ్చన్నారు. డయాబెటిస్ రోగులు రక్తంలో చక్కెర స్థాయిలను కట్టుదిట్టంగా నియంత్రించుకోవాలని, పొగతాగడం పూర్తిగా మానాలని సూచించారు. అవసరమైతే మందులు లేదా యాంజియోప్లాస్టీ వంటి ఆధునిక చికిత్సలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ప్రతి రోజు పాదాలను పరిశీలించడం, చిన్న గాయాలను కూడా నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్య సలహా తీసుకోవడం అత్యంత ముఖ్యమన్నారు. ముందస్తు అవగాహన, సకాలంలో చికిత్సతో కాలు కోల్పోయే ప్రమాదాన్ని పూర్తిగా నివారించవచ్చని డా. శ్రీకాంత్ రాజు స్పష్టం చేశారు.

## మృతుని కుటుంబానికి అండగా రెడ్డి సంఘం సభ్యులు

- ఆర్థిక సహాయం అందించి ఆదుకున్న సభ్యులు



**దామెర, మార్చి 1 (ప్రజాజ్యోతి) :** మృతుని కుటుంబానికి అండగా రెడ్డి సంఘం సభ్యులు నిలిచారు. ఆర్థిక సహాయం అందించి కుటుంబ సభ్యులకు అండగా నిలిచారు. ఊరుగొండ రెడ్డి సహకార సంఘం గౌరవ అధ్యక్షుడు మల్లాడి రాజిరెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఊరుగొండ గ్రామంలో రెడ్డి సహకార సంఘం సభ్యుడు కూనాటి అనిల్ రెడ్డి ఇటీవల మృతి చెందాడు. ఆదివారం బాధిత కుటుంబ సభ్యులను రెడ్డి సహకార సంఘం సభ్యులు పరామర్శిం చారు. రెడ్డి సహకార సంఘం ఆధ్వర్యంలో రూ.10000లు, రెడ్డి బాందవులు రూ.32500లు మొత్తం రూ.42,500ల ఆర్థిక సాయం అందజే శారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సహకార సంఘం అధ్యక్షుడు లక్కిడి విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్‌లు బొల్లు సమ్మిరెడ్డి, పెండ్యాల మధుకర్ రెడ్డి, మల్లాడి కృష్ణారెడ్డి, మల్లాడి మోహన్ రెడ్డి, గోగుల సత్యనారాయణరెడ్డి, కూనాటి రామకృష్ణారెడ్డి, కూనాటి సునీల్ రెడ్డి, లక్కిడి శ్రీధర్ రెడ్డి, లకిడి చెన్నారెడ్డి, గోగుల సమ్మిరెడ్డి, దామసాని ప్రవీణ్ రెడ్డి, లక్కిడి శ్రీనివాస్ రెడ్డి, మల్లాడి శ్యాంసుందర్ రెడ్డి, జక్కుల రాణీరవీందర్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ గుడిపాటి శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు

- పేదోడి కలను సాకారం చేస్తున్నా ప్రజా ప్రభుత్వం.
- మంజూరు చేసిన ఇండ్లను త్వరితగతిన నిర్మాణం పూర్తి చేయాలి
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా
- శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క.




**ఏటూర్ నాగారం మార్చి 01 ప్రజా జ్యోతి :** అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు, ప్రజా ప్రభుత్వం పేదవారికి కలలను సాకారం చేస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. ఆదివారం ఏటూరు నాగారం మండలం కేంద్రంలోని ఎస్ ఎల్ ఎన్ గార్డెన్ ఫంక్షన్ లో మంత్రి దనసరి అనసూయ సీతక్క , జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., తో కలిసి ఏటూరు నాగారం మండలం కొండాయి గ్రామానికి చెందిన 90 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను, ఏటూరు నాగారం మండలనికి చెందిన 38 మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరుగుతుందని పేదవాడి కలను సకారం చేయడానికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని, మంజూరు చేసిన ఇండ్లను లబ్ధిదారులు త్వరితగతిన నిర్మాణం పనులు పూర్తి చేసుకోవాలని తెలిపారు. కొండాయి గ్రామంలో పార్టీలకు అతీతంగా 90 మందికి ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని, 16 కోట్ల రూపాయల నిధులతో పటిష్టంగా అత్యంత నాణ్యత ప్రమాణాలతో వంతెన నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. మహిళా సంఘం లో సభ్యురాలుగా ఉంటే ఇంటి నిర్మాణానికి తక్షణమే లక్ష రూపాయల రుణాన్ని అందించడం జరుగుతుందని అన్నారు. కొండాయి గ్రామం జంపన్న వాగు పరివాహక ప్రాంతంలో ఉన్నందున మంజూరు అయిన ఇండ్లను సురక్షిత ప్రాంతంలో నిర్మించుకోవాలని లబ్ధిదారులకు మంత్రి సూచించారు. ప్రభుత్వం ములుగు ప్రాంతాన్ని గతంలో ఎన్నడూ లేనటువంటి విధంగా సంక్షేమ పథకాలకు అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని ఈ అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం ఏటూరు నాగారం మండలానికి చెందిన 38 మంది లబ్ధిదారులకు మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్‌తో కలిసి కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. బాల్య వివాహాల నిర్మూలనకు అందరూ కృషి చేయాలని ఎవరైనా బాల్యవివాహాలు చేయడానికి, చేసుకోవడానికి సిద్ధపడిన జైలు శిక్షతో పాటు కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి,డి పి ఓ వెంకయ్య, హౌసింగ్ పీడీ ఎస్.సూర్యనారాయణ, ఎంపీడీవో శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ ఎన్‌పీడీసీఎల్

## సి.ఎం.డి వరుణ్ రెడ్డి దంపతులు అమ్మవారిని దర్శించారు





**హనుమకొండ మార్చి 01 (ప్రజా జ్యోతి) :** వరంగల్ మహానగరంలోని చారిత్రాత్మక శ్రీ భద్రకాళీ దేవస్థానంను ఆదివారం ఉదయం హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బజ్ పాయ్, ఎన్‌పీడీసీఎల్ సి.ఎం.డి శ్రీ వరుణ్ రెడ్డి దంపతులు కుటుంబ సమేతంగా సందర్శించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ కుటుంబ సభ్యులకు ఆలయ కార్యనిర్వహణాధికారి రామల సునీత, ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషు, ధర్మకర్తల తొనుపునూరి వీరన్న, ఓరుగంటి పూర్ణచందర్, మూగా శ్రీనివాసరావులు పూర్ణకుంభం, మంగళవాద్యాలతో ఘన స్వాగతం పలికారు.ముందుగా ఆదిశంకరాచార్యులు మరియు వల్లభ గణపతిని దర్శించిన అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజానంతరం ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషు ఆధ్వర్యంలో అర్చకులు, వేదపండితులు మహదాశీర్వచనం అందజేసి అమ్మవారి శేషవస్త్రాలు బహూకరించి ప్రసాదాలు సమర్పించారు. అని భద్రకాళీ దేవస్థానం కార్య నిర్వహణాధికారి రామల సునీత తెలియజేశారు.

## చంద్రగ్రహణం సందర్భంగా శ్రీ భద్రకాళి ఆలయ ద్వారాలు మూసివేత

### కార్యనిర్వాహణాధికారి రామాల సునీత ప్రకటన





**హనుమకొండ, మార్చి 01 (ప్రజా జ్యోతి) :** శ్రీ భద్రకాళి దేవస్థానంలో మంగళవారం సంభవించనున్న చంద్రగ్రహణం కారణంగా ఆలయ ద్వారాలను తాత్కాలికంగా మూసివేయనున్నట్లు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి రామాల సునీత తెలిపారు.స్వస్తిశ్రీ విశ్వావసు నామ సంవత్సర ఫాల్గుణ శుద్ధ పౌర్ణమి, తేది 03-03-2026, మంగళవారం రోజున పుబ్బ నక్షత్రయుక్త కేతుగ్రస్తోదయ చంద్రగ్రహణం సంభవించనుంది. ఈ గ్రహణం భారతదేశంలోని అన్ని ప్రాంతాల్లో దర్శనమిస్తుంది. గ్రహణ సమయాలు ఈ విధంగా ఉన్నాయి:

స్పర్శ కాలం: మధ్యాహ్నం 03-20 గంటలకు, మధ్య కాలం: సాయంత్రం 05-04 గంటలకు

మోక్ష కాలం: సాయంత్రం 06-45 గంటలకు

ఆద్యంత పుణ్యకాలం: మధ్యాహ్నం 03-20 గంటలకు

గ్రహణ వేద ప్రారంభం: ఉదయం 08-00 గంటలకు

ఈ నేపథ్యంలో, మార్చి 03వ తేదీ మంగళవారం ఉదయం 07-00 గంటల వరకు మాత్రమే నిత్య పూజాదిక కార్యక్రమాలునిర్వహించబడతాయి. అనంతరం ఉదయం 07-30 గంటలకు ఆలయ ద్వారాలుమూసివేయబడతాయి.గ్రహణ మోక్షానంతరం రాత్రి 06-50 గంటలకు దేవాలయం ఆపాదమస్తకం శుద్ధి చేయబడుతుంది. తదుపరి రోజు సూర్యోదయం అనంతరం సంప్రోక్షణాది కార్యక్రమాలు నిర్వహించి, నిత్యాహ్నికాలు పూర్తి చేసిన తర్వాత భక్తులకు ఆర్జిత సేవలు అందుబాటులో ఉంటాయి.ఈ విషయాన్ని దేవస్థానం ప్రధాన అర్చకులు శ్రీ భద్రకాళి శేషు, వేదపాఠశాల అధ్యాపకులు తాతాభట్ల నరసింహశర్మలు తెలియజేశారు. కావున భక్తులు ఈ విషయాన్ని గమనించి సహకరించవలసిందిగా దేవస్థానం అధికారులు ప్రార్థించారు.

## సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో తాగునీటి కటకట..!!

- తాగు నీటి కోసం తండ్లాడిన హాస్టల్ విద్యార్థులు
- పట్టించుకోని వార్డెన్స్, అధ్యాపకులు, ప్రిన్సిపాల్
- జిల్లా అధికారులు హాస్టల్‌ను సందర్శించకపోవడమే కారణమా..!





**దామెర, మార్చి 01 (ప్రజాజ్యోతి) :** హనుమకొండ జిల్లా దామెర మండలం ఒగ్లాపూర్ శివారులోని ఎస్బిఐటి ఇంజనీరింగ్ కాలేజీ క్యాంపస్ లో మూడు హాస్టల్స్ రెంట్ కు కొనసాగుతున్నాయి. ఈ మూడు హాస్టల్స్ లో ఎప్పుడూ సమస్యలు తలెత్తుతున్నాయి. విద్యార్థుల మధ్య గ్రూప్ తగాదాలు, తాగు నీటి సమస్య వంటి సమస్యలు వస్తున్నాయి. హాస్టల్ సిబ్బంది ఎన్నో సమస్యలు బయటకు రాకుండా గొప్యంగా ఉంచుతున్నారు. జిల్లా అధికారుల పర్యవేక్షణ లేకపోవటం వలన సమస్యలు వస్తున్నాయని తల్లి దండ్రులు ఆరోపిస్తున్నారు. దీంతో విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సాంఘిక సంక్షేమ గురుకులం, ఎం జె పి గురుకులం, మైనార్టీ గురుకులం ఈ మూడు ఉన్నప్పటికీ కేవలం ఒక సోషల్ వెల్ఫేర్ గురుకులంలోనే ఎప్పటికీ నీటి సమస్య వస్తుందని విద్యార్థులు అంటున్నారు. హనుమకొండ జిల్లాలోని దామెర మండలంలోని ఓగులాపూర్ సమీపంలో దర్గా దగ్గర ఉన్న సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల కళాశాల యందు త్రాగునీరు రాక విద్యార్థులు తాగునీటి కోసం విద్యార్థులు ఇబ్బంది పడ్డారు. ఆదివారం రోజు కావటంతో విద్యార్థుల తల్లిదండ్రులు హాస్టల్ కు వచ్చి పరిస్థితి చూసినప్పటికీ గురుకుల పాఠశాలలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు తాగునీరు లేక పోవడంతో తల్లిదండ్రులు బయటికి వెళ్లి బాటిల్ ద్వారా నీటిని తీసుకువచ్చి విద్యార్థుల దాహం తీర్చారు. ఇంత తాగునీటి ఇబ్బంది ఉన్నా కూడా ప్రిన్సిపాల్ గాని ఉపాధ్యాయులు గాని త్రాగునీరు ఏర్పాటు చేయకపోవడంతో తల్లిదండ్రులు ఉపాధ్యాయులపై మండిపడుతున్నారు. ప్రతి రోజు హాస్టల్లో మా పిల్లల పరిస్థితి ఏంటి అని వారు వాపోతున్నారు. తల్లిదండ్రులు వచ్చినప్పుడు మంచినీరు లేకుంటే రోజు ఎలా ఉంటాయో లేదో అని మాకు సందేహం కలుగుతుందని తల్లిదండ్రులు అంటున్నారు. ఎస్బిఐటి క్యాంపస్ లో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకులం, ఎం జె పి గురుకులం, మైనార్టీ గురుకులం ఈ మూడు ఉన్నప్పటికీ కేవలం ఒక సోషల్ వెల్ఫేర్ గురుకులంలోనే ఎప్పటికీ నీటి సమస్య వస్తుందని విద్యార్థులు అంటున్నారు. తీవ్రమైన నీటి సమస్యతో విద్యార్థులు దాహం అవడంతో అదే క్యాంపస్ లో ఉన్న ఎం జె పి గురుకుల పాఠశాలకు వెళితే అక్కడ ఉన్న అటెండర్స్ స్వీపర్సు విద్యార్థులను మా హాస్టల్ కు రావద్దు.. మా హాస్టల్లో ఉన్న నీరు మీరు తీసుకెళ్లద్దని విద్యార్థుల బెదిరిస్తున్నారు. వారి దగ్గర ఉన్న వాటర్ బాటిల్ సైతం గుంజుకుంటూ వెళ్లగొడుతున్నారు. ఇదేమి పరిస్థితి అని అక్కడే ఉన్న సిబ్బందిని అడిగే ప్రయత్నం చేయగా.. ఒక్క రోజు బోరు నీళ్లు తాగితే ఏమవుతుందని దాట వేస్తున్నారు. ఇదేమి పరిస్థితి అని అక్కడే ఉన్న తల్లిదండ్రులు వారిని నిలదీస్తే ఆ విద్యార్థులు మా హాస్టల్ కు రావద్దు వచ్చి నీరు తీసుకెళ్లొద్దు అని వారు హెచ్చరిస్తున్నారు ఇది ఈ విషయంపై సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలలో డ్యూటీలో ఉన్న ఉపాధ్యాయుని అడగగా అది మాకు తెలియదు వాచ్మెన్ అడగండి లేదంటే ప్రిన్సిపాల్ కు తెలియజేయండి ఆ డ్యూటీ మాది కాదని వారు తెలిపారు ఒక్కరోజు విద్యార్థులు మినరల్ వాటర్ తాగకుంటే ఏమవుతుందని బోరు నీళ్లు తాగితే ఏమైతది అని ఆయన బదులిచ్చాడు అక్కడే ఉన్నా హాస్టల్ వాచ్మెన్ అజయ్ ని అడగ్గ నేనొక్కడిని ఏం చేయను నాకు ఎవరు సహకరిస్తే లేరు కొందరు విద్యార్థులు పైపులు పగలగొట్టడంతో ఈ సమస్య ఏర్పడిందని దీనికి నేనేం చేయాలి అని ఆయన బదులిచ్చారు ఏది ఏమైనా విద్యార్థులకు తాగునీటి సౌకర్యం కల్పించకపోతే జిల్లా అధికారులకు ఫిర్యాదు చేస్తామని జిల్లా అధికారులు ఒకసారైనా సోషల్ వెల్ఫేర్ హాస్టల్ ను సందర్శించాలని విద్యార్థుల తల్లిదండ్రులు అందరూ కోరుతున్నారు.

## బాల్య మిత్రుల అమూల్య చేయూత రూ.50,000 ఆర్థిక సహాయం

### స్నేహితులను ఒక్కదాటిపైకి తెచ్చిన 'బూర బాలకృష్ణ'



**ఆత్మకూరు, మార్చి 01 (ప్రజాజ్యోతి) :** ఒక మిత్రునికి ఆపద వచ్చిన సమయంలో "మేమున్నాం" అని అండగా నిలబడటం స్నేహబంధం గొప్పతనాన్ని తెలియజేస్తుంది. అలాంటి అరుదైన ఉదాహరణగా 1996-97 ఎస్ఎస్సి బ్యాచ్ మిత్రులు నిలిచారు. తమ స్నేహితుడు గోవర్ధన్ స్మృతిలో, ఆయన కుటుంబానికి ధైర్యం చెప్పేందుకు మరియు భరోసా కల్పించేందుకు వారు ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా మిత్రులు గోవర్ధన్ చిత్రపటానికి పూలమాల అర్పించి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. "మేమున్నాం" అనే నమ్మకాన్ని కలిగిస్తూ, వారి పిల్లల భవిష్యత్తు దృష్ట్యా రూ.50,000 విలువైన పోస్టాఫీస్ బాండ్ పత్రాలను అందజేశారు. మిత్రుల ఈ చర్య కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాకుండా, ఒక ఆత్మీయ బంధానికి ప్రతీకగా నిలిచింది. స్నేహం అంటే కేవలం జ్ఞాపకాలు కాదు, అవసర సమయంలో చేయూతని వ్వడం అనే సందేశాన్ని 1996--97 బ్యాచ్ మిత్రులు తమ కార్యాచరణతో మరోసారి రుజువు చేశారు. మిత్రుల సేవాభావం పట్ల కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ స్నేహబంధం ఇలాగే చిరస్థాయిగా నిలవాలని అందరూ ఆకాంక్షించారు. కామారం గ్రామానికి చెందిన నెల్లుట్ల గోవర్ధన్ పరమపదింపు - 1996-97 ఎస్ఎస్సి బ్యాచ్ మిత్రుల అమూల్య చేయూత అందించారు. కామారం గ్రామానికి చెందిన నెల్లుట్ల గోవర్ధన్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ పరమపదించారు. ఆయన మృతి గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. కుటుంబ సభ్యులు, స్నేహితులు, గ్రామస్థులు ఆయన మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గోవర్ధన్ పిల్లల భవిష్యత్తు దృష్ట్యా రూ.50,000 విలువైన పోస్టాఫీస్ బాండ్ పత్రాలను అందజేశారు. మిత్రుల ఈ చర్య కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాకుండా, స్నేహబం ధం గొప్పతనానికి ప్రతీకగా నిలిచింది. అవసర సమయంలో చేయూతనివ్వ డం నిజమైన స్నేహమని వారు మరోసారి నిరూపించారు. మిత్రుల సేవాభావం పట్ల గోవర్ధన్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ స్నేహబంధం ఇలాగే చిరస్థాయిగా నిలవాలని గ్రామస్థులు ఆకాంక్షించారు. సహాయం అందించటంలో బూర బాలకృష్ణ ఎంతో కృషి చేశాడు. స్నేహితుల అందరితో మాట్లాడి సహాయం అందించాలని ప్రోత్సహించాడు. దీంతో 50 వేలు కలెక్ట్ చేసి ఇవ్వగలిగారు. ఈ సందర్భంగా మిత్రులు, బాధిత కుటుంబ సభ్యులు బాలకృష్ణ ను అభినందించారు.

## మన పత్రికకు తీరని లోటు

- భీమదేవరపల్లి సీనియర్ రిపోర్టర్ రమణారెడ్డి మృతి
- సంతాపం తెలిపిన జిల్లా ప్రతినిధి శ్రీనివాస్ రెడ్డి



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, మార్చి 01, (ప్రజాజ్యోతి):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలానికి చెందిన సీనియర్ జర్నలిస్టు, ప్రజా జ్యోతి రిపోర్టర్ రమణారెడ్డి ఆదివారం మృతి చెందారు. ఆయన మృతిపై ప్రజా జ్యోతి హనుమకొండ జిల్లా ప్రతినిధి బోజ శ్రీనివాస్ రెడ్డి సహా జిల్లా విలేకరులు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. రమణారెడ్డి మరణం జర్నలిస్టు వర్గాలకు తీవ్ర లోటని, మన పత్రికకు మంచి విలేకరిని కోల్పోయామని జిల్లా ప్రతినిధి పేర్కొన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, ఈ విషాదాన్ని తట్టుకునే శక్తి కలగాలని ఆకాంక్షించారు. సీనియర్ రిపోర్టర్‌గా రమణారెడ్డి ఎన్నో సంవత్సరాలుగా ప్రజా సమస్యలపై కలం పట్టి విశేష సేవలు అందించినట్లు సహచరులు స్మరించారు. ఆయన మృతి జర్నలిస్టు లోకానికి తీరని లోటుగా మిగిలిందని తెలిపారు.

## చింతలపల్లిలో మాదిగ అమరవీరుల స్మరణ సభ

- ఎస్సీ వర్గీకరణ పోరాట అమరులకు ఘన నివాళులు



**ఎల్కతుర్తి మార్చి 01 (ప్రజా జ్యోతి) :** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం చింతలపల్లి గ్రామంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి గ్రామ శాఖ అధ్యక్షుడు అడ్డూరి శ్రీకాంత్ మాదిగ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ పోరులో అమరులైన మాదిగ అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కొవ్వొత్తులతో శాంతియుతం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి అడ్డూరి అనిల్ మాదిగ హాజరై మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణ లక్ష్యంగా ఏళ్ల తరబడి పోరాటం సాగించగా ఆ ఉద్యమంలో ఎంతోమంది అమరులయ్యారని గుర్తు చేశారు. వారి త్యాగాలు ఫలించగా వర్గీకరణ సాధ్యమైందని పేర్కొన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ కృషితో వర్గీకరణ సాధ్యమైందని వారికి తోడుగా ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన అమరులైన వారి త్యాగాలను ఎప్పటికీ మరువలేమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల కో ఇన్చార్జి బొంకూరి కార్తీక్ మాదిగ, ఎం ఎస్ ఎఫ్ ఎమ్మార్పీఎస్ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మ కమిటీ చైర్మన్‌గా కర్ల అరుణ ప్రమాణస్వీకారం

ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క







**ఏటూర్ నాగారం మార్చి 01 ప్రజాజ్యోతి :** ఏటూరునాగారం మండల కేంద్రానికి చెందిన కర్ల అరుణ ని ఆత్మ కమిటీ చైర్మన్ గా 22 మంది సభ్యులతో నూతన కమిటీ ఏర్పాటు చేయగా ఆదివారశీ వారి ప్రమాణస్వీకారం కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా పాల్గొని కమిటీ సభ్యులతో ప్రమాణస్వీకారం చేపించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ వ్యవసాయ శాఖకి సంబంధించిన ఆత్మ కమిటీ నూతన పాలకవర్గానికి మంత్రి సీతక్క శుభాకాంక్షలు తెలిపారు నూతనంగా ఎన్నికయిన కమిటీ సభ్యులు రైతుల సమస్యల పట్ల సమిష్టిగా నిర్ణయాలు తీసుకుని రైతులకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి జిల్లా నాయకులు సీనియర్ నాయకులు ప్రజా ప్రతినిధులు చైర్మన్లు డైరెక్టర్లు అనుబంధ సంఘాల నాయకులు మహిళా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కూరగాయల మార్కెట్ నిర్మాణ పనులు పూర్తి చేయాలి

– మంత్రి సీతక్క



**ఏటూర్ నాగారం మార్చి 01 ప్రజాజ్యోతి :** ఏటూరునాగారం పట్టణ కేంద్రంలో సుమారు కోటి రూపాయలతో ఆధునిక కూరగాయల మార్కెట్ నిర్మాణ పనులు చేపట్టగా ఆదివారం రాష్ట్ర మంత్రి సీతక్క కూరగాయల మార్కెట్ నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా మార్కెట్ నిర్మాణం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మంత్రి సీతక్క వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కంప చెట్లను తొలగించిన వైస్ చైర్మన్ అంగిడి ఆంజనేయులు

ఆలేరు మార్చి 1 ప్రజాజ్యోతి:
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ పరిధిలోని ఆరో వార్డు క్రాంతి నగర్ లో కంపచెట్లు దారికి అడ్డంగా ఉండడంతో అట్టి సమస్యను ఆలేరు మున్సిపల్ వైస్ చైర్మన్ అంగడి ఆంజనేయులు దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించి సొంత నిధులతో జెసిబి సహాయంతో ఆదివారం కంపచెట్లు తొలగించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ ,వాలీబాల్ క్రీడలు ప్రారంభం

ఆలేరు మార్చి 1 ప్రజాజ్యోతి:
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రౌండ్లో బజరంగ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రికెట్



వాలీబాల్ బ్యాట్మన్ , టాలెంట్ టెస్ట్, చెస్ , క్యారం క్రీడలను ఆదివారం బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాలుగో వార్డు కౌన్సిలర్ బీజాని కళ్యాణి మధు, బజరంగ్ యూత్ అధ్యక్షులు శివకుమార్, సరపు సంతోష్, కాసుల బాధ బన్నీ, ఉదయ్ ,టింకు,యూత్ సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హక్కుల సాధనలో అమరవీరుల పాత్ర అపారం

కౌన్సిలర్ కొండమడుగు ఎల్లస్వామి

మాదిగ ఉద్యమానికి ప్రాణం పోసిన అమరవీరులకు వందనాలు

కౌన్సిలర్ పెద్దల చక్రపాణి

భూదాన్ పోచంపల్లి, మార్చి 01 (ప్రజాజ్యోతి):
పట్టణ కేంద్రంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్)




ఉద్యమానికి ప్రాణాలు అర్పించిన మాదిగ అమరవీరుల త్యాగాలకు గుర్తుగా సంస్కరణ రోజును ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షుడు పోతాగళ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమం సందర్భంగా డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో కౌన్సిలర్లు పెద్దల చక్రపాణి, కొండమడుగు ఎల్లస్వామి మాట్లాడుతూ, మాదిగ సమాజ హక్కుల సాధనలో అమరవీరుల పాత్ర అపారమని కొనియాడారు. వారి త్యాగస్ఫూర్తి యువతకు ఆదర్శమని, సామాజిక న్యాయం కోసం పోరాటాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో మాదిగ కౌన్సిలర్లు పెద్దల చక్రపాణి, కొండమడుగు ఎల్లస్వామి, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎడ్ల లింగస్వామి, మండల అధ్యక్షుడు పాముకుంట్ల బస్వయ్య, సీనియర్ నాయకులు కుక్క స్వామి, చెరకు వెంకటేష్, కుక్క కుమార్, మూటపురం రవి, నల్ల లింగస్వామి, మూటపురం నవిన్, ఓరుగంటి రాకెష్, కుక్క వినోద్, కొండమడుగు అశోక్, కొండమడుగు నరేందర్, ఎర్ర వాల నరేష్, మూటపురం పరమేష్, కరకళ్ళ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## 44 ఏళ్ల తర్వాత నేస్తాల కలయిక

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

హాజరైన జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు

కోదాడ టౌన్, మార్చి 01 (ప్రజా జ్యోతి):
నాలుగు దశాబ్దాల క్రితం విడిపోయిన పూర్వ విద్యార్థులు మళ్ళీ కలిశారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఆత్మీయ ఆలింగ



నాలతో మురిసిపోయారు. 1981– 82 కోదాడ జడ్పీ గర్ల్స్ హైస్కూల్లో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం కోదాడ పట్టణంలోని ఒక ఫంక్షన్ హాల్లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. సూర్యాపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, జిల్లా గ్రంథాలయ కార్యదర్శి బాలమ్మ ల అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలో పాత రోజులను గుర్తు చేసుకుంటూ విద్యార్థులు సందడిగా గడిపారు. చదువుకున్న నాటి అల్లరి, స్నేహం ఇప్పటికీ తమ మనసుల్లో పదిలంగా ఉన్నాయని వారు పేర్కొన్నారు.నేటి యాంత్రిక జీవనంలో పాత స్నేహితులను కలుసుకోవడం మనసుకి ఎంతో ఉల్లాసాన్ని ఇస్తుందన్నారు. స్నేహితుల మధ్య ఉన్న ఈ అనుబంధం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు.

# అక్రమాలకు తెర..




### యూరియా బస్తాపై అదనపు వసూళ్లు

### బస్తాపై 40కి పైగే అధికంగా వసూళ్లు

### అక్రమార్జనే ధ్యేయంగా రైతు మిత్ర లీలలు

### ఇదేంటని నిలదీస్తే ఎదురుదాడి..

### ఇష్టముంటే తీసుకో.. లేకుంటే మానేయ్..

### ఎరువుల దుకాణం యజమాని దురుసుగా ప్రవర్తన

### ముత్తిరెడ్డిగూడెంలో రైతుల ఆందోళన

ఆలేరు, మార్చి , ప్రజాజ్యోతి:
యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని ముత్తిరెడ్డిగూడెంలో రైతు మిత్ర ట్రేడర్స్ ఎరువుల దుకాణంలో యూరియాను ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే అధికంగా విక్రయిస్తున్నారని రైతులు ఆరోపిస్తూ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం యూరియా బస్తాకు రూ.266.50 ధర నిర్ణయించగా, దుకాణ యజమాని ఒక్కో బస్తాకు రూ.310 వసూలు చేస్తున్నారని తెలిపారు. అదనంగా రూ.310 తీసుకుని, బిల్లులో మాత్రం రూ.266.50 మాత్రమే చూపిస్తూ రశీదు ఇస్తున్నారని ఆరోపించారు.ఈ విషయంపై వ్యవసాయశాఖ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ చర్యలు తీసుకోలేదని రైతులు వాపోయారు. యాప్లో బుకింగ్ చేసుకున్న తర్వాత ముత్తిరెడ్డిగూడెం దూర ప్రాంతం కావడంతో గత్యంతరం లేక అక్కడికే వెళ్లాల్సి వస్తోందని తెలిపారు. ఎక్కువ బస్తాలు కొనుగోలు చేయాల్సి రావడంతో రవాణా ఖర్చులు కూడా పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వరి పంటకు యూరియా అత్యవసరం కావడంతో అధిక ధర చెల్లించక తప్పడం లేదని అన్నారు. ఈ ఆరోపణలపై దుకాణ యజమాని ఎన్. రాజును వివరణ కోరగా, తాను ఇప్పటికే నష్టంతోనే అమ్ముతున్నానని తెలిపారు. ఒక బస్తాకు రూ.320 వరకు ఖర్చవుతోందని, అయినప్పటికీ రూ.310కే విక్రయిస్తున్నానని పేర్కొన్నారు.

**దుకాణం యజమాని దురుసుగా ప్రవర్తిస్తున్నాడు**
**పెద్దబోయిన అయిలయ్య, పెద్దబావి గ్రామ రైతు**

అధికారులు మరియు ఎరువుల



దుకాణదారులు కలిసి రైతులను ముంచే పరిస్థితి నెలకొన్నదని విమర్శించారు. వారం రోజుల క్రితం ఆరు యూరియా బస్తాలు కొనుగోలు చేసి ఒక్కో బస్తాకు రూ.310 చెల్లించానని చెప్పారు. అడిగితే 'ఇష్టం ఉంటే తీసుకో, లేకపోతే వద్దు' అని యజమాని సమాధానం ఇచ్చాడని తెలిపారు.
జిల్లా వ్యవసాయ అధికారి వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే ఒక్క రూపాయి ఎక్కువ తీసుకున్నా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విషయం తెలిసిన వెంటనే సంబంధిత అధికారిని అక్కడికి పంపించామని, ప్రభుత్వం నిర్ణయించిన ధరకు యూరియా విక్రయాలు జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా పర్యవేక్షణ పెంచుతామని స్పష్టం చేశారు.

**అదనంగా 40 రూపాయలు తీసుకుంటున్నారు**
**సంతోష్ రెడ్డి, మాటూరూ రైతు**

మొబైల్ యాప్ ద్వారా యూరియా బుక్ చేశాను ముత్తిరెడ్డిగూడెం లోని రైతు మిత్ర ట్రేడర్లో బుకింగ్ అయింది యూరియా బస్తాలు తీసుకురావడానికి వెళ్లాను ఒక బస్తాకు 310 చొప్పున 930 కొనుగోలు చేశాను. రసీదు మాత్రం 266.50 రూపాయలకు ఇచ్చరూ. ఇలాంటి యజమాని పై అధికారులు చర్యలు తీసుకోవాలి.

## ఘనంగా మాదిగ అమరవీరుల దినోత్సవం

### అమరవీరుల త్యాగఫలమే వర్గీకరణ: ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నేత చింతాబాబు మాదిగ

కోదాడ టౌన్ ,మార్చి 01 (ప్రజా జ్యోతి):
కోదాడ పట్టణంలోని గాంధీనగర్ హరిజనవాడలో మాదిగ అమరవీరుల దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ స్తూపం వద్ద అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ జిల్లాల అధ్యక్షులు చింతాబాబు మాదిగ మాట్లాడుతూ గత 32 ఏళ్లుగా ఏబీసీడీ వర్గీకరణ కోసం పోరాడి ప్రాణత్యాగం చేసిన అమరవీరుల ఫలితంగానే నేడు వర్గీకరణ సాధ్యమైందన్నారు. సాధించుకున్న వర్గీకరణను అమర వీరులకు అంకితం ఇస్తున్నట్లు ప్రకటించారు. వర్గీకరణ ఫలాలను అందిపుచ్చుకుని మాదిగ బిడ్డలు చదువు, ఉద్యోగాల్లో రాణించాలని ఆయన ఆకాంక్షించారు.రాష్ట్రంలో మాదిగలపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ ప్రభుత్వం వెంటనే ఎవరైతే దాడులు పాల్పడుతున్నారో వాళ్లని శిక్షించాలన్నారు.ఎమ్మార్పీ ఎస్ యువసేన జిల్లా అధ్యక్షులు బచ్చలకూరి నాగరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గంధం యాదగిరి, జిల్లా ఉపాధ్యక్షులు కందుకూరి నాగేశ్వరరావు,జిల్లా కార్యదర్శి స్వామి, హరిజనవాడ పెద్దలు కుడుముల కోటేష్, మోతే మండల అధ్యక్షులు ఉప్పల వినోద్,యలమర్తి ఉపేందర్, బచ్చల కూరి విజయ్, కుడుముల గోపి,సోమపంగు విక్కీ,చింత



వినయ్, కుడుముల నవీన్,కందుల జగదీష్,మిట్టగనపుల గోపి, కుడుముల వినయ్,జమ్ముల మసిన్దరావు,చింతా రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## భగవద్గీత మనిషి జీవితానికి మార్గదర్శక గ్రంథం

నాంపల్లి,మార్చి,01(ప్రజా జ్యోతి):
మండల కేంద్రంలోని శ్రీ సీతా రామాంజనేయ స్వామి దేవాలయంలో గీత భక్త బృందం ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పవిత్రమైన భగవద్గీత పారాయణం ఘనంగా జరిగింది. గీతా శ్లోకాల మధుర నాదంతో దేవాలయ ప్రాంగణం ఆధ్యాత్మిక



వాతావరణంతో నిండిపోయింది.ఈ సందర్భంగా భజన కార్యక్రమం నిర్వహించగా, భక్తులు హృదయపూర్వకంగా పాల్గొన్నారు. గీత యొక్క ప్రాముఖ్యత, మన జీవన విధానంలో గీత బోధించే ధర్మం, కర్తవ్యనిష్ఠ, సమత్వ భావం వంటి అంశాలపై భక్తులకు వివరణ ఇచ్చారు. గీత మనిషి జీవితానికి మార్గదర్శక గ్రంథమని, ప్రతి ఒక్కరూ రోజువారీ జీవితంలో గీత బోధలను ఆచరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కర్నాటి పెద్ద పాపయ్య, ఏరెడ్ల నరసింహ రెడ్డి, అంబల్ల చెన్నయ్య, యాదయ్య గౌడ్, సంగేపు పరంధాములు, కామన బోయిన పరంధములు, అచ్చయ్య, ఎల్ల వెంకటేశం, కామన బోయిన ఈశ్వరయ్య, శ్రీనివాస్, కర్నాటి శ్రీహరి, సందీప్, మహిళ భక్తులు గుర్రం కైలాసమ్మ, ఏరెడ్ల మనోహరమ్మ, సంగేపు భారతమ్మ, నక్క అనురాధ, పున్న పద్మ, సోమేశ్వరి, లలిత తదితరులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.

# పేదలను విస్మరించడమేంటి?

### ఉద్యోగుల ఆరోగ్యం సరే.. సాధారణ పౌరుల వైద్యం సంగతి ఏమిటి?

### తెలంగాణ పౌరులకు ఉచిత విద్య, ఉచిత వైద్యం అందించాలి

### తెలంగాణ జన ఫ్రంట్ నాయకుల డిమాండ్

రాజాపేట,మార్చి 1(ప్రజా జ్యోతి )
వివిధ ప్రజా సంఘాలు మరియు తెలంగాణ ఉద్యమ కారుల తో ఏర్పాటైనా తెలంగాణ జన ఫ్రంట్ స్టిరింగ్ కమిటీ సభ్యులు భువనగిరి అక్కడి పౌరులకు ఉచిత విద్య, వైద్యం అందిస్తున్నాయని తెలిపారు, లక్షల జీతాలు ఉన్న ఉద్యోగులకు సదుపాయాలు కల్పించి పేద ప్రజల ను విస్మరించడం ప్రజాస్వామ్యం కాదని చట్టం సరిగా అమలు కావాడం లేదని అన్నారు, స్టిరింగ్ కమిటీ సభ్యుడు పెంట రమేష్ మాట్లాడుతూ గ్రామాలలో ప్రదానంగా ప్రభుత్వ కార్యాలయం లలో. మరియు అంగన్వాడీ టీచర్స్. ఆశవర్క్




జిల్లాలో పర్యటించారు. రాజపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో స్టిరింగ్ కమిటీ సభ్యులు మాట్లాడరు. జన ఫ్రంట్ చెర్మెన్ వలిగొండ విజయరాజు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు ఉచిత విద్య, ఉచిత వైద్యం అందించాలని డిమాండ్ చేశారు,ప్రభుత్వాన్ని నడుపుతున్న ప్రజా ప్రతి నిధులు, ప్రభుత్వ ఉద్యోగులు తమ సౌకర్యం మాత్రమే పని చేస్తున్నారని అందుకు నిదర్శనమే ప్రభుత్వ ఉద్యోగులకు 1998 రోగాలకు ఉచిత వైద్యం అందించడం అని ఆరోపించారు, ఉద్యోగులకు వైద్యం అందిచడం సరైందే కాని మరి ప్రజల వైద్యం సంఘతి ఏమిటి అని ప్రశ్నించారు. భూటాన్ లాంటి దేశాలు అన్నారు. స్టిరింగ్ కమిటీ సభ్యుడు పీపుల్స్ యూనియన్ ఫర్ లిబర్టీ అండ్ జస్టిస్ ( పి యు ఎల్ జె) ఉపాధ్యక్షుడు చెందులాపురం భూపతి మాట్లాడుతూ రాష్ట్రం లో కుల,మత ద్వేషం తో దాడులు జరుగుతున్నవి వాటిని అరికట్టాలని విజ్ఞప్తి చేశారు, నాగర్ కర్నూల్ లో చిన్నారి మృతికి కారణం అయినా నిందితులను అందరిని అరెస్ట్ చేయాలని డిమాండ్ చెశారు. బహుజన సైన్యం అధ్యక్షుడు పోలె విష్ణు మాట్లాడుతూ అందరికి సమాన విద్య దొరకడం లేదని, పేద వాళ్ళ పిల్లలు ధనవంతుల పిల్లలు ఒకే పాఠశాలలో చదివే విధానం అమలు చేయాలనీ డిమాండ్ చెశారు. స్టిరింగ్ కమిటీ సభ్యులు బండ్ల బుజ్జి బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్య హక్కు లు, గ్రామపంచాయతీ లలోని కారోబారులు.గ్రామపంచాయతీ కార్మికులు. వెలుగు ఆఫీస్ లొ నీ అవుట్ సోర్సింగ్ ఉద్యోగస్తూ లను రెగ్యులర్ చేయాలనీ డిమాండ్ చేస్తున్నాను.భువన గిరి జిల్లాలో విద్య వంతులు, ప్రజా సంఘాలు తెలంగాణ జన ఫ్రంట్ లో కలిసి రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో దళిత సాలిడారిటీ మూవ్ మెంట్ ( డి ఎస్ యం) రాష్ట్ర కమిటీ సభ్యుడు జంగా శ్రీకాంత్, మరియు పెంట సత్యనారాయణ, మారోజు కుమారస్వామీ, బల్లా చెంద్రయ్య, కొత్తకొండ వెంకటేష్ యోబు , మీసాల నర్సింగ రావు, సమ్మయ్య, రంగళ్ల మల్లేశం, రాపాక కృష్ణ, రాపాక రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా అమలు విషయంలో పూర్తిగా విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం..

కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

భువనగిరి,మార్చ్ 1 (ప్రజాజ్యోతి):
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు



సంవత్సరాలు,కావస్తున్నా రైతుబంధు,అమలు విషయం లో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని తెలంగాణ,రాష్ట్ర బీజేపీ పార్టీ రైతు,మోర్చా ప్రధాన కార్యదర్శి పడమటి జగన్ ప్రభుత్వం పై మండి పడ్డారు.ఈ సందర్భంగా వారు,మాట్లాడుతు యాసంగి విషయంలో,రబీ,సీజన్లో నాటు పెట్టే,కంటే ముందే రైతుబంధు వేయాలని మొన్నటికి మొన్న మిర్యాలగూడ మీటింగ్లో ఒక సమావేశం లో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మున్సిపల్ ఎన్నికలు అయిన తర్వాత,అందరికీ రైతుబంధు వేస్తానని చెప్పిఅమలు చేయక పోవడం,విడ్డూరంగా ఉందని అన్నారు. రైతన్నలకు,నాట్లు వేసుకుంటే కొంత,ఆసరా ఉంటుందని కాని ప్రభుత్వం రైతుబంధు విషయంలో పూర్తిగా వైఫల్యం చెందిందని ఆరోపించారు ఇకనైనా వెంటనే రైతు బంధు నిధులు విడుదల చేయాలనీ డిమాండ్ చేశారు లేని యెడల అసెంబ్లీ ని ముట్టడిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు..

దేవాలయ విగ్రహ ప్రతిష్ఠాపన

## మహోత్సవ గోడ ప్రతుల విడుదల



**ధర్పల్లి :మార్చ్ 01/ (ప్రజా జ్యోతి)** నిజామాబాద్ జిల్లా ప్రియదర్శిని కాలనీలో శ్రీ జగదాంబ, సేవాలాల్ ఇందర్ ఘూడ్ నూతన దేవాలయ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం మార్చ్ ఆరో తేదీ 2026 నుండి 8 మార్చ్ 2026 ఆందివారం వరకు జరుగునని డాక్టర్ మోతిలాల్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బాబు సింగ్ మహారాజ్ పౌర పీఠాధిపతి, మహంతి జితేంద్ర మహరాజ్ వస్తున్నారని నిజామాబాద్ జిల్లాలో ఉన్న బంజారా సోదర,సోదరీమణులు అందరూ ఈ కార్యక్రమానికి తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ధర్పల్లి మండల బంజారా ల అధ్యక్షుడు మంగ్యా నాయక్, ఇరవై నాలుగు తండాల బంజారా సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## మండల కార్యవర్గం ఎన్నిక



**కమ్మర్‌పల్లి మర్చి 1,ప్రజాజ్యోతి.** గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ టియుసిఐ కమ్మర్ పల్లి మండల కార్యవర్గం ఎన్నుకున్నారు. టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షురాలు సత్తెక్క మాట్లాడుతూ కార్మికులకు మూడు నెలల నుండి జీతాలు రావడం లేదని ఇలాగైతే ఎలా పనిచేస్తారని ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి మూడు నెలల బకాయిలను వెంటనే విడుదల చేయాలని అన్నారు. సిపిఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి బి అశోక్ మాట్లాడుతూ ప్రధానంతరం మండల కమిటీలను ఎన్నుకోవడం జరిగిందని నూతన అధ్యక్షుడిగా రామాంజనేయులు,కార్య ప్రధాన కార్యదర్శిగా రాజేందర్, కోశాధికారిగా పోషణ, ఉపాధ్యక్షుడిగా మౌలానా స్వామి, సహాయ కార్యదర్శిగా శ్రీనివాస్, కొంతమందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నిక కమ్మర్ పల్లి లో నిర్వహించరు.

ఆడబిడ్డలను కళ్యాణ లక్ష్మి

## ద్వారా అనునిత్యం ఆదుకుంటాం

– కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు గోండ్ల శ్రీనివాస్



**బాన్సువాడ ఆర్ సి/బీర్కూర్ మార్చ్ (ప్రజాజ్యోతి)** బరంగ్‌ఏడ్గి గ్రామంలోని ఆడబిడ్డలను అనునిత్యం కల్యాణలక్ష్మి పథకం ద్వారా ఆదుకుంటామని కాంగ్రెస్ పార్టీ బీర్కూర్ మండల ఉపాధ్యక్షులు గోండ్ల శ్రీనివాస్ అన్నారు. మండలంలోని బరంగ్ ఏడ్గి గ్రామంలో గ్రామానికి చెందిన మేత్రి హన్మవ్వ, రాచకొండ లక్ష్మి, కోటగిరి నాగవ్వ, ముగ్గురు లబ్ధిదారులకు ఆదివారం కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా ఆదుకుంటున్నారని అన్నారు. అదేవిదంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్ ల ఆధ్వర్యంలో కృషి చేస్తున్నామన్నారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ గోండ్ల రాజు, నాయకులు కాదేపురం గంగన్న, కుమ్మరి గంగారాం, మేత్రి నాగు గొండ, కోరె హావగిర్ రావు, చైనాపురం వీరప్ప, బోయి లాలయ్య, వడ్ల నాగయ్య, హట్కరి దశరథ్, చాకలి సురేష్, హెుక్నారి అశోక్, ఇందూర్ గజేందర్, క్యాదని లింగప్ప, కోటగిరి సాయిలు, బోయి చిన్న సాయిలు, నల్లి భాగయ్య, వడ్ల నారాయణ, నల్లి గంగారాం, మనప్ప గారి నాగప్ప, గైని రాములు తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ అమరులకు నివాళులు

– మున్సిపల్ ముందున్న అంబేద్కర్ విగ్రహం వద్ద
– 1994లో ప్రారంభించిన
మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అమరవీరులకు
– మార్చి 1న లాంఛనంగా అమరులకు నివాళి



**కామారెడ్డి (ఆర్ సి)మార్చ్ 1 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి మున్సిపల్ ముందున్న అంబేద్కర్ విగ్రహం వద్ద మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు,1994 లో ప్రారంభించిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి లో అమరులైన మాదిగ జాతి బిడ్డలకు మార్చి 1 న అమరవీరుల దినోత్సవం గా ప్రకటించి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. వారి మరణాలను మరోసారి గుర్తు చేసుకుని దిగ్భ్రాంతి గురి చేస్తూ, వారి ఆశయాలను అనుకరిస్తామని, వారి త్యాగాలను వృధా కానీయమని రాష్ట్ర మాజీ కార్యదర్శి బట్టు వెంకట్ రాములు పేర్కొన్నారు. అలాగే వారి మరణం మాదిగ బిడ్డలకు పునర్జన్మ లాంటిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు సత్తి గారి లక్ష్మి, యాదగిరి, భూపతి, సాయిలు, శైలజ, రేణుక, వాసు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ పోరులో అమరులైన మాదిగ వీరులకు ఘన నివాళులు

- అమరవీరుల త్యాగాలు వృథా కావు
- ఎస్సీ వర్గీకరణ సాధించే వరకు ఉద్యమం ఆగదు
- మాదిగలకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుంది
- అమరవీరుల ఆశయ సాధనే వారికి నిజమైన నివాళి



**మెండోరా: మార్చ్ /01 (ప్రజా జ్యోతి):** ఎస్సీ వర్గీకరణ సాధన కోసం జరిగిన ఉద్యమాల్లో ప్రాణత్యాగం చేసిన మాదిగ అమరవీరులను స్మరించుకుంటూ మెండోరా మండల కేంద్రంలో ఆదివారం ఘనంగా నివాళి కార్యక్రమం నిర్వహించారు. మాదిగ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో యువత, సామాజిక నాయకులు పాల్గొని అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా మెండోరా మండల అధ్యక్షుడు మాకూరి మహేష్ (మాదిగ) మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అనేది మాదిగల న్యాయమైన హక్కు అని, దశాబ్దాలుగా కొనసాగుతున్న ఈ పోరాటం సామాజిక సమానత్వం కోసం జరుగుతోందన్నారు. అమరవీరుల త్యాగాల ఫలితంగా ఉద్యమం మరింత బలపడిందని పేర్కొన్నారు. వర్గీకరణ అమలు చేయడం ద్వారా ఎస్సీ వర్గాల్లో వెనుకబడిన మాదిగలకు సముచిత అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ప్రభుత్వాలు ఇక ఆలస్యం చేయకుండా ఎస్సీ వర్గీకరణపై స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న యువత "ఎస్సీ వర్గీకరణ వెంటనే అమలు చేయాలి", "మాదిగలకు సామాజిక న్యాయం కావాలి" అంటూ నినాదాలు చేశారు. అనంతరం అమరవీరుల స్మరించుకుంటూ రెండు నిమిషాల మౌనం పాటించారు.

**మాదిగ సంఘం డిమాండ్లు**

**- ఎస్సీ వర్గీకరణను తక్షణమే అమలు చేయాలి.**

**-వెనుకబడిన వర్గాలకు ప్రత్యేక న్యాయం కల్పించాలి.**

**- మాదిగల సామాజిక, విద్యా, ఉపాధి అవకాశాలు పెంచాలి.**

ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు గుంటి నిశాంత్ (మాదిగ), గ్రామ కమిటీ అధ్యక్షుడు గుంటి సాయన్న (మాదిగ), ఉపాధ్యక్షుడు తెడ్డు శ్రీనివాస్ (మాదిగ), సదానంద్, నడిపి రాజ గంగారం, సాయిరాం, సృజన్ ,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి బంజారాల హోలీ పండుగ సంబరాలు



**ధర్పల్లి :01/మార్చ్ ( ప్రజా జ్యోతి)** బంజారాల ఆరాధ్య దైవమైన శ్రీ సేవాలాల్ మహారాజ్ ఆశీస్సులతో బంజారా లు ఎక్కడ ఉన్న ఏ ప్రాంతంలో ఉన్న జగదాంబ మాత ఆశీస్సులతో సుఖసంపదలు కలిగి ఉంటారని బంజారాల జాతీయ సేవా సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ మోతిలాల్ నాయక్ అన్నారు. జిల్లా స్థాయి బంజారాల హోలీ లెంగా సంబరాల వేడుకలను ప్రారంభించి వేడుకలలో పాల్గొన్నారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ని అన్ని గిరిజన గ్రామాల నుండి బంజారాలు అధిక సంఖ్యలో పాల్గొని హోలీ పండుగ వేడుకల్లో పాల్గొన్నారు . ప్రత్యేక పూజలు భోగ్ బండార్, యజ్ఞం నిర్వహించారు. .శ్రీ సంత సేవాలాల్ మహారాజ్ ఆశీస్సులతో బంజారా జాతి ప్రపంచంలో అందరూ సుఖశాంతులతో ఉండాలని, అన్ని రంగుల కలయికతో ఆనందంగా ఉన్నా ఈ వేసవికాలం ఆరంభంలో ఆకులని రాలిపోయి ఎండిపోయి ఎర్రని మోదుగ పూలు వికసించినట్టు బంజారా జాతి వికసించి ఎక్కడున్నా ఆ ప్రాంతం అష్ట ఐశ్వర్యాలతో సౌభాగ్యంతో కళకళలాడుతుందని అన్నారు. సమాజంలో బంజారా లు తమ వంతు బాధ్యతగా సేవ చేయాలని, ఉన్నత చదువులు ఉన్నత ఉద్యోగాలు చేయాలని కోరారు. బంజారా జాతి వికసించడం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశీస్సులతో శాంతి మార్గాలలో నడిచి సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు.

## అనాథ యువకుడికి గ్రామస్తులే తల్లిదండ్రులు

– పాకాలలో హృదయాన్ని కదిలించిన వివాహ వేడుక



**నిజామాబాద్ రూరల్: మార్చి 1 (ప్రజా జ్యోతి)** నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలంలోని మారుమూల గ్రామమైన పాకాలలో మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచే సంఘటన చోటుచేసుకుంది. చిన్ననాటి నుంచే అనాథగా మారిన ఉల్లెందుల రజనీకాంత్‌కు గ్రామ పెద్దలే తల్లిదండ్రులుగా నిలిచి ఘనంగా వివాహం జరిపించడం హృదయాలను కదిలించింది. గ్రామానికి చెందిన బంకట్లాల్ రాజేష్, చంద్రయ్య, తిరుపతి సురేష్ తదితరులు "మేమున్నాం నీకు" అంటూ రజనీకాంత్‌కు అండగా నిలిచి పెళ్లి ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆదివారం గ్రామంలో జరిగిన ఈ వివాహ వేడుక ఆనందోత్సాహాల మధ్య సాగింది. గ్రామస్తులు కుటుంబ సభ్యుల్లా వ్యవహరించి నవ దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల బంజర సేవా సంఘం అధ్యక్షుడు రూప్ సింగ్ నాయక్ హాజరై నూతన దంపతులకు ఆశీస్సులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, 1998లో ప్రజల కోసం పనిచేస్తూ పీపుల్స్ వార్ పార్టీలో ఉన్న సమయంలో ఉల్లెందుల దేవయ్య ఎన్కౌంటర్లో మరణించారని తెలిపారు. ఆయన మరణానికి మూడు సంవత్సరాలకే భార్య కూడా కన్నుమూయడంతో వారి కుమారుడు రజనీకాంత్ చిన్న వయసులోనే అనాథ అయ్యాడన్నారు. అప్పటి నుండి గ్రామస్తులే అతనికి ఆధారంగా నిలిచి చదువు, జీవనావసరాల్లో సహకరించారని పేర్కొన్నారు. ఎన్నో కష్టాలను దాటుకుని ఈ రోజు ఒక ఇంటివాడిగా మారడం గ్రామానికి గర్వకారణమని అన్నారు. రజనీకాంత్ వివాహం జరిపించడం ద్వారా పాకాల గ్రామం సామూహిక బాధ్యతను చాటిచెప్పిందని అభినందించారు. ఈ సందర్భంలో గ్రామ పెద్దలు మాట్లాడుతూ, "గ్రామం అంటే ఒక కుటుంబం. కష్టాల్లో ఉన్నవారికి అండగా నిలబడటం మన బాధ్యత" అని తెలిపారు. గ్రామస్తుల ఐక్యతతో జరిగిన ఈ వివాహ వేడుక పాకాలలో సంతోష వాతావరణాన్ని నెలకొల్పింది. మానవత్వం ఇంకా సజీవంగానే ఉందని చాటి చెప్పిన ఈ ఘటనకు స్థానికులు ప్రశంసలు కురిపిస్తున్నారు.

## చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు

– హోలీ సందర్భంగా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఆదేశాలు



**నిజామాబాద్ రూరల్: మార్చి, 1 (ప్రజా జ్యోతి)** హోలీ పండుగ సందర్భంగా శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య హెచ్చరించారు. నిజామాబాద్ కమిషనరేట్ పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ల ప్రజలకు పోలీస్ అధికారులు కీలక సూచనలు జారీ చేశారు. పోలీస్ నివేదికల ప్రకారం, కొంతమంది వ్యక్తులు హోలీ పేరుతో రహదారులు మరియు బహిరంగ ప్రదేశాలలో ఇతరులకు ఇష్టపడని విధంగా రంగులు లేదా రంగు నీటిని చల్లడం, వాహనాలపై రంగులు పూయడం వంటి చర్యలకు పాల్పడుతున్నట్లు సమాచారం అందింది. ఇలాంటి చర్యలు ప్రజలకు అసౌకర్యం కలిగించడమే కాకుండా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అవకాశముందని అధికారులు తెలిపారు.

**పోలీసుల కీలక ఆదేశాలు ఇవీ:**

వీధులు మరియు బహిరంగ ప్రదేశాలలో గుంపులుగా ద్విచక్ర వాహనాలు లేదా ఇతర వాహనాలతో తిరగడం నిషేధం. ఇష్టపడని వ్యక్తులు, ప్రదేశాలు లేదా వాహనాలపై బలవంతంగా రంగులు లేదా రంగు నీటిని చల్లడం పూర్తిగా నిషేధం. ఈ నేపథ్యంలో, పి. సాయి చైతన్య, నిజామాబాద్ పోలీస్ కమిషనర్, నిజామాబాద్ (మెట్రోపాలిటన్ ఏరియా) పోలీస్ చట్టం సెక్షన్ 22(1) లోని క్లాజ్ (డి) ప్రకారం ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఆదేశాలను ఉల్లంఘించిన వారిపై అదే చట్టంలోని సెక్షన్ 76 కింద చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అదనంగా, ఈ ఉత్తర్వులను అతిక్రమించినవారిపై సెక్షన్ 223 బీఎన్ఎస్ మరియు ఇతర వర్తించే చట్టపరమైన నిబంధనల ప్రకారం కూడా కేసులు నమోదు చేసి శిక్షలు విధించబడతాయని హెచ్చరించారు. ఈ ఆదేశాలు మార్చి 2, 2026 సాయంత్రం 6 గంటల నుండి మార్చి 5, 2026 ఉదయం 6 గంటల వరకు అమల్లో ఉంటాయి. కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల స్టేషన్ హౌస్ ఆఫీసర్లకు కట్టుదిట్టమైన అమలు చర్యలు తీసుకోవాలని సూచనలు జారీ చేసినట్లు అధికారులు తెలిపారు. పండుగను ఆనందంగా, పరస్పర గౌరవంతో జరుపుకోవాలని, ఎలాంటి అసౌకర్యం కలిగించే చర్యలకు పాల్పడకూడదని పోలీస్ శాఖ ప్రజలకు విజ్ఞప్తి చేసింది.

## సహజ రంగులతో హోలీ జరుపుకుందాం

– ఆరోగ్యమే మహాభాగ్యం

**నిజామాబాద్ రూరల్: మార్చి, 1 (ప్రజా జ్యోతి)** రంగుల పండుగగా ప్రసిద్ధిగాంచిన హోలీ భారతీయ సంస్కృతిలో ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. చెడు మీద మంచి విజయం సాధించిన రోజుగా భావిస్తూ ప్రజలు ఆనందోత్సాహాల మధ్య ఈ పండుగను జరుపుకుంటారు. కుటుంబ సభ్యులు, స్నేహితులు ఒకరికి ఒకరు రంగులు పూసుకుని స్నేహభావాన్ని పంచుకుంటారు. పురాణాల ప్రకారం భక్త ప్రహ్లాదుని రక్షణ, హోలిక దహనం వంటి సంఘటనలకు గుర్తుగా హోలీ పండుగను నిర్వహిస్తారు. ఈ పండుగ మనసులోని ద్వేషాలు, విభేదాలను దహనం చేసి ప్రేమ, ఐక్యతను పెంపొందించాలనే సందేశాన్ని ఇస్తుంది. అయితే ఇటీవలి కాలంలో రసాయనిక పదార్థాలతో తయారైన కృత్రిమ రంగులు విస్తృతంగా వినియోగంలోకి వచ్చాయి. ఇవి చర్మానికి, కళ్లకు, జుట్టుకు హానికరం కావడంతో పాటు అలర్జీలు, చర్మవ్యాధులు, శ్వాసకోశ సమస్యలు కలిగించే ప్రమాదం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు ఈ రసాయనిక రంగుల వల్ల ఎక్కువగా ఇబ్బందులు పడే అవకాశం ఉంది. అందుకే హోలీ పండుగను ఆరోగ్యకరంగా జరుపుకోవాలంటే సహజ సిద్ధమైన రంగులను ఉపయోగించాలి. పసుపు, కుంకుమ, బీట్‌రూట్ రసం, గులాబీ రేకులు, మెంతి, పూల పొడులు వంటి సహజ పదార్థాలతో తయారైన రంగులు శరీరానికి హాని కలిగించవు. ఇంట్లోనే సులభంగా ఈ సహజ రంగులను తయారు చేసుకోవచ్చు. పండుగ ఉత్సాహం పేరుతో ఇతరులకు ఇబ్బంది కలిగించకుండా, వారి అనుమతితోనే రంగులు పూయడం మంచిది. నీటిని వృథా చేయకుండా, పర్యావరణాన్ని కాపాడే విధంగా పండుగను నిర్వహించడం ప్రతి ఒక్కరి బాధ్యత. హోలీ పండుగ ఆనందం, ఐక్యత, స్నేహానికి ప్రతీక. రసాయనిక రంగులను దూరంగా ఉంచి సహజ రంగులతో హోలీ జరుపుకుంటే ఆరోగ్యం కాపాడుకోవడమే కాకుండా పర్యావరణాన్నీ సంరక్షించినవారమవుతాం. "సహజ రంగులతో సంతోషంగా హోలీ జరుపుకుందాం... ఆరోగ్యంగా ఉండండి" అని వైద్య నిపుణులు, సామాజిక కార్యకర్తలు సూచిస్తున్నారు.

## వాహనం ఢీకొని ఒకరు మృతి



**ఇందల్వాయి,( ప్రజా జ్యోతి న్యూస్) మార్చ్. 1** ఇందల్వాయి మండల పరిధిలోని దేవి తండా గ్రామ శివారులో ఎన్‌హెచ్–44 జాతీయ రహదారిపై చంద్రయాన్‌పల్లి గ్రామానికి చెందిన చెవుల చిన్నయ్య (50) వ్యవసాయ పొలానికి నడుచుకుంటూ వెళ్తుండగా వెనుక నుండి వచ్చిన గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో తీవ్ర గాయాలు కావడంతో క్షతగాత్రున్ని నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై జి సందీప్ తెలిపారు.సి. మృతుని భార్య సాయమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని ఎస్.ఐ జి సందీప్ తెలిపారు.

## 25 వసంతాల వేడుకలు

**- మాందాపూర్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం**
**- చదువులమ్మ ఒడిలో ఒదిగిన ఆనాటి రోజులను గుర్తు చేసుకుంటూ**
**- బిజీ లైఫ్ లో స్నేహితుల కోసం ఒక రోజు**
**- అన్నీ మరిచి మళ్ళీ పిల్లలుగా మారిన నాటి విద్యార్థులు**




**కామారెడ్డి (అర్ సి) మార్చ్ 1 భిక్కనూరు (ప్రజా జ్యోతి)** భిక్కనూరు మండలం జంగంపల్లి గ్రామంలో గల ఇంద్రప్రస్థా వెంచర్ 25 వసంతాల అపూర్వ కలయికకు వేదికగా మారింది. బిబిపేట్ మండల్ మాందాపూర్ 2000–2001 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు 25 వసంతాలు పూర్తయిన సందర్భంగా ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ వేడుక తో మళ్ళీ వారు విద్యార్థులుగా మారి అల్లరి చేసి ఆడి పాడారు. ఆనాటి అల్లరి పనులను గుర్తు చేసుకుంటూ, గురువుల విద్యా బోధనలను తలుచుకొని భావోద్వేగానికి లోనయ్యారు. ప్రస్తుతం ఉన్న ఉరుకుల పరుగుల జీవితంలో వారు ఎదుర్కొంటున్న సవాలను, ప్రతి సవాలను గురించి స్నేహితులతో పంచుకుంటూ, ఎంత పని ఒత్తిడిలో ఉన్న స్నేహితులతో గడపడం అనేది ఒక మధుర జ్ఞాపకం అని వారి వారి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అంకన్న గారి గంగాధర్ గౌడ్, సుధాకర్ రెడ్డి, గజ్వేల్ విజయ్ కుమార్, సంతోష్ కుమార్, ఉదయ్ భాస్కర్, సంతోష్ కుమార్, స్రవంతి, రజిత, గంగమణి, ధనలక్ష్మి, చిన్న ధనలక్ష్మి పాల్గొన్నారు.

వేల్పుగొండ గ్రామంలో ప్రమాదం

## ఆస్పత్రిలోనే ఎఫ్ఐఆర్ నమోదు



**కామారెడ్డి ప్రతినిధి మార్చి 01. (ప్రజాజ్యోతి)** పాల్వంచ మండలం శనివారం వేల్పుగొండ గ్రామానికి చెందిన మొగుళ్ళ చిన్న బాలరాజు (58) తన టీవీఎస్ ఎక్సెల్ వాహనంపై బయలుదేరిన సమయంలో, సమీపంలో నిర్లక్ష్యంగా తాళం చెవి ఉంచి నిలిపిన ట్రాక్టర్‌ను ఒక చిన్న బాలుడు స్టార్ట్ చేయడంతో ట్రాక్టర్ వెనుకకు కదిలి ఆయనపైకి వెళ్లింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన చిన్న బాలరాజు కామారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మధ్యాహ్నం 2:30 గంటలకు మృతి చెందారు. సమాచారం అందుకున్న మాచారెడ్డి ఎస్సై ఆస్పత్రికి చేరుకుని, మృతుని భార్య నుండి ఫిర్యాదు స్వీకరించి, అక్కడికక్కడే కేసు నమోదు చేసి, ఎఫ్ఐఆర్ కాపీని బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ప్రజలకు అండగా నిలుస్తున్న పోలీస్ శాఖబాధలో ఉన్న సమయంలో పోలీస్ స్టేషన్‌కు వెళ్లడం చాలా మందికి కష్టసాధ్యం అవుతుంది. అలాంటి సందర్భాల్లో పోలీసులు స్వయంగా బాధితుల వద్దకు వెళ్లి ఫిర్యాదు స్వీకరించడం, అక్కడికక్కడే కేసు నమోదు చేయడం వల్ల బాధితులకు తక్షణ న్యాయం ప్రారంభమైన భావన కలుగుతోంది. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు మరియు అసహాయ స్థితిలో ఉన్నవారికి ఈ విధానం ఎంతో ఉపయోగకరంగా మారింది. జిల్లా ఎస్పీ ఆదేశాలతో అమలవుతున్న ఈ విధానం ప్రజలలో పోలీసులపై విశ్వాసాన్ని మరింత బలోపేతం చేస్తోంది."బాధితుడు ఎక్కడ ఉన్నా... పోలీస్ సహాయం అక్కడికే చేరాలి" అనే లక్ష్యంతో కామారెడ్డి జిల్లా పోలీసులు ప్రజల సేవలో నిబద్ధతతో పనిచేస్తున్నారు.

# సమీకృత కలెక్టరేట్‌లో యథావిధిగా ప్రజావాణి

– జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్



మెదక్ (ప్రజాజ్యోతి ) మార్చి 02 తేదీ సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో యథావిధిగా ప్రజావాణి కొనసాగుతుందని ప్రజల సద్వినియోగం చేసుకోవాలని మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజావాణిపై కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార దిశగా ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు జిల్లా అధికారులందరూ సమయపాలనతో తప్పనిసరిగా ప్రజావాణికి హాజరుకావాలని ఈ సందర్భంగా కలెక్టర్ వెల్లడించారు.

## ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవం ప్రిన్సిపాల్ రాములు



కల్హే ర్. 1.మార్చ్ . ప్రజా జ్యోతి సంగారెడ్డి జిల్లాలోని నారంకి నియోజకవర్గంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ మరియు జూనియర్ కాలేజీ (బాయ్స్--1) నారాయణఖేడ్ లో జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని ప్రిన్సిపాల్ రాములు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అనేక వినూత్న నమూనాలను రూపొందించి ప్రదర్శించారు. పర్యావరణ పరిరక్షణ, సాంకేతిక అభివృద్ధి, శక్తి సంరక్షణ వంటి అంశాలపై రూపొందించిన నమూనాలను అందరినీ ఆకట్టుకున్నాయి. ఉత్తమ నమూనాలు తయారు చేసిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేసి అభినందించారు. పాఠశాల విజ్ఞనశాస్త్రం ఉపాధ్యాయులు రమేష్ రెడ్డి మరియు అస్రా సుల్తానాలను శాలువాలు, మెమెంటోలతో సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రాములు మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి సి.వి రామన్ లాంటి శాస్త్రవేత్తగా ఎదిగి దేశానికి కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు. విజ్ఞానం ద్వారా సమాజ అభివృద్ధికి తోడ్పడాలని, ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కోఆర్డినేటర్ సంజీవ్ నాయక్, స్కూల్ కోఆర్డినేటర్ మొహమ్మద్ జాకిర్, పీ.ఈ.టి అజీజ్, పీడీ సంతోష్. ఉపాధ్యాయులు నవనీత, బుజమ్మ, సుధీర్, రవీందర్ మరియు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పాఠశాల ప్రహరి గోడ నిర్మాణ పనులు ప్రారంభం

– శశికళ తుకారాం కృష్ణపూర్



కల్హే ర్. 1.మార్చ్. ప్రజా జ్యోతి. సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ మండల లోని కృష్ణాపూర్ గ్రామం మెట్టుకుంట తండాలో ఈరోజు కాంపౌండ్ ప్రహరి గోడ నిర్మాణం పనులను. నారాయణఖేడ్ శాసనసభ్యులు పట్లోళ్ల సంజీవరెడ్డి గారి సహకారంతో భూమి యొక్క భూపూజ. కార్యక్రమంలో కల్హే ర్ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు, గ్రామ నాయకులు, వార్డ్ మెంబర్లు తదితరులు ప్రజలు. పాల్గొన్నారు

## జ్ఞానానికి దిక్సూచి శంకరాచార్యులు



–
వైరాగ్య శిఖామణి అవధూత
– ఈనెల 5న విగ్రహావిష్కరణ
– హాజరుకానున్న మంత్రి

జహీరాబాద్, మార్చ్ 01(ప్రజా జ్యోతి న్యూస్) నియోజకవర్గ ఝరాా సంఘం మండలంలో ఆదివారం సనాతన ధర్మ పరిరక్షణలో విశిష్ట స్థానం జగద్గురు ఆది ఆదిశంకరాచార్యులని భారతీయ ఆధ్యాత్మిక లోకంలో చిరస్థాయిగా నిలిచారని సంగారెడ్డి జిల్లా బర్దిపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమం పీఠాధిపతి వైరాగ్య శిఖామణి అవధూతగిరి మహారాజ్ తెలిపారు. అద్భుతమైన జ్ఞానం, తత్వచింతనతో అద్వైత వేదాంతాన్ని ప్రపంచానికి పరిచయం చేసి, "బ్రహ్మం ఒక్కటే సత్యం" అనే సిద్ధాంతాన్ని బోధించారని పేర్కొన్నారు. ఆశ్రమ ఆవరణం లో ఈ నెల 5న జరిగే దత్తగిరి మహారాజ్ అమర తిథి సందర్భంగా ఆది శంకరాచార్యుల విగ్రహావిష్కరణకు సంబంధించి గోడపత్రికను ఆవిష్కరించారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో దత్తగిరి చారిటబుల్ ట్రస్ట్ తరఫున ఆదిశంకరా చార్యులకు సంబంధించిన 108 విగ్రహాలను ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. విగ్రహావిష్కరణ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహా హాజరుకానున్నారని వెల్లడించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని అన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజు, నాయకులు నీలా వెంకటేశం, నాగన్న పాటిల్, అంజన్న వైదిక పాఠశాల విద్యార్థులు, భక్తులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ బాధితుడికి ఆర్థికసాయం



సిద్దిపేట,మార్చ్ 01(ప్రజాజ్యోతి):- సిద్దిపేట పట్టణం 41వ వార్డుకు చెందిన అంబటి సురేష్ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న విషయం తెలుసుకున్న బి. రమేష్ ఫౌండేషన్ సభ్యులు చేయుతనందించారు. తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాన్ని పరామర్శించి, తక్షణ సహాయంగా ఐదు వేల రూపాయల నగదు అందజేశారు. అంబటి సురేష్‌కు ముగ్గురు ఆడపిల్లలు ఉండగా, కుటుంబ పరిస్థితి అత్యంత దయనీయంగా ఉందని తెలుసుకున్న ఫౌండేషన్ ప్రతినిధులు బాసంగారి వెంకట్ వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. రోగి పరిస్థితిని మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు దృష్టికి తీసుకు వెళ్తానని, అలాగే ఇతర స్వచ్ఛంద సంస్థల సహకారంతో వైద్యానికి అవసరమైన ఖర్చులను సమకూర్చేందుకు కృషి చేస్తామని వారికి ధైర్యాన్ని కలిగించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ, గతంలో కూడా పలు సామాజిక కార్యక్రమాలు నిర్వహించామని, సమాజంలో ఇలాంటి బాధితులకు ప్రతి ఒక్కరూ తమవంతు సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెమ్మసారం సంతోష్,భోగి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# దేశంలోని యువతలో మానసిక అనారోగ్యం





అల్ట్రా ప్రాసెస్డ్ ఫుడ్స్‌తో దెబ్బ ?
– మేధోపరమైన పనితీరు సైతం తగ్గుతోంది
– అంతర్జాతీయ అధ్యయనంలో వెల్లడి

కల్హే ర్. 1.మార్చి. ప్రజా.జ్యోతి. ఇలా చెప్పుకుంటూ పోతే ఈ అల్ట్రా ప్రాసెస్డ్ ఫుడ్ జాబితా పెద్దగానే ఉంటుంది. యువతలో ఉత్పాదకత, భావోద్వేగ స్థిరత్వం తగ్గడానికి వీటి వినియోగం ప్రధాన కారణమని ఒక అధ్యయనంలో తేలింది. పని చేసే జనాభా ఎక్కువగా ఉన్న భారత్ వంటి దేశాలకు ఇది ఆందోళన కలిగించే విషయం. గ్లోబల్ మైండ్ ప్రాజెక్ట్ కింద వాషింగ్టన్ కేంద్రంగా పనిచేసే సేపియన్ ల్యాబ్స్ విడుదల చేసిన గ్లోబల్ మైండ్ హెల్త్ 2025 నివేదిక ప్రకారం.. అల్ట్రా ప్రాసెస్డ్ ఫుడ్స్ ప్రభావం కేవలం ఊబకాయం, మధుమేహం, గుండె జబ్బులకే పరిమితం కాలేదు. మానసిక, మేధోపరమైన పనితీరు తగ్గడానికి కూడా కారణమవుతున్నాయని కొత్త ఆధారాలు వెల్లడిస్తున్నాయి. ముఖ్యంగా 18–34 ఏళ్ల వయస్సు వారిలో ఈ ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది.

**యువతపైనే ప్రభావం..**

ప్రపంచవ్యాప్తంగా ఇంటర్నెట్ వినియోగిస్తున్న 18–34 ఏళ్ల మధ్య వయస్సు గల యువతలో 41% మంది వైద్యపరంగా నిర్ధారించదగిన తీవ్రమైన మానసిక ఆరోగ్య సవాళ్లను ఎదుర్కొంటున్నారు. 55 ఏళ్లు పైబడిన వారితో పోలిస్తే రోజువారీ జీవితంలో ఉత్పాదకతతో పనిచేయడంలో తీవ్ర ఆటంకాలు ఎదురయ్యాయని నివేదించిన యువత దాదాపు నాలుగు రెట్లు ఎక్కువగా ఉంది. 2024–25 మధ్య 85 దేశాల్లో నిర్వహించిన ఈ అధ్యయనం ప్రజల అల్ట్రా ప్రాసెస్డ్ ఫుడ్ వినియోగ తీరుతెన్నులను పరిశీలించింది. 18–34 ఏళ్ల వయస్సు గలవారు 2,18,190 మంది, 55 ఏళ్లు పైబడిన వారు 250000 మంది ఇందులో పాల్గొన్నారు. ప్రతికూలత పెంచుతోంది.. యువతలో ఎదురవుతున్న మొత్తం మానసిక అనారోగ్య సమస్యల్లో 15–20% వరకు కేవలం అల్ట్రా ప్రాసెస్డ్ ఫుడ్స్‌ను తరచుగా తీసుకోవడం వల్లేనని అధ్యయనం అంచనా వేస్తోంది. ఈ ఆహారాన్ని ఎక్కువగా తీసుకోవడం వల్ల ప్రధానంగా కుంగుబాటు లక్షణాలతోపాటు, భావోద్వేగ, మేధోపరమైన నియంత్రణ కోల్పోయే సమస్యలు తలెత్తుతున్నాయని గుర్తించారు. వీటి వినియోగాన్ని తగ్గించి ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను పాటించడం వల్ల మెరుగైన మానసిక ఆరోగ్య ఫలితాలు కనిపిస్తున్నట్లు తేలింది. ప్రాసెస్ చేసిన ఆహారంలో వాడే రసాయన మిశ్రమాల సంఖ్య, క్లిష్టత దశాబ్ద కాలంలో గణనీయంగా పెరిగాయని, ఇది మన శరీరంపై చూపే ప్రతికూల ప్రభావాన్ని మరింత పెంచుతోందని పరిశోధకులు పేర్కొంటున్నారు.

**అల్ట్రా ప్రాసెస్డ్ ఫుడ్స్ అంటే..**

తయారీ కేంద్రాల్లో పెద్ద ఎత్తున ఉత్పత్తి అయిన ఆహార పదార్థాలు. వీటిలో కొవ్వు, చక్కెర, ఉప్పు పరిమాణాలు చాలా ఎక్కువగా ఉంటాయి. సహజ ఆహార పోషకాలు చాలా తక్కువ. ఇవి సాధారణంగా ఐదు లేదా అంతకంటే ఎక్కువ పదార్థాల మిశ్రమంతో తయారవుతాయి. వీటిలో ఆహారాన్ని ఎక్కువ కాలం మన్నికగా ఉంచే ప్రిజర్వేటివ్స్; నూనె; నీటిని చిక్కటి, సమాన మిశ్రమంగా ఉంచే ఎమల్సిఫైయర్స్; తీపిని ఇచ్చే స్వీటెనర్స్; కృత్రిమ రంగులు, రుచులు ఉంటాయి.

# పండిత తేజం "విశ్వ"నాథం

– శివ్వంపేట శాస్త్రుల పట్ల శృంగేరి జగద్గురువుల వాత్సల్యం – అరుదైన ఆధ్యాత్మిక అనుబంధం








శివ్వంపేట ప్రజాజ్యోతి ఫిబ్రవరి 01: తెలంగాణ ప్రాంతంలోని చిన్న గ్రామమైన శివ్వంపేట,వేదశాస్త్ర పాండిత్యానికి కేంద్రబిందువుగా నిలిచిన గ్రామంగా విశిష్ట స్థానం సంపాదించింది. ఈ ప్రాంతానికే ఖ్యాతి తెచ్చిన మహనీయుడు బ్రహ్మశ్రీ శాస్త్రుల విశ్వనాథ శర్మ (విశ్వనాథ శాస్త్రి). వేద,శాస్త్ర,సాహిత్య,వ్యాకరణ,మీమాంస,ఆయుర్వేద రంగాలలో అపార పాండిత్యం సంపాదించి శృంగేరి శారదా పీఠం జగద్గురువుల అనుగ్రహానికి పాత్రులయ్యారు. విశ్వనాథ శాస్త్రి పట్ల అభినవ విద్యాతీర్థ మహాస్వామి వారికి, అలాగే ప్రస్తుత పీఠాధిపతి భారతీతీర్థ మహాస్వామి వారికి విశేష వాత్సల్యం ఉండేది. తెలుగునాట మహాపండితుడిగా కీర్తి గడించిన ఆయనకు హైదరాబాద్‌లో గజారోహణ సత్కారం లభించడం ఆయన పాండిత్యానికి నిదర్శనం. శృంగేరి జగద్గురువులపై అపార గురుభక్తి కలిగిన శాస్త్రిగ,వారి ఆశీస్సులతో సుమారు 50 ఏళ్ల క్రితమే శివ్వంపేటలో వేదవిద్యా పీఠాన్ని స్థాపించారు.

**జగద్గురువుల శివ్వంపేట పర్యటనలు**

1961లో అభినవ విద్యాతీర్థ మహాస్వామి వారు శివ్వంపేట గ్రామానికి విచ్చేసి మూడు రోజులపాటు కార్యక్రమాలు నిర్వహించారు. తమ గురువైన చంద్రశేఖర భారతీ మహాస్వామి వారి ఆరాధనను అక్కడే నిర్వహించడం మెదక్ జిల్లా వాసుల పుణ్యఫలంగా నిలిచింది. 1985లో భారతీతీర్థ మహాస్వామి వారు కూడా శివ్వంపేటకు విచ్చేసి వేదవిద్యాపీఠ భవనానికి శిలాన్యాసం చేశారు.

**తెలంగాణలో వేదవిద్యా పునరుద్ధరణ**

నైజాం కాలంలో తెలంగాణ ప్రజల సామర్థ్యంపై వచ్చిన విమర్శలు శాస్త్రిని కలిచివేశాయి. ముఖ్యంగా వేదశాస్త్రాలలో తెలంగాణ వారికి పరిజ్ఞానం లేదనే విమర్శలకు సమాధానంగా 1970 ప్రాంతంలో పురోహిత,బ్రాహ్మణ వేదవిద్యాపీఠాన్ని ప్రారంభించారు. 22 సంవత్సరాలపాటు నిరంతరంగా నడిపి అనేకమందిని వేదపండితులుగా తీర్చిదిద్దారు. అదేవిధంగా శ్రీ శంకరాద్వైత సంస్కృత పాఠశాలను స్థాపించి సనాతన ధర్మ ప్రచారానికి కృషి చేశారు. 1985లో నల్లకుంట శంకరమఠంలో జరిగిన గణపతి వాక్యార్థ మహాసభల్లో విశ్వనాథ శాస్త్రి కుమారులు పాల్గొని ఆనందమయాధికరణంపై వాక్యార్థం చేయగా జగద్గురువులు సంతోషించి శివ్వంపేటకు విచ్చేయాలని ప్రకటించారు. మూడు రోజుల విజయయాత్రలో భాగంగా భారతీతీర్థ మహాస్వామి వారు వేదవిద్యాపీఠ భవనానికి శిలాన్యాసం చేయడం గ్రామ చరిత్రలో విశేష ఘట్టంగా నిలిచింది.

**నిరంతర ధార్మిక బంధం**

గత 65 ఏళ్లుగా మెదక్ జిల్లా శృంగేరి పీఠం మధ్య ఆధ్యాత్మిక అనుబంధం కొనసాగుతోంది. ప్రస్తుతం జగద్గురు విధుశేఖర భారతి మహాస్వామి తెలంగాణ ప్రాంతంలో విజయయాత్ర కొనసాగిస్తున్న వేళ,శివ్వంపేట గ్రామానికి శృంగేరితో ఉన్న ఆత్మీయ బంధం మరోసారి గుర్తుకువస్తోంది. శివ్వంపేట గ్రామం,తన ఆధ్యాత్మిక వారసత్వంతో తెలంగాణలో విశిష్ట స్థానాన్ని సంపాదించుకుంది. శాస్త్రుల విశ్వనాథ శాస్త్రి గురుభక్తి,జగద్గురువుల వాత్సల్యం -- ఈ రెండూ ఈ అనుబంధానికి చిరస్మరణీయ చిహ్నాలుగా నిలిచాయి.

# బీవీఆర్ఐటీలో ముగిసిన బగ్గీల పోటీలు



నర్సాపూర్ (ప్రజాజ్యోతి) నర్సాపూర్‌లోని బి.వి.రాజు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో నాలుగు రోజులుగా జరిగిన 'ఈ–బాజా సే ఇండియా 2026' పోటీలు ఆదివారం ముగిశాయి. ముగింపు వేడుకలకు జిల్లా అదనపు ఎస్పీ సి.ఎస్. మహేందర్ ముఖ్య అతిథిగా హాజరై, జెండా ఊపి రేసింగ్‌ను ప్రారంభించారు. విద్యార్థులు క్రీడాస్ఫూర్తితో రాణించాలని ఆయన ఆకాంక్షించారు.

**పూణే విద్యార్థుల హవా**

దేశవ్యాప్తంగా 11 రాష్ట్రాల నుంచి 1500 మంది విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీల్లో మొత్తం 51 బగ్గీలు రిజిస్టర్ కాగా, 32 బగ్గీలు తుది రేసులో తలపడ్డాయి. ఉత్కంఠభరితంగా సాగిన ఈ పోటీల్లో పూణేకు చెందిన ఎంఐటీ వరల్డ్ పీస్ యూనివర్సిటీ ప్రథమ బహుమతి 1.50 లక్షలు కైవసం చేసుకోగా.. కర్ణాటకకు చెందిన కేఎల్ఈ వర్సిటీ ద్వితీయ స్థానంలో 1లక్ష, కొల్హాపూర్‌కు చెందిన డీవై పాటిల్ కాలేజీ 75000 తృతీయ బహుమతులు సాధించాయి.

**మహిళా జట్టు ప్రతిభ**

భీమవరంలోని శ్రీ విష్ణు మహిళా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినులు వాహన తయారీ, స్టెబిలిటీ విభాగాల్లో సత్తా చాటి మూడు అవార్డులను గెలుచుకున్నారు. బీవీఆర్ఐటీకి చెందిన డాక్టర్ ముత్తు లాగు 'ద్రోణాచార్య' అవార్డుకు ఎంపికయ్యారు. అంతరం శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ ఆదిత్య విస్సం, జాయింట్ సెక్రటరీ సాయి సుమంత్ మాట్లాడుతూ.. దక్షిణ భారతదేశంలో వరుసగా మూడేళ్లుగా ఈ పోటీలు నిర్వహించిన ఘనత తమకే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో ఒలెక్ట్రా ఎం.డి మహేష్ బాబు, ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్ దూబే, సే ఇండియా ప్రతినిధులు పాల్గొన్నారు.



## మున్సిపల్ చైర్ పర్సన్ దంపతులకు ఘన సన్మానం

శుభాకాంక్షలు చెప్పిన కురుమ సంఘం ప్రతినిధులు





**తాండూరు మార్చ్ 1 ప్రజా జ్యోతి :** తాండూర్ పురపాలక సంఘం చైర్ పర్సన్ గా బాధ్యతలు చేపట్టిన పట్లోళ్ళ నీరజ బాల్ రెడ్డి దంపతులకు తాండూరు నియోజకవర్గ కురుమ సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం లభించింది. తాండూరు పట్టణ శివారులోని బీరప్ప దేవాలయం వద్ద పురపాలక సంఘం చైర్ పర్సన్ దంపతులకు సంఘ ప్రతినిధులు సన్మానించి శుభాకాంక్షలు చెప్పారు. బడుగు బలహీన వర్గాల కు చెందిన వారు ఉన్నత పదవులు అధిరోహించడం సంతోషంగా ఉందన్నారు. తాండూరు పురపాలక సంఘాన్ని అన్ని విధాల అభి వృద్ధి చేసి ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాండూరు నియోజకవర్గం కుర్వ సంఘం అధ్యక్షుడు నాగారం జగదీష్, కార్యదర్శి పూజారి పాండు, అల్లాపూర్ ఉప సర్పంచ్ కుర్వ శ్రీనివాస్,జిన్గూర్తి నర్సిములు,పట్టణ అధ్యక్షుడు మరాఠ నర్సిములు, చీమల నర్సిములు, సతీష్, కోహిర్ గోపాల కృష్ణ, అంజిలయ్య, కుర్వ గోపాల్, పూజారి మల్లప్ప తదితరులు ఉన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన

– సల్బత్తాపూర్ సర్పంచ్ బాలయ్య





**బంట్వారం మార్చ్ 1 (ప్రజా జ్యోతి) :** ఈషా హాస్పిటల్ ఉచిత మెగా వైద్య శిబిరానికి మంచి స్పందన వచ్చిందని సల్బతాపూర్ సర్పంచ్ బాలయ్య పేర్కొన్నారు, మండల పరిధిలోని సల్బత్తపూర్ గ్రామంలో ఆదివారం ఈషా హాస్పి టల్ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని స్థానిక సర్పంచ్ బాలయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు, డాక్టర్లు గ్రామస్తులకు పరీక్షల నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా సర్పంచ్ బాలయ్య మాట్లాడుతూ,,, ఈషా హాస్పిటల్ వైద్య బృందం ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించడం ఆనందంగా ఉందని అన్నారు, ఈ కార్యక్రమంలో ఈషా హాస్పిటల్ ఎండి భరత్ రెడ్డి, సీఈవో వంశీ, ఈషా హాస్పిటల్ మార్కెటింగ్ మెంబర్స్ అశోక్,రాజు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన నుచ్చు శివానంద యాదవ్

– అనుచరులతో ఘనంగా స్వాగతం

– కాంగ్రెస్ పార్టీలో చేరిన నుచ్చు శివానంద యాదవ్‌కు పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న బండి రమేష్, అనిల్ కుమార్ యాదవ్



**బోయిన్ పల్లి, మార్చి 01 (ప్రజా జ్యోతి) :** కూకట్‌పల్లి నియోజకవర్గం ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్‌లో ఆదివారం నిర్వహించిన సమావేశంలో స్థానిక యువనేత నుచ్చు శివానంద యాదవ్ తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ సమక్షంలో ఆయనకు పార్టీ కండువా కప్పి ఘనంగా ఆహ్వానించారు. శివానంద్ యాదవ్‌తో పాటు పలువురు యువత కూడా కాంగ్రెస్ పార్టీలో చేరడం విశేషం. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ, తెలంగాణలో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరిన నాటి నుంచి రాష్ట్ర రాజకీయాల్లో కాంగ్రెస్ ప్రభంజనం ప్రారంభమైందని పేర్కొన్నారు. ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్‌లో శివానంద్ యాదవ్ చేరికతో పార్టీకి మరింత బలం చేకూరుతుందని, భవిష్యత్తులో డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ విజయపథంలో ముందుకు సాగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, సన్నబియ్యం పంపిణీ, పేదలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వంటి పథకాలు ప్రజలకు చేరుతున్నాయని వివరించారు. విద్య, వైద్యం ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకుంటున్నామని, తెల్ల రేషన్ కార్డు కలిగిన వారికి రూ.10 లక్షల వరకు కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం అందించే పథకం అమల్లో ఉందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో ప్రజల సంక్షేమమే ప్రధాన లక్ష్యమని, ముఖ్యంగా రాహుల్ గాంధీ మార్గదర్శకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని ప్రాధాన్యంగా తీసుకుందని చెప్పారు. గత ప్రభుత్వం కాలంలో రాష్ట్రంపై భారీ అప్పులు మోపబడ్డాయని విమర్శిస్తూ, ప్రస్తుతం ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దుతూ అభివృద్ధి దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ముస్లిం సోదరుల అభివృద్ధికి, మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, రాబోయే ఎన్నికల్లో రెండు డివిజన్లలోనూ కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి దండుగుల యాదగిరి, డివిజన్ అధ్యక్షుడు మల్లికార్జున యాదవ్, మార్కెట్ ఛైర్మన్ ఆనంద్ బాబు, నల్లోల రాజేందర్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# తాండూరులో దర్జాగా కబ్జా!

– వివి హెచ్ ఎస్ స్కూల్ ముసుగులో అక్రమ నిర్మాణం – అప్పట్లో విమర్శించినోళ్ళే అక్రమానికి తోడుగా నిలిచారు

– 111 సర్వేనెంబర్ ప్రభుత్వ భూమే అని చెప్పిన అధికారులు ఎక్కడ !





తాండూరు తహసీల్దార్ తార సింగ్ ఫైల్ ఫోటో



**తాండూరు మార్చ్ 1 ప్రజాజ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణం లోని సర్వే నంబర్ 111కు చెందిన ప్రభుత్వ భూమిని దర్జాగా ఆక్రమించు కొని నిర్మాణా పనులు చేపడుతున్నప్పటికీ అధికారులు ఎందుకు పట్టించు కోవడంలేదనే విమర్శలు ఉన్నాయి. తాండూర్ నడిబొడ్డులో ఉన్న ఈ భూమి ప్రభుత్వానిదే అని సర్వే కూడా నిర్వహించి అప్పట్లో ప్రస్తుత తహసీల్దార్ తార సింగ్, రెవిన్యూ బృందంతో వెళ్లి అక్కడ బోర్డును ఏర్పాటు చేశారు. కొద్ది కాలంలోనే అక్రమార్కులు చొరబడి అధికారులు ఏర్పాటు చేసిన బోర్డును దౌర్జన్యంగా తొలగించి వేశారు. ఇట్టి విషయంపై ఇరువర్గాల వారు కోర్టును కూడ ఆశ్రయించారు. కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూమిని దర్జాగా ఆక్రమించుకుంటే పట్టించుకున్న వారే లేరా అన్నట్లు వ్యవహారం కొనసాగుతుంది. ఓ వైపు పాఠశాల పరిరక్షణ కమిటీ ప్రభుత్వ భూమిని రక్షించాలంటూ పోరాటం చేస్తుంది. ఈ కమిటీని విచ్ఛిన్నం చేయడం కోసం అక్రమార్కులు పాఠశాల పరిరక్షణ కమిటీకి చెందిన కొంతమంది సభ్యులతో జతకట్టి ప్రభుత్వ భూమిని అక్రమార్కులు కబ్జా చేసేందుకు సహకరిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. లోపల భాగంలో పాఠశాల గదుల నిర్మాణం సాఫీగా సాగుతుంది. అదే స్థాయిలో బహిరంగంగా ఉన్న ప్రధాన రోడ్డు భాగంలో అక్రమంగా వ్యాపార సముదాయాలు దర్జాగా నిర్మిస్తున్నారు. ఇంత జరిగినా కూడా ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడంలేదని పాఠశాల విద్యా కమిటీ, పాఠశాల పరిరక్షణ కమిటీ,పూర్వ విద్యార్థులు ప్రశ్నిస్తున్నారు. ఎవరిని విమర్శించాలో ఎవరిని నమ్మాలో కూడా తెలియని విధంగా లోపకారి ఒప్పందాలతో పనులు జరుగుతున్నాయని బహిరంగంగానే చర్చించుకుం టున్నారు. ఎలాంటి పత్రిక ప్రచురణాలు, మీడియాలో రాకుండా ఉండేందుకు అదే వర్గానికి చెందిన ఓ వ్యక్తి కట్టడి చేశాడనే ప్రచారం కొరసవుతుంది . అయినా కూడా ఓ పత్రికలో ఎందుకు ట్రిబుల్ వన్ (111)సర్వే నెంబర్ కు చెందిన భూ వివాదంపై మళ్లీ మళ్లీ తెరపైకి ఎందుకు వస్తుంది అనే చర్చలు లోలోపల జరుగుతున్నాయి. ఆ ఒక్కడిని కూడా అడ్డుకుంటే ఈ వ్యవహారం బయటికి రాదు కదా అని గుసగుసలాడు కుంటూ ఎవరికి వారే ఆలోచనలో పడ్డట్లు కనిపిస్తుంది.

# మాదిగ అమరవీరుల త్యాగాలు మరవలేనివి



- మాదిగ అమరవీరుల పోరాటమే ఎస్సీ వర్గీకరణ ఫలితం
- ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కొడిగంటి మల్లికార్జున్ మాదిగ
- యంఎస్ పి జిల్లా ఉప అధ్యక్షుడు జిన్గూర్తి నర్సింలు మాదిగ

**తాండూరు మార్చ్1 ప్రజా జ్యోతి :** ఎస్సీ వర్గీకరణ కోసం పోరాడి అసువులు బాసిన మాదిగ అమరవీరులకు ఎమ్మార్పీఎస్, యంఎస్ పి ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. ఆదివారం రోజు తాండూరు పట్టణంలో ఏర్పాటు మాదిగ అమరవీరుల సంస్కరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మాదిగ అమరవీరుల చిత్రపటానికి పూల మాలలు వేసి స్మరించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగల హక్కుల సాధనలో భాగంగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ నేతృత్వం జరిగిన పోరాటంలో ఎంతోమంది విలువైన ప్రాణాలను పోగొట్టుకున్నారని గుర్తు చేశారు. గత 30 సంవత్సరాల నిరంతర పోరాట ఫలితమే నేడు సాధించిన వర్గీకరణ అని చెప్పారు. ఈ పోరాటంలో మాదిగ అమరవీరుల పాత్ర చాలా కీలకమైనదని పేర్కొన్నారు. 30 ఏళ్ల పోరాట ఫలితాన్ని ఇక ముందు భావితరాల మాదిగ కుటుంబాలకు ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షుడు బలరామ్ మాదిగ, యం ఎస్ ఎఫ్ జిల్లా కన్వీనర్ శివాజీ మాదిగ, తాండూర్ మండల నాయకులు అనిల్ మాదిగ, జగదీష్ మాదిగ,రవి కుమార్ మాదిగ, యాలాల మండల అధ్యక్షుడు సూర్య ప్రకాష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ ప్రతినిధులు ప్రకాష్, థానీష్, నరేష్,వెంకటేష్ , రాజు, శేఖర్, అనిల్ లు పాల్గొన్నారు

# వికారాబాద్‌లో వీవీఐపీల పర్యటన సందర్భంగా ట్రాఫిక్ మళ్లింపు

– అనంతగిరి కి రానున్న రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి – జిల్లా ఎస్పీ స్నేహమేహ్రా



**వికారాబాద్ ప్రతినిధి, మార్చి1 (ప్రజా జ్యోతి):** వికారాబాద్ పట్టణంలోని అనంతగిరి ప్రాంతాల్లో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తదితర ప్రముఖులు రేపు పర్యటించనున్న నేపథ్యంలో శాంతిభద్రతలు, ట్రాఫిక్ నిర్వహణ దృష్ట్యా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా తెలిపారు. పర్యటన నేపథ్యంలో వికారాబాద్ నుండి తాండూర్‌కు అనంతగిరి గుట్ట మార్గంగా వెళ్లే వాహనాలు, అలాగే తాండూర్ నుండి వికారాబాద్‌కు అనంతగిరి గుట్ట మార్గంగా వచ్చే వాహనాలను మళ్లిస్తున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు. ఈ వాహనాలు బుగ్గ రామలింగేశ్వర స్వామి రోడ్, మెరినాట్స్ మీదుగా జైదుపల్లి వెళ్లే రహదారులను ప్రత్యామ్నాయ మార్గాలుగా వినియోగించాలని సూచించారు. అదేవిధంగా, ఎస్ ఏ పి కాలేజీలో జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షలను దృష్టిలో ఉంచుకుని విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులను తీసుకురావడం, తీసుకెళ్లే వాహనాల కోసం కాలేజ్ ప్రాంగణం బయట ప్రత్యేక పార్కింగ్ సదుపాయం కల్పించామని చెప్పారు. పరీక్షల సమయంలో ట్రాఫిక్ పోలీసుల ద్వారా ప్రత్యేక పర్యవేక్షణ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ప్రజలు ట్రాఫిక్ మళ్లింపులను గమనించి పోలీసు అధికారులకు సహకరించాలని, భద్రతా సూచనలు తప్పనిసరిగా పాటించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ట్రాఫిక్‌కు సంబంధించిన సందేహాలు ఉంటే సమీప పోలీస్ స్టేషన్‌ను లేదా విధుల్లో ఉన్న ట్రాఫిక్ సిబ్బందిని సంప్రదించాలని కోరారు.

# కలెక్టర్ సార్...... జెర మా మండల ఆఫీస్ వైపు చూడండి

– కోటపల్లి మండల ప్రజలు – ఇచ్చిన ఫైల్ ఇవ్వలేవు అని దబాయిస్తున్న అధికారులు

– జిన్నారం జీపీవో రమేష్ పనితీరు సరిగా లేదు – ఫైల్ ఇచ్చింది ఇయ్యాలేది ఏ సీసీ ఫుటేజ్‌లో చూడాలి






**కోటపల్లి మార్చి 01 (ప్రజా జ్యోతి) :** కోటపల్లి మండల తహసిల్దార్ కార్యాలయంలో సామాన్య ప్రజలకు న్యాయం జరగడం లేదు తెల్ల బట్టలు వేసుకుని వచ్చినవారికి రాజకీయ నాయకుల అండదండలు ఉన్నవారికి మాత్రమే ప్రభుత్వ కార్యాలయాల్లో పనులు జరుగుతున్నాయి సామాన్యులు ఇచ్చిన పత్రాలు ఎక్కడో మూలాన పడేస్తున్నారు. జిన్నారం గ్రామానికి చెందిన ఎర్రోళ్ల బొవ్వయ్యను మా తండ్రి చుక్కయ్య నాకు పైరాలసిస్ వచ్చి ఇంటిపాటునే ఉంటున్న మా నాన్నది మరణ ధృవీకరణ పత్రం తీసుకోవడంలో మాకు తెలియక ఆలస్యమైంది దీంతో మరణ ధృవీకరణ పత్రం ఇవ్వాలని మండల కార్యాలానికి మా భార్య అయినా యాదమ్మను పంపించాను యాదమ్మ ఏం చెయ్యాలో తెలియక కోటపల్లి మండల కేంద్రంలో చదువుకున్న ఒక వ్యక్తిని పట్టుకుని డెత్ సర్టిఫికెట్ కు సంబంధించిన పత్రాలన్నీ ఆయనతో పాటు కలిసి మండల తహసిల్దార్ కార్యాలయంలో అప్పజెప్పి వచ్చింది దీనికి సమాధానం అధికారులు పంచనామాకు వస్తాము వెళ్ళండి అని చెప్పారు సరే అని అక్కడి నుండి నా భార్య అయిన యాదమ్మ ఇంటికి తిరిగి వచ్చింది నెల రెండు నెలలు మూడు నెలలు అయినా కూడా ఎవ్వరు కూడా పంచనామాకు రాకపోవడంతో మండల కేంద్రంలోని వ్యక్తికి ఫోన్ చేసి అడగగా అతడు తహసిల్దార్ కార్యాలయానికి వెళ్ళాడు వెళ్లి సార్ ఎర్రోళ్ల చుక్కయ్య అప్లికెంట్ దారుడు బొవ్వయ్య ది డెత్ సర్టిఫికెట్ ఎంత వరకు వచ్చింది అనగా జిపివో రమేష్ అనే అధికారి ఇచ్చిన సమాధానం ఎప్పుడు ఇచ్చారు ఇన్ని రోజులకు వస్తె ఎలా అని ఫైల్ వేతకడం స్టార్ట్ చేసి కొద్దిసేపైనకా మీరు అసలు ఫైల్ ఇవ్వలేరు మీరెవరో నేను చూడడం ఇప్పుడే ఫస్ట్ టైమ్ అని ధబాయించినట్లు మాట్లాడడం మొదలెట్టారు లేదు సార్ ఇచ్చాము అని అంటే మీరు ఏమన్నా చేసుకోండి ఫైల్ నా దగ్గర లేదు మీరు ఇయ్యలేరు అని దబాయిస్తూ మాట్లాడుతున్నారు. జీపీఓ రమేష్ పనితీరుపై మండిపడుతున్న దరఖాస్తుదారునీ బార్య నా పేరు యాదమ్మ మా ఆయనకు కాళ్ళు చేతులు పని చెయ్యవు నేను మహిళను ఇప్పుడు మళ్ళీ ఎక్కడకి వెళ్ళి నోటరీ తీసుకురావాలి మీసేవకు ఎలా తిరగాలి ఇప్పుడు నేనేం చెయ్యాలి మండల ఆఫీస్ అంటే మాలాంటి పెదోళ్ళకు న్యాయం జరగదా ఆఫీస్ లో ఇచ్చిన ఫైల్ ఇవ్వలేరు మిమ్మల్ని నేను చూడలేను ఇప్పుడే చూస్తున్న అని అనడం ఏం చేసుకుంటారో చేసుకోండి అని ధబాయించడం ఆ అధికారికి సరైంది కాదు ఫైల్ ఇచ్చామా....? ఇయ్యాలేమా...? అని తెలియాంటే సీసీ టీవీ లు ఉన్నాయా అందులో చూపించాలా మేము ఏం చెయ్యాలి ఏం చెప్పాలి ఆ అధికారికి ఎవరు సమాధానం చెప్పాలి మాలాంటి సామాన్యుల బతుకులు ఇంతేనా ఎవరు మాకు న్యాయం చేసేదని యాదమ్మ ఆవేదనను వ్యక్తం చేసింది. ఇలాంటి అధికారులపై ఉన్నత అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని ప్రజలు సైతం మాట్లాడుకుంటున్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామివారి కళ్యాణ మహోత్సవం

ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి దంపతుల ప్రత్యేక పూజలు





**పరిగి, మార్చి 01 (ప్రజాజ్యోతి):** పరిగి పట్టణంలోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో కొనసాగుతున్న 39వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడవ రోజు శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామివారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య స్వామివారి కళ్యాణం భక్తి శ్రద్ధలతో ఘనంగా సాగింది. ఈ సందర్భంగా పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి, వారి సతీమణి శ్రీమతి ఉమా రామ్మోహన్ రెడ్డి స్వామివారి కళ్యాణంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అధికారులు ఎమ్మెల్యే దంపతులను శాలువాలతో సన్మానించారు. కళ్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి ఆశీస్సులు పొందారు. బ్రహ్మోత్సవాలు భక్తి భావంతో కొనసాగుతున్నాయి.

## సమాజ సేవ జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ లక్ష్యం

– జక్కిడి రఘువీర్ రెడ్డి



**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి :** మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని ప్రగతి నగర్ కాలనీలో ఉన్న ఆదర్శ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ భవనంలో జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో "కంటి వెలుగు" కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని ట్రస్ట్ చైర్మన్ జక్కిడి రఘువీర్ రెడ్డి ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన కంటి పరీక్షల్లో పాల్గొన్న సుమారు 250 మంది సీనియర్ సిటిజన్సకు మరియు స్థానికులకు నాణ్యమైన కళ్ళ అద్దాలను ఉచితంగా పంపిణీ చేశారు. ప్రజల ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యతనిస్తూ, వారికి మెరుగైన చూపు మరియు సౌకర్య వంతమైన జీవన విధానాన్ని అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ట్రస్ట్ చైర్మన్ జక్కిడి రఘువీర్ రెడ్డి తెలిపారు. సమాజ సేవలో భాగంగా నిరంతరం ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలను నిర్వహిస్తూ ముందుకు సాగుతున్న జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ సేవలను స్థానికులు అభినందించారు. ముఖ్యంగా సీనియర్ సిటిజన్ల కోసం ప్రత్యేకంగా నిర్వహించిన ఈ కార్యక్రమం వారికి ఎంతో ఉపయోగకరంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ఆదర్శ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కృష్ణా రెడ్డి ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ ఇతర కార్యవర్గ సభ్యులు మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వైష్ణవి జనప్రియ మహిళా మండలి, చింతలకుంట వారి ఆధ్వర్యంలో ఈరోజు ఘనంగా "ఉచిత మెగా వైద్య శిబిరం" నిర్వహించారు. ఈ కార్యక్రమం వైష్ణవి జనప్రియ మహిళా మండలి కమ్యూనిటీ హాల్‌లో జరిగింది. ఈ మహత్తర కార్యక్రమానికి వనస్థలిపు రం డివి జన్ మాజీ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. అలాగే శ్రీమతి ఈశ్వరమ్మ యాదవ్, కురెల్ల వేములయ్య గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొని మహిళా సాధికారతపై ప్రసం గించారు. మహిళల ఆరోగ్యం సమాజ అభివృద్ధికి ఎంతో అవసరమని వారు పేర్కొన్నారు. ఈ వైద్య శిబిరం యశోద హాస్పిటల్స్ మరియు అపోలో ఫార్మసి వారి సౌజన్యంతో నిర్వహించబడింది. ప్రముఖ వైద్యులచే క్రింది ఉచిత వైద్య సేవలు అందించారు. జనరల్ ఫిజీషియన్ కన్సల్టేషన్, డెర్మటాలజి కన్సల్టేషన్, ఆర్థోపెడిక్ కన్సల్టేషన్, గైనకాలజి కన్సల్టేషన్, డెంటల్ చెకప్ బ్లడ్ ప్రెజర్ పరీక్షలు బ్లడ్ షుగర్ టెస్టులు ఫాస్టింగ్ టెస్ట్, ర్యాండమ్ టెస్ట్, ఇ.సి.జి. టెస్టింగ్ కంటి పరీక్షలు ఆడియోమెట్రీ వినికిడి పరీక్షలు నిర్వహించి నారు. ఈ కార్యక్రమంలో మహిళా మండలి అధ్యక్షురాలు పి.జ్యోతి సాయిం ఉపాధ్యక్షురాలు కె.రమా ప్రధాన కార్యదర్శి పద్మావతి మరియు మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ 'తుంగూర్' కోసం సర్పంచ్, పాలకవర్గం శ్రమదానం

బీర్ పూర్, మార్చి 01 (ప్రజా జ్యోతి):
గ్రామస్తుల్లో మార్పు రావాలి.. గ్రామం పరిశుభ్రంగా ఉండాలనే లక్ష్యంతో తుంగూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ మరియు పాలకవర్గ సభ్యులు నడుం బిగించారు. ఆదివారం సెలవు దినం అయినప్పటికీ, గ్రామంలోని బతుకమ్మ వాగు వద్ద పేరుకుపోయిన చెత్తను తొలగించి శ్రమదానం





చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ అర్షకోట రాజగోపాల్ రావు మాట్లాడుతూ.. గ్రామం నడిబొడ్డున ఉన్న బతుకమ్మ వాగు వద్ద చెత్త వేయవద్దని గతంలో పలుమార్లు ప్రజలకు అవగాహన కల్పించామని, చాటింపు కూడా వేయించామని తెలిపారు. అయినప్పటికీ కొందరిలో మార్పు రాకపోవడంతో, స్వయంగా తామే రంగంలోకి దిగి ఈ శ్రమదాన కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు.
ప్రజలకు విజ్ఞప్తి:
"స్వచ్ఛ తుంగూర్" లక్ష్యంగా సాగుతున్న ఈ ప్రయాణంలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు. రోడ్లపై, మురుగు కాలువల్లో మరియు వాగుల్లో చెత్త వేసి పరిసరాలను అపరిశుభ్రం చేయవద్దని గ్రామస్తులను కోరారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉంటేనే గ్రామం ఆరోగ్యవంతంగా ఉంటుందని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శీలం లింగన్న, వార్డు సభ్యులు బండారి తిరుపతి, ఇంద్రాల తిరుపతి, దోసరాపు శ్రీనివాస్, ఉయ్యాలా రాజశేఖర్, మగ్రిపెల్లి లాస్య శ్రీనివాస్, మామిడిపెల్లి అనూష రవిచంద్ర, పంచాయతీ సిబ్బంది మరియు గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## రహదారికి అడ్డుగా ఉన్న చెట్ల తొలగింపు

### గ్రామస్తుల హర్షం

కొడిమ్యాల, మార్చి 01 (ప్రజాజ్యోతి):
మండలంలోని దమ్మయపేట గ్రామంలో రహదారికి అడ్డుగా పెరిగి, ప్రమాదకరంగా మారిన చెట్ల కొమ్మలను ఆదివారం సర్పంచ్ పీట్ల



అనూష శేఖర్ ఆధ్వర్యంలో తొలగించారు. గత కొంతకాలంగా ఈ చెట్ల కొమ్మలు రోడ్డుపైకి విస్తరించడంతో వాహనదారులు, బాటసారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.రాత్రి సమయాల్లో ప్రమాదాలు జరిగే అవకాశం ఉండటాన్ని గుర్తించిన సర్పంచ్ వెంటనే స్పందించారు. ఆధునిక కటింగ్ మిషన్ల సహాయంతో రోడ్డుకు అడ్డంగా ఉన్న కొమ్మలను తొలగించి మార్గాన్ని సుగమం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తూ సర్పంచ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## మాదిగ అమరవీరులకు ఘన నివాళి,

ఎండపల్లి,మార్చి 01, (ప్రజాజ్యోతి)
మండలంలోని రాజారాంపల్లి కూడలి వద్ద ఉమ్మడి వెల్గటూర్ మండల ఎంఆర్ పిఎస్ అధ్యక్షులు చెన్న కుమారస్వామి ఆధ్వర్యంలో మాదిగ అమరవీరుల చిత్ర పటాలకు పూల మాల వేసి,కొవ్వొత్తులతో ఘన నివాళి అర్పించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ఎస్సీ వర్గీకరణ



పోరాటంలో అసువులు బాసిన మాదిగ,ఉపకులాల బావి తరాల భవిష్యత్తు కోసం ప్రాణాలు అర్పించిన వారి త్యాగం వెలకట్టలేనిదని,మాదిగ అమరవీరులకు మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జోహార్లు తెలిపారు,ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మోకెనపల్లి సతీష్ సీనియర్ నాయకులు మంతెన లక్ష్మణ్,గజ్జెల రాజేశం,మంతెన శ్రీనివాస్,గ్రామ శాఖ అధ్యక్షులు కనుకుట్ల రఘు ఎమ్మార్పీఎస్ నాయకులు శ్రీనివాస్, లింగంపల్లి జస్వంత్, మంతెన సురేష్,చెన్న సతీష్, మల్లేశం,మంతెన చందు బచ్చల వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక

రాయికల్, మార్చి 01 (ప్రజా జ్యోతి)
రాయికల్ మండలం రామాజీపేటలో మున్నూరుకాపు సంఘ నూతన కార్యవర్గ ఎన్నికలు ఆదివారం ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడ్డాయి. సంఘ సభ్యుల సమక్షంలో జరిగిన ఎన్నికల్లో అధ్యక్షుడిగా బోలిశెట్టి నారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా కోల శంకర్, కార్యదర్శిగా దశమందం లక్ష్మణ్, సహ కార్యదర్శిగా దశమందం వెంకటరెడ్డి ఎన్నికయ్యారు. వీరితో పాటు మరో ఐదుగురు సభ్యులు కార్యవర్గ సభ్యులుగా బాధ్యతలు స్వీకరించారు. నూతన కార్యవర్గాన్ని సభ్యులు అభినందించారు. సంఘ



అభివృద్ధి, సామాజిక సేవా కార్యక్రమాల విస్తరణకు కృషి చేస్తామని నూతన అధ్యక్షుడు బోలిశెట్టి నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు నూతనంగా ఎన్నికైన సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## వెంగళాపూర్ గౌడ సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవం

### అధ్యక్షులుగా గుర్రం మహేష్‌గౌడ్
### ఉప అధ్యక్షులుగా రంగు రవీందర్ గౌడ్

గొల్లపెల్లి మర్చి 1 (ప్రజాజ్యోతి)
మండలం లోని వెంగళాపూర్ గ్రామంలో గౌడ సంఘం సభ్యులు అందరు కలిసి అధ్యక్షుని ఉప అధ్యక్షుని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అందరి సమక్షంలో నిర్వహించిన సమావేశంలో సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అందరి ఆమోదంతో నూతన బాధ్యతలను అప్పగించరు అప్పగించడం పట్ల కార్యవర్గం హర్షం వ్యక్తం చేశారు ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన కార్యవర్గం అధ్యక్షుడు గుర్రం మహేష్ గౌడ్ ఉపాధ్యక్షుడు రంగు రవీందర్ గౌడ్ ప్రధాన కార్యదర్శి జాన చిన్న మల్లేష్ గౌడ్ కార్యవర్గ సభ్యులు రంగు సత్తన్నగౌడ్ రంగు వినోద్ గౌడ్ సింగం మహేష్ గౌడ్ బుర్ర శంకరయ్య గౌడ్ మరియు కుల పెద్దలు ఈ సందర్భంగా ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్షుడు గుర్రం మహేష్ మాట్లాడుతూ నన్ను నమ్మి ఏకగ్రీవంగా ఎన్నుకున్న వెంగళాపూర్ గౌడ సంఘం సభ్యులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు అందరినీ కలుపుకుని రంగు వినోద్ గౌడ్ సింగం మహేష్ గౌడ్ బుర్ర శంకరయ్య గౌడ్ లతో కలిసి సమన్వయంతో



సంఘం అభివృద్ధికి కుల బాంధవుల సంక్షేమానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఉపాధ్యక్షుడు రంగు రవీందర్ గౌడ్ ప్రధాన కార్యదర్శి జాన చిన్న మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ సంఘం బలోపేతానికి కార్యవర్గ సభ్యులైన రంగు సత్తన్న గౌడ్ పని చేస్తామని వివరించారు నూతన కార్యవర్గానికి కుల సభ్యులు గుర్రం మల్లేష్ రంగు జెలందర్ రంగు సెంకరయ్య రంగు బుమన్న రంగు నరేష్ జనపెద్ద మల్లేష్ రంగు మహేష్ గౌడ్ బొంకంటి తిరుపతి శుభాకాంక్షలు తెలిపారు

## రాష్ట్ర స్థాయి సైన్స్ సెమినార్‌లో బీర్ పూర్ హెచ్.ఎం. జూపాక సుదర్శన్‌కు ప్రశంసా పత్రం

బీర్ పూర్, మార్చి 01 (ప్రజా జ్యోతి):
జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లోని (స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేష



నల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్) గోదావరి ఆడిటోరియంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సైన్స్ సెమినార్‌లో బీర్ పూర్ మండలానికి చెందిన ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్ అరుదైన గౌరవం అందుకున్నారు.
పరిశోధన పత్రానికి ప్రశంసలు:
"డెవలపింగ్ సైంటిఫిక్ టెంపర్ అండ్ క్రిటికల్ థింకింగ్" అనే థీమ్ కింద నిర్వహించిన ఈ సెమినార్‌లో రాష్ట్రవ్యాప్తంగా 105 పరిశోధన పత్రాలు సమర్పించగా, కేవలం 32 పత్రాలు మాత్రమే తుది ప్రదర్శనకు ఎంపికయ్యాయి. జగిత్యాల జిల్లా నుంచి పి.ఎం. శ్రీ ఎంపీపీఎస్ బీర్ పూర్ ప్రాథమిక పాఠశాల హెచ్.ఎం. జూపాక సుదర్శన్ సమర్పించిన "శాస్త్రీయ దృక్పథం ద్వారా విద్యార్థులలో నైతిక విలువలను పెంపొందించడం" అనే పరిశోధన పత్రం రాష్ట్ర స్థాయికి ఎంపికై అందరి దృష్టిని ఆకర్షించింది.
డైరెక్టర్ చేతుల మీదుగా పురస్కారం:
ఈ సందర్భంగా ఎస్.సి.ఈ.ఆర్.టి డైరెక్టర్ జి. రమేష్ చేతుల మీదుగా సుదర్శన్ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. అలాగే "డెవలప్మెంట్ సైంటిఫిక్ టెంపర్ అండ్ క్రిటికల్ థింకింగ్ – 2026" మాడ్యూల్‌ను కూడా ఆయనకు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో మ్యాథ్స్ అండ్ సైన్స్ ఇన్చార్జ్ డాక్టర్ ఎ. వాణి, ఈడి మధుసూదన్, జడ్జిమెంట్స్ విజయభాస్కర్ రెడ్డి, శ్యామ రావు తదితరులు పాల్గొన్నారు.
వరుసగా రెండోసారి విజయం:
గత ఏడాది "గుడ్ ఫుడ్ – గుడ్ ఎడ్యుకేషన్" అనే అంశంపై పరిశోధన పత్రాన్ని ప్రదర్శించిన సుదర్శన్, ఇప్పుడు రెండోసారి కూడా రాష్ట్ర స్థాయికి ఎంపికవ్వడం విశేషం. ఆయన సాధించిన ఈ విజయం పట్ల బీర్ పూర్ గ్రామస్తులు, ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## మున్సిపల్ వైస్ చైర్మన్ జావిద్ ని సన్మానించిన ఆటో డ్రైవర్లు

జమ్మికుంట, మార్చి 1( ప్రజాజ్యోతి):
జమ్మికుంట మున్సిపల్ వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ (జావిద్)ను ఆదివారం కొత్తపల్లి–మడిపల్లి చౌరస్తా ఆటో యూనియన్ సభ్యులు ఆయన నివాసంలో కలిసి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వైస్ చైర్మన్ జావిద్ మాట్లాడుతూ, మహిళలకు ఉచిత బస్సు పథకం అమలులోకి వచ్చిన తర్వాత ఆటో డ్రైవర్ల ఆదాయం తీవ్రంగా తగ్గిందని పేర్కొన్నారు. ఇప్పటికే కష్టకాలంలో ఉన్న ఆటో డ్రైవర్లు రోజువారీ సంపాదనపై ఆధారపడే పరిస్థితుల్లో ఉన్నారని అన్నారు. ప్రభుత్వ పరంగా ఆటో డ్రైవర్లకు ప్రత్యేక సహాయ పథకాలు అందించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. అర్హులైన ఆటో డ్రైవర్లకు ఇందిరమ్మ ఇళ్లు, డబుల్ బెడ్‌రూమ్ గృహాల సౌకర్యం కల్పించాలని కోరారు. ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్



అధ్యక్షుడు పి. శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు కే. శ్రీనాథ్, ఖజాంచీ కుమార్, మాజీ అధ్యక్షుడు ఎండి. హబీబ్ పాషా, రామారావు, మల్లేష్, రమేష్, డి. శ్రీనివాస్, సురేష్, మామిడి రాజేందర్ తదితర ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## విజ్ఞాన్ స్కూల్ పదవతరగతి విద్యార్థుల ఘన వీడ్కోలు సభ....

ఎల్లారెడ్డిపేట మార్చ్ ఒకటి (ప్రజా జ్యోతి)
ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో స్థానిక విజ్ఞాన్ ప్రైవేట్ పాఠశాల లో శనివారం రాత్రి 10వ తరగతి 2025 _2026 బ్యాచ్ విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య ,సిరిసిల్ల డి.ఎస్.పి నాగేంద్ర చారి ,ఎంఈఓ కృష్ణ హరే ,సర్పంచ్ల ఫోరం కన్వీనర్ తో దొమ్మాటనర సయ్య ,గ్రామ సర్పంచి ఎలగందుల నరసింహులు ,మార్కెట్ కమిటీ చైర్మన్ సహారా బేగం, కృష్ణారెడ్డి పాల్గొన్నారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థి జీవితంలో మొదటి కీలక మెట్టు అని పేర్కొన్నారు. ఇది భవిష్యత్తు ఉన్నత శిఖరాలకు పునాది వంటిదని ఈ దశలోనే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కృషి చేయాలని సూచించారు .పదవ తరగతి పరీక్షల్లో జీవిత క్రమశిక్షణకు ఎంతగానో ఉపయోగ పడతాయని ఏకాగ్రతతో చదివి మంచి మార్కులు సాధించి ఉన్నత స్థాయిలో అవరోధించాలని విద్యార్థులను ప్రోత్సహించారు. విద్యార్థులు తమ అనుభవాలను పంచుకుంటూ ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల నిర్వహణ బృందం విద్యార్థులు శుభాకాంక్షలు తెలుపుకున్నారు .అనంతరం సాంగ్, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.




## పేదల పట్ల అపార సేవాభావం – ఘనంగా ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి పుట్టినరోజు వేడుకలు

వీణవంక, మార్చ్ 1( ప్రజాజ్యోతి )
ఉమ్మడి కరీంనగర్ జిల్లా భసంత్ నగర్‌కు చెందిన ఆలయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు



ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి ప్రస్తుతం మధ్యప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తూ, ముఖ్యంగా పేదల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న ఆయన సేవలు విశేష ప్రశంసలు అందుకుంటున్నాయి. గ్రామీణ మరియు వెనుకబడిన ప్రాంతాల్లో వైద్య సేవలను మెరుగుపర్చడంలో కీలక నిర్ణయాలు తీసుకుంటూ తన ప్రత్యేక ముద్ర వేస్తున్నారు.
ఐఏఎస్ నరహరి ఘన వేడుకలు
నరహరి పుట్టినరోజు సందర్భంగా వీణవంక మండలం వాలభాపూర్ గ్రామానికి చెందిన ఆలయ ఫౌండేషన్ కోఆర్డినేటర్ గాదె గుణ సాగర్ ఆధ్వర్యంలో పాత్రికేయ మిత్రబృందం కలిసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు, యువత పాల్గొన్నారు.
సాధారణ కుటుంబం నుంచి ఐఏఎస్ స్థాయికి
సాధారణ కుటుంబం నుంచి ఐఏఎస్ స్థాయికి ఎదిగి దేశ సేవలో కీలక పాత్ర పోషించడం గర్వకారణం అన్నారు ఆలయ ఫౌండేషన్ కోఆర్డినేటర్ గాదె గుణసాగర్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యంగా మధ్యప్రదేశ్ రాష్ట్రంలో వైద్య ఆరోగ్య రంగంలో పేదలకు మెరుగైన సేవలు అందించేందుకు తీసుకుంటున్న చర్యలు అభినందనీయం" అని అన్నారు. పాత్రికేయ మిత్రులు మాట్లాడుతూ, "నరహరి పదవిని ప్రతిష్ఠగా కాకుండా బాధ్యతగా భావించి ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తున్నారన్నారు . గ్రామీణ ప్రాంతాలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే సంకల్పం యువతకు ఆదర్శం" అని పేర్కొన్నారు.
మరింత ఉన్నత శిఖరాలకు...
ప్రజల పట్ల అపారమైన కట్టుబాటుతో పనిచేస్తున్న నరహరి భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలను అధిరోహించి సమాజానికి విశేష సేవలు అందించాలని కార్యక్రమంలో పాల్గొన్న వారు ఆకాంక్షించారు.

## కృష్ణవేణి స్కూల్లో ఫేర్‌వెల్ పార్టీ.

వేములవాడ, మార్చి, 1:ప్రజా జ్యోతి.
వేములవాడ పట్టణంలోని కృష్ణవేణి స్కూల్లో ఆదివారం ఫేర్‌వెల్ పార్టీ ఉత్సాహంగా నిర్వహించారు. 9వ తరగతి విద్యార్థులు 10వ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు విందు ఏర్పాటు చేశారు.
ఈ సందర్భంగా విద్యార్థులు నృత్యాలు, పాటలు, మిమిక్రీ ప్రదర్శనలు, వివిధ గేమ్స్ నిర్వహిస్తూ సందడిగా గడిపారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి, బహుమతులు అందజేశారు.
అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. . ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సన్నిధి వెంకట కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని పదవ తరగతి పరీక్షలకు సిద్ధమై మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ...



## మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య...

జగిత్యాల,మార్చి 01,ప్రజాజ్యోతి..
మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మచ్చ బొల్లారం కు చెందిన పన్నీరు వెంకటరావు తండ్రి పేరు కోటయ్య , 50 సంవత్సరాలు వడ్డెర అను అతడు గత మూడు సంవత్సరాల నుండి మెట్ పెల్లి పట్టణంలో మేస్త్రి పని చేస్తూ ఉండేవాడు. చాలాకాలంగా మద్యం తాగుడుకు బానిసైనాడు,గత నెల 24 వ తేదీ సాయం కాలం 4:00 గంటలకు వెంకట్రావు మద్యం మత్తులో మెట్ పెల్లి పట్టణంలో ఎస్సారెస్పీ కాలువ బ్రిడ్జి పైనుండి నీటిలో దూకగా, గత కొద్ది రోజులుగా వెంకట్రావు కోసం వెతుకుతున్న క్రమంలో, ఆదివారం 11 గంటల సమయంలో వెంకట్రావు మృతదేహం స్థానిక నరసింగాపూర్ గ్రామ శివారులోని ఎస్సారెస్పీ కాలువ గేట్ దగ్గర మృతదేహం దొరికింది. మద్యానికి బానిసై మద్యం మత్తులో కాలువలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడని మృతుడి భార్య తన్నీరు పద్మ ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీస్ వారు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## స్వగ్రామానికి మాజీ మావోయిస్టు నేత అభయ్ రాక

### పెద్దపల్లి నుంచి పోటీ చేయాలని స్థానికుల విజ్ఞప్తి

పెద్దపల్లి ప్రతినిధి, మార్చి 01 (ప్రజాజ్యోతి)
: దశాబ్దాల పాటు అజ్ఞాత జీవితం గడిపి ఇటీవల జనజీవన స్రవంతిలోకి చేరిన మాజీ మావోయిస్టు అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్‌రావు అలియాస్ అభయ్ స్వగ్రామమైన పెద్దపల్లిని సందర్శించారు. సుమారు నాలుగు దశాబ్దాల అనంతరం ఆయన స్వగ్రామానికి రావడం స్థానికంగా ఆసక్తి రేకెత్తించింది. 2025



అక్టోబర్ 14న మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ సమక్షంలో లొంగిపోయిన వేణుగోపాల్‌రావు, సాధారణ పౌరుడిగా తన బాల్య జ్ఞాపకాలను గుర్తుచేసుకునేందుకు పెద్దపల్లికి వచ్చినట్లు తెలిసింది. గ్రామానికి చేరుకున్న ఆయనను స్థానికులు, పాత మిత్రులు ఆత్మీయంగా స్వాగతించారు. ఈ సందర్భంగా బాల్య మిత్రుల కుటుంబ సభ్యులతో ముచ్చటించిన ఆయన చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. సుమారు 44 సంవత్సరాల పాటు అండర్‌గ్రౌండ్ జీవితాన్ని గడిపినప్పటికీ స్వగ్రామంతో అనుబంధాన్ని కొనసాగించడం స్థానికులను ఆకట్టుకుంది.వేణుగోపాల్‌రావును కలిసిన పలువురు ప్రజాప్రతినిధులు, ప్రముఖులు ఆయన రాజకీయాల్లోకి రావాలని కోరినట్లు సమాచారం. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పెద్దపల్లి నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని విజ్ఞప్తి చేయగా, దీనిపై ఆయన స్పష్టమైన స్పందన ఇవ్వకుండా చిరునవ్వుతో సమాధానమిచ్చినట్లు తెలిసింది. మల్లోజుల వేణుగోపాల్‌రావు సిపిఐ (మావోయిస్ట్) పొలిట్‌బ్యూరో సభ్యుడిగా, సెంట్రల్ మిలిటరీ కమిషన్ సభ్యుడిగా కీలక బాధ్యతలు నిర్వహించారు. 2010లో మావోయిస్టు నేత మల్లోజుల కోటేశ్వరరావు మరణానంతరం 'అభయ్' పేరుతో పార్టీ అధికార ప్రతినిధిగా వ్యవహరించారు. దీర్ఘకాలం అనంతరం మాజీ అగ్రనేతను ప్రత్యక్షంగా చూడడం పెద్దపల్లి ప్రజల్లో ఆశ్చర్యం, ఆసక్తిని కలిగించింది.

## మున్సిపల్ వైస్ చైర్మన్ సహేందర్ రెడ్డికి ఘన సన్మానం

### -ఎస్ఆర్ సినిమా హాల్ సిబ్బంది ఆత్మీయ అభినందనలు

మంథని, మార్చి 01 (ప్రజాజ్యోతి) :
మంథని మున్సిపల్ వైస్ చైర్మన్‌గా ఎన్నికైన సహేందర్ రెడ్డికి ఆదివారం ఎస్ఆర్ సినిమా హాల్ సిబ్బంది ఘనంగా సన్మానం నిర్వహించారు. మంథని మున్సిపల్ పరిధిలోని గంగాపురిలో ఉన్న ఎస్ఆర్ సినిమా థియేటర్ హాల్ సిబ్బంది, ఆయన వైస్ చైర్మన్‌గా



బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి ఆత్మీయంగా అభినందనలు తెలిపారు. సందర్భంగా సహేందర్ రెడ్డితో పాటు ఆయన సోదరుడు, కిసాన్ సెల్ జిల్లా చైర్మన్, మంథని రెడ్డి సంఘం అధ్యక్షుడు సురేందర్ రెడ్డిను కూడా ఘనంగా సన్మానించారు. ప్రజా సేవలో నిబద్ధత, అంకితభావంతో ముందుకు సాగుతున్న రెడ్డి సోదరుల సేవలను సిబ్బంది ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ సినిమా హాల్ మేనేజర్ అభిలాష్, అసిస్టెంట్ మేనేజర్ శ్రీనివాస్, ఆపరేటర్ సాయి, అజయ్, సిబ్బంది వేణు, కిషన్, శంకర్, విష్ణు, విజ్ఞేష్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## ఏం, ఆర్పిఎస్, అమరవీరులకు, నివాళులు. దొంతుల. సంజీవ్.

వేములవాడ, మార్చి, 1:ప్రజా జ్యోతి.
ఆదివారం, రోజున, వేములవాడ రూరల్,మండలం,నూకలమర్రిగ్రామంలో,ఎం.ఆర్పి.ఎస్,నూకలమర్రి,గ్రామశాఖఅధ్యక్షులు,దొంతుల.సంజీవ్,ఆధ్వర్యంలోఎస్సి,వర్గీకరణ,ఉద్యమంలో,అసువులుబాసినఅమర,వీరులకు,ఎస్సీ,ఎస్టీ,బీ.సీ,ఓ.బిసి,కులబంధవులతోఘనంగానివాళులర్పించడం జరిగింది....
ఇట్టి కార్యక్రమంలో నూకలమర్రి గ్రామ, సర్పంచ్, జుట్టు.నరేష్, నాయకులుబొడ్డు.రాములు,సామల్ల.ప్రతాప్,పిట్టల.వెంకటేష్,దొంతుల.అంజనీకుమార్,ఉపసర్పంచ్,పాలకుర్తిశంకరయ్య,గశికంటి.రాజయ్య,బూరుగు.లక్ష్మణ్,పొత్తూరి.సంపత్,ఆవునూరి.దాసు,పాలకుర్తి.సుమిత్,మొండి.మల్లయ్య,సామల్ల.రాజు,సుల్తాన్.పర్శరాములు,దొంతుల.నర్సయ్య,ఇసంపెల్లి.మల్లయ్య,సముద్రాల.కమలాకర్,రోమల.సురేష్,పొత్తూరి. నరేష్,గుగులోత్.తిరుపతి,గ్రామప్రజలుపాల్గొన్నరు.



# 5 ఏళ్ల కోతుల సమస్యకు పరిష్కారం!

– 200 కోతులను పట్టించిన సర్పంచ్ సుజాత





**నేలకొండపల్లి, మార్చి 1 ప్రజా జ్యోతి:** గత 15 ఏళ్ల నుంచి కోతుల తో రైతులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్య కు ప్రస్తుత సర్పంచ్ కోతుల ను పట్టించి సమస్య కు పరిష్కారం చూపారు. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి . మండలం లోని సుర్దేపల్లి లో కోతుల వలన మొక్కజొన్న, చెరుకు ఇతర పంటలను ధ్వంసం చేయటం... ఇళ్లలో మామిడి చెట్ల తో పాటు ఇతర తినే పండ్లు ను తెంపి వేయటం, ఇళ్లలో చోరబడి అన్నం కోసం ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. ప్రజల ఇబ్బందులను గమనించిన సర్పంచ్ గరిడేపల్లి సుజాత ఆదివారం కోతుల ను పట్టించారు. ఏపీ లోని తిరుపతి కి చెందిన కోతుల పట్టే ప్రత్యేక బృందం కోతుల వేట ను సాగించారు. ప్రత్యేకంగా చేయించిన బోను లో కోతుల ను పట్టారు. మొత్తం 200 కోతుల ను పట్టించి.. ఇల్లందు అటవీ ప్రాంతం కు తరలించారు. గ్రామంలో కోతుల సమస్య లేకుండా పరిష్కారం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, రైతులు 15 ఏళ్ల పడుతున్న ఇబ్బంది ని పరిష్కారం చేసిన సర్పంచ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గరిడేపల్లి రామారావు తో పాటు పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలల్లోకి తీసుకెళ్లండి

– బీజెపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్రావును కలిసిన నాయకులు



**నేలకొండపల్లి, మార్చి 1 ప్రజాజ్యోతి:** కేంద్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల ను ప్రజలల్లో కి తీసుకెళ్లాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్రావు సూచించారు. జిల్లా పర్యటన సందర్భంగా ఆదివారం నేలకొండపల్లి మండల బీజేపీ నాయకులు ఆయన కలిశారు. ఘనంగా సన్మానించారు. సభ్యత్వ నమోదు లో నేలకొండపల్లి మండలం ముందుండటంతో మండల కమిటి ని ప్రత్యేకంగా అభినందించారు. పార్టీని గ్రామ స్థాయిలో మరింత బలోపేతం చేయాలని సూచించారు. కేంద్ర పథకాల పై ప్రతీ ఇంటికి వెళ్లి వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, నాయకులు భువనాసి దుర్గారావు, మల్లేబోయిన గోవిందరావు .కందరబోయిన గోపి, మోహినుద్దీన్, కందరబోయిన వెంకటరమణ, మూడు రమేష్. తొగాటి నాగచారీ, తంగెళ్ల సతీష్, అల్లు కృష్ణారావు, తేజావత్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# బండి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే రాగమయి





**సత్తుపల్లి మార్చి01(ప్రజా జ్యోతి)** పట్టణంలోని కృషి రోడ్ లో గల బండి రఘుపతి రెడ్డి వారి మాతృమూర్తి బండి శాంతమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందినారు. ఆమె దిశదినకర్మ సిద్దారం రోడ్ లోని లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్ లో ఆదివారం నిర్వహించినారు. ఈ సందర్భంగా సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి,ఘన నివాళు లు అర్పించారు. మృతికి గల కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు సంతాపం సానుభూతి వ్యక్తం చేశారు. ఆమె మృతి చెందటం పట్ల వచ్చిన ప్రతి ఒక్కరికి పూల,పండ్ల మొక్కను శాసన సభ్యురాలు చేతుల మీదుగా ప్రతి ఒక్కరికి అందజేశారు. ఈ విధంగా మొక్కల పంపిణీ చేయడం పట్ల పర్యావరణం పై వారికున్న మక్కువను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహమ్మద్ కమల్ పాషా,గాదె చెన్నారావు,గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## కరాటే ఛాంపియన్ షిప్‌లో

# టాలెంట్ స్కూల్ విద్యార్థి ప్రతిభ



**సత్తుపల్లి మార్చి01(ప్రజా జ్యోతి)** 13వ ఆల్ ఇండియా కరాటే ఛాంపియన్షిప్ 2026 పోటీలలో స్థానిక సత్తుపల్లి టాలెంట్ స్కూల్ విద్యార్థి ధారవత్ హర్షిత్ కట 6 వ విభాగంలో ప్రథమ స్థానం సాధించి,గోల్డ్ మెడల్, ప్రశంసా పత్రం కైవసం చేసుకున్నారు. ఈ విధంగా ప్రథమ స్థానం సాధించడం పట్ల టాలెంట్ స్కూల్ కరెస్పాండెంట్ పులి శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందు ముందు మరిన్ని విజయాలు సాధించాలని, హర్షిత్ కు అభినందనలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో టాలెంట్ స్కూల్ యాజమాన్యం, కరాటే మాస్టర్స్, విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి అధికారులు

# సకాలంలో హాజరు కావాలి

– జిల్లా కలెక్టర్ అంకిత్



**పాల్వంచ ,మార్చి1, ప్రజాజ్యోతి** ఈనెల2 న సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

# తాండ్ర లక్ష్మీనారాయణకు ఘన నివాళి



**ఇల్లందు, మార్చి 1, ప్రజాజ్యోతి:** సిపిఐ సీనియర్ నాయకుడు, ఇల్లందు మాజీ వైస్ ఎంపీపీ తాండ్ర లక్ష్మీనారాయణ శనివారం ఉదయం అనారోగ్యంతో ఉస్మానియా హాస్పిటల్ లో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ కార్యదర్శి ఎస్. కె. సాబీర్ పాషా, కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ లు ఆదివారం తాండ్ర లక్ష్మీనారాయణ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కె. సారయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, బంధం నాగయ్య, పట్టణ, మండల కార్యదర్శులు బాస శ్రీనివాసరావు, బొప్పిశెట్టి సత్యనారాయణ, ఉపసర్పంచ్ ఖాసిం, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి యండి నజీర్ అహ్మద్, ఉపాధ్యక్షులు దాసరి రాజారాం, సిపిఐ నాయకులు గుగులోత్ కృష్ణ, మంచాల వెంకటేశ్వర్లు, ఆలం రాఘవేంద్రరావు, ఉడుత ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతు పండించిన పంట రైతుకే చెందాలి

వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్



**కారేపల్లి, మార్చి 1, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని చీమలపాడు గ్రామపంచాయతీలోని సీతారామ ప్రాజెక్ట్ భూముల్లో రైతులు పండించిన సుబాబుల్ పంటను రైతులమే కొట్టుకుంటామని చీమలపాడు సర్పంచ్ మాలోత్ లలిత భావుసింగ్ ఆధ్వర్యంలో చీమలపాడు భూ నిర్వాస రైతులు ఆదివారం వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ కు విన్నవించుకున్నారు. రైతులు పండించిన పంటను రైతులే కొట్టుకునే విధంగా అధికారులను ఆదేశించాలని రైతులతో కలిసి తమ ఆవేదనను తెలియజేశారు, ఎమ్మెల్యే వెంటనే స్పందించి ఇరిగేషన్ అధికారులను పిలిపించి సమస్య తెలుసుకొని కలెక్టర్ తో సంప్రదించి సమస్యను పరిష్కరిస్తానని రైతులకు హామీ ఇచ్చారు. అలాగే సామరస్యంగా కాల్వపనులు అడ్డుకోకుండా రైతులు ప్రభుత్వానికి సహకరించాలని ఎమ్మెల్యే రైతులకు విన్నవించారు.రైతులు ఆరుగాలం కష్టపడి చెమటోడ్చి పండించిన పంటను రైతులే తీసుకునే విధంగా రైతుల పక్షాన నిలబడి రైతులకు సహాయం చేయాలని అధికారులకు సూచించారు. రైతు లేనిదే మనము లేమని సుబాబులు పంటను డబ్బుల కోణంలో కాకుండా రైతులు పండించే పంటను రైతు కోణంలో చూడాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. ఇట్టి విషయంలో ఇరిగేషన్ అధికారులు మేము డబ్బులు ఇచ్చాము సుబాబులను మేమే నరుకుంటామని అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వాస్తవానికి నష్టపరిహారం కింద ఇచ్చిన 1,38,000 నామమాత్రమే,ఇది పెట్టుబడికి మాత్రమే సరిపోతుంది. సుబాబుల పంట దీర్ఘకాలిక పంట, దీని విలువ ప్రస్తుత మార్కెట్ ధర ప్రకారం ఒక ఎకరానికి రెండు లక్షల వరకు ఆదాయం వస్తుంది అని రైతులు వివరించారు. ఈ సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని రైతులకు హామీ ఇచ్చారు.రైతులే నేరుగా సుబాబులు పంట కొట్టుకునే విధంగా అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని రైతులకు హామీ ఇవ్వడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో బచ్చలి వెంకటేశ్వర్లు, మాలోత్ స్వామి ,గుజ్జర్లపూడి సైదులు, పాటి రాంబాబు, పాటి రామయ్య ,గుజ్జర్లపూడి జాను, పాటి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# సైనిక్ స్కూల్ ఫలితాల్లో 'ఆజాద్' ప్రభంజనం

- యాభై మంది పరీక్ష రాస్తే 45మంది క్వాలిఫై
- అత్యుత్తమ ర్యాంకులు సాధిస్తున్న ఏకైక సెంటర్
- గత సంవత్సరం స్టేట్ మూడో ర్యాంక్ సొంతం
- జాతీయ స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు
- కైవసం చేసుకున్న విద్యార్థులకు సన్మానం
- హర్షం వ్యక్తం చేసిన ఆజాద్ యాజమాన్యం
- కోచింగ్ సెంటర్లో మిన్నంటిన సంబరాలు





**పాలేరు ఆర్.సి మార్చి 1 ప్రజా జ్యోతి** ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ఫలితాల్లో కూసుమంచి కేంద్రంలో నిర్వహించబడుతున్న ఆజాద్ కోచింగ్ సెంటర్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చినట్లు కోచింగ్ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ అకడమిక్ డీన్ అజహరుద్దీన్ మహ్మద్ తెలిపారు. విడుదలైన ఫలితాలలో తమ కోచింగ్ సెంటర్ నందు కోచింగ్ పొందిన 50మంది విద్యార్థులలో 45మంది అర్హత సాధించారని తెలిపారు. గత సంవత్సరం రాష్ట్రస్థాయిలో మూడవర్యాంక్ సాధించి ప్రభంజనం సృష్టించిన ఆజాద్ విద్యార్థులు ఆ ఆనందం మరువకముందే మళ్లీ తామేంటో నిరూపించి అత్యధికమంది క్వాలిఫై కావడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన తెలిపారు.

**మిన్నంటిన సంబరాలు.**

తమ కోచింగ్ సెంటర్ నందు శిక్షణ పొందిన విద్యార్థులు 45మంది అర్హత సాధించడంతో పాఠశాల ఆవరణంలో మిఠాయిలు పంచుకుని, పటాకులు కాల్చి తల్లిదండ్రులు, కోచింగ్ సెంటర్ యాజమాన్యం, ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా డీన్ అజహరుద్దీన్ మాట్లాడుతూ గత సంవత్సర ఫలితాల్లో కూడా అద్భుతమైన ప్రదర్శనతో నవోదయ 30 సీట్లు, ఏకలవ్య 14 సీట్లు, రాష్ట్రస్థాయిలో స్టేట్ సైనిక్ మూడో ర్యాంకు, వందలోపు 14 ర్యాంకులు బ్యాక్ లాగ్ వేకెన్సీ లో 36 సీట్లు సాధించిన ఏకైక సంస్థగా జిల్లాలో ఆజాద్ కోచింగ్ సెంటర్ మాత్రమేనని ఆయన పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ జానిమియా మాట్లాడుతూ గత సంవత్సరం ఫలితాలతో పోలిస్తే, రానున్న ఫలితాలలో ఈ సంవత్సరం ఇంకా మెరుగైన విజయం సాధిస్తామనే విశ్వాసం వ్యక్తపరిచారు. అందుకు నిదర్శనమే ఈ ఫలితాలు అన్నారు. అంతేకాదు మమ్మల్ని నమ్మి మమ్మల్ని ఈ స్థాయికి తీసుకొచ్చిన విద్యార్థి తల్లిదండ్రుల రుణం ఏమిచ్చినా తీర్చుకోలేమని తెలిపారు. ఈ గెలుపునకు కారణమైన విద్యార్థులకు, శ్రమించిన ఉపాధ్యాయ బృందానికి, సహకరించిన తల్లిదండ్రులకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం పాఠశాలలో ఉపాధ్యాయులకు సన్మానం చేసి, బాణాసంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో డీన్ అజహరుద్దీన్ మహమ్మద్, డైరెక్టర్లు ఆజాద్, సబిహా, సయ్యద్ మియా, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కరుణగిరి ఉత్సవాల సందర్భంగా బహిరంగ మహా ప్రదర్శన

– ఏసుప్రభు తిరు స్వరూప వాహన యాత్ర










**ఖమ్మం మార్చి 1 ప్రజా జ్యోతి** యాత్ర ఏర్పాటులను పర్యవేక్షించిన ఖమ్మం సెయింట్ జోసెఫ్ విచారణ గురువులు తలపనేని అంతోని, జాన్ మజ్జుకొని విచారణ గురువులు గురుముచ్చు. సురేష్ లు. నేడు కరణగిరి ఉత్సవాల ముగింపు, ఈ ముగింపు ప్రార్థన వేడుకలకు సీబీసీఐ జాతీయ అధ్యక్షులు హైదరాబాద్ అగ్ర పీఠాధిపతి కార్డినల్ పూల అంతోని హాజరవుతారని తెలిపినారు.కరుణగిరిలో కొనసాగిన ప్రత్యేక క్రీస్తు బోధ ప్రార్థనలు. ఆదివారం ప్రత్యేకంగా పూజ ప్రార్థనలు చేసిన కరుణగిరి పుణ్యక్షేత్ర నిర్మాణ అపర కృషివలుడు విశ్రాంత బిషప్ మోస్ట్ రెవరెండ్ పాల్ మైపన్.ఈ సందర్భంగా విశ్రాంత బిషప్ పాలు మైపన్ ని ప్రస్తుత బిషప్ శ్రీ సగిలి ప్రకాష్ స్వాగతం పలికి ఆహ్వానించి సన్మానము చేసినారు.వీరి వెంట వికారి జనరల్ తప్పేట శౌరి ,కరుణగిరి డైరెక్టర్ ఫాదర్ జార్నెస్, అసిస్టెంట్ ఫాదర్ అంతోని, మేత్రాసన ఫైనాన్స్ అడ్మినిస్ట్రేటర్ ఫాదర్ ఐజాక్, కొమ్ము అంతోని , ఫాదర్ జయరాజు తదితర పాదర్,లు కమిటీ సంఘ పెద్దలు సన్మానము చేసినారు.ప్రార్థనలలో బోధించిన మాజి బిషప్ మైపను పౌ లు ఖమ్మం ఉమ్మడి జిల్లాలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తం పుణ్యక్షేత్రముగా తీర్చి దిద్దడానికి ఎంతో కృషి చేయవలసి వచ్చినది అని ,అనేకమంది కులాలకు మతాలకు అతీతంగా విరాళాలు ఇచ్చి అభివృద్ధి చేశారని ఇంకా చేయవలసినది ఎంతో ఉందని తెలిపినారు ఇది అంత ఆ ప్రభువు దయాలని సాధ్యం అయినదని ఆయన సాక్ష్యం ఇచ్చినారు,ఏసుప్రభు కృప ,శాంతి సమాధానాలు ప్రతి పనికి, ప్రతి ఆలోచనకు మార్గ చూపరీ అని బోధించినారు. ప్రస్తుతం సమాజం ఎదుర్కొంటున్న సవాళ్లకు క్రీస్తు ప్రభువు ప్రేమ సహనము శాంతి కరుణ కటాక్షాలే పరిష్కారము అని, ప్రతి ఒక్కరూ క్రీస్తు బోధలు పాటించాలని కోరినారు .ఈరోజు పూజ సందర్భంగా పాటలను వాయిద్యా ల ను కరుణగిరి బృందం ప్రదర్శించినారు. ఈ కార్యక్రమంలో వివిధ కమిటీలలో పనిచేసిన వారు కొమ్ము అంతోని యాంజిలో ఫాదర్ యాంజిలో ఫాదర్ ఏలియాస్ సెమినారి బ్రదర్ లు సిస్టర్ లు యానిమేటర్లు వాలంటీర్లు స్వచ్ఛందంగా ఈ యొక్క ఏర్పాట్లు కూడా పరిశీలిస్తూ ఉన్నారు.రెండు విధాలుగా పాటలు గ్రూపు డాన్సుల వారికి బహుమతులు ప్రకటించిన వారు. తిమ్మారాపేట విచారణ వారికి ప్రథమ బహుమతి కరుని గిరి వారికి ద్వితీయ బహుమతి ఆళ్లపల్లి తృతీయ బహుమతులు లభించినాయి.విద్యాసంస్థలకు నిర్వహించిన పోటీలలో మొదటి బహుమతి మధిరకు చెందిన సెయింటు ఫ్రాన్సిస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కి, రెండో బహుమతి ఖమ్మం రమణ గుట్ట సెంట్ ఫ్రాన్సిస్ ఇంగ్లీష్ మీడియం కి, మూడో బహుమతి ఖమ్మం నాయుడుపేట బాలజ్యోతి రెమిడీల్ స్కూలు కి లభించినది.ఈ బహుమతులతో పాటు రేపు కోలాట పోటీలు నిర్వహించి అందరికీ ఒకే వేదిక మీద బహుమతులు ఇవ్వబడతాయి అని తెలిపారు.అనంతరం ఖమ్మం జిల్లా వాసులు బుర్రకథ ప్రదర్శించినకి కమిటీ సభ్యులు సన్మానము చేశారు.

## కొత్త నాయకత్వంతో చర్చలకు రెడీ

మొదటిపేజీ తరువాయి..

ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ఇదే సమయంలో ఇరాన్ కొత్త నాయకులు అమెరికాతో చర్చలకు సిద్ధంగా ఉన్నారని కూడా ట్రంప్ తెలిపారు. మాకు లభిస్తున్న విజయాన్ని ఎవరూ నమ్మలేకపోతున్నారు. ఎందుకంటే ఇరాన్‌పై చేపట్టిన ఆపరేషన్‌లో ఒక్క దెబ్బతో 48 మంది నాయకులు హతమయ్యారు. ఇరాన్‌లో ఈ ప్రక్రియ వేగంగా ముందుకు సాగుతోంది. సాధ్యమైనంత త్వరగా అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తామని' ట్రంప్ అన్నారు. ట్రంప్ మాట్లాడుతూ 'ఇరాన్‌లో అమెరికా సైనిక చర్య అనుకున్న దాని కంటే వేగంగా ముందుకు సాగుతోంది. ఇంత త్వరగా పని జరుగుతుందని మేం ఊహించలేదు అన్నారు. అయతుల్లా అలీ ఖమేనీ మృతితో ఏర్పాటైన ఇరాన్ కొత్త నాయకత్వం వాషింగ్టన్‌తో చర్చలు జరపాలని కోరుకుందని, తాను చర్చలకు అంగీకరించానని అధ్యక్షుడు ట్రంప్ తెలిపారు. వార్తా సంస్థ రాయిటర్స్ ప్రకారం, 'ది అట్లాంటిక్'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడుతూ 'ఇరాన్ కొత్త లీడర్ షిప్ మాతో చర్చలు జరపాలని కోరుకుంటోంది. కనుక నేను వారితో చర్చలకు అంగీకరించాను. వారు (ఇరాన్ పాలకులు) దీనిని ముందే చేసి ఉండాల్సింది. వారు మాతో ఒప్పందం చేసుకోవచ్చు, కానీ వారు తెలివితేటలు ప్రదర్శించి అందుకు భారీ మూల్యం చెల్లించుకున్నారు. ఇప్పుడు అక్కడ ప్రజలు వీధుల్లో సంతోషంతో గంతులు వేస్తున్నారు. కానీ అదే సమయంలో చాలా బాంబులు కూడా పేలుతున ◌ యి" అని అన్నారు. అమెరికా, ఇజ్రాయెల్ దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ హత్య తర్వాత పెరుగుతున్న ఉద్రిక్తతల మధ్య ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. 1979 విప్లవం తర్వాత ఇరాన్‌కు ఇది అత్యంత కీలకమైన పరిణామం. అప్పటి నుండి అమెరికా సైన్యం, స్థావరాలు ఉన్న మిడిల్ ఈస్ట్ దేశాలను లక్ష్యంగా చేసుకుని ఇరాన్ దాడులు చేస్తోంది. అంతకుముందు ట్రంప్ మాట్లాడుతూ, ఇరాన్‌పై దాడి ఉద్దేశ్యం 'చరిత్రలోనే అత్యంత హింసాత్మక పాలకులపై దాడి'గా పేర్కొన్నారు. అమెరికా 'కేవలం తన కోసమే కాకుండా ప్రపంచం కోసం' చర్యలు తీసుకుంటోందని ఆయన అన్నారు. ఫ్లోరిడాలోని పామ్ బీచ్‌లో ఉన్న తన మార్-ఎ-లాగో నివాసం నుండి ట్రంప్ ఈ దాడులను పర్యవేక్షిస్తున్నారు.

## అమెరికా యుద్ధనౌకపై దాడి చేశాం

మొదటిపేజీ తరువాయి..

ర్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) సంచలన ప్రకటన చేసింది. అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్త దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మరణించిన నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. నాలుగు బాలిస్టిక్ మిస్సైళ్లతో అమెరికా యుద్ధ నౌకను లక్ష్యంగా చేసుకున్నామని, నౌక దెబ్బతిన్నదని ఐఆర్‌జీసీ పేర్కొంది. ఈ మేరకు ఇరాన్ స్థానిక మీడియా ఒక ప్రకటనను వెలువరించింది. "భయంకర దురాగతాలకు పాల్పడేవారికి (టెర్రరిస్ట్ అగ్రెసర్స్) భూమి, సముద్రం శ్మశానంగా మారతాయి" అని ఇరాన్ మిలిటరీ వర్గాలు తీవ్ర హెచ్చరికలు జారీ చేశాయి. ఖమేనీ మరణంపై ఇరాన్ ప్రజల్లో, మిలిటరీలో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. అయితే, ఇరాన్ చేసిన ఈ ప్రకటనను అమెరికా ఇంకా అధికారికంగా ధృవీకరించలేదు. యూఎస్ సెంట్రల్ కమాండ్ లేదా నావికాదళం నుంచి యుద్ధ నౌక దెబ్బతిన్నట్లు ఎటువంటి సమాచారం రాలేదు. అమెరికా బలగాలకు ఎటువంటి నష్టం వాటిల్లలేదని అనధికారిక వర్గాల సమాచారం. కాగా, ఇరాన్ మీడియా మాత్రం దాడి విజయవంతమైందని ప్రచారం చేస్తోంది. ఇప్పటికే ఈ ప్రాంతంలో అమెరికా తన నావికాదళాన్ని భారీగా మోహరించింది. యూఎస్ఎస్ అబ్రహం లింకన్‌తో పాటు యూఎస్ఎస్ జెరాల్డ్ ఆర్. ఫోర్డ్ వంటి నౌకలు పర్షియన్ గల్ఫ్, అరేబియన్ సముద్ర జలాల్లో పహారా కాస్తున్నాయి. మరోవైపు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరానీయులు అక్కడి అధికారాన్ని హస్తగతం చేసుకోవాలని పిలుపునిచ్చారు. తాజా దాడుల వార్తలతో గల్ఫ్ ప్రాంతంతో పాటు ప్రపంచ మార్కెట్లు, ఇంధన సరఫరాపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## నిరుపేదలందరికీ ఇళ్లు, ఇంటి స్థలాలు

మొదటిపేజీ తరువాయి..

720 కుటుంబాలను గుర్తించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, వెలుగుమట్లలో నష్టపోయిన స్థానిక పేదలందరికీ ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి ముగ్గుపోసి నిర్మిస్తామన్నారు. 15 రోజుల్లో ఈ కార్యక్రమం మొదలవుతుందని తెలిపారు. వీరందరికీ విద్యుత్, తాగునీరు వంటి మౌలిక సదుపాయాలతోపాటు, అంగన్‌వాడీ సెంటర్, ప్రభుత్వ స్కూలు ఏర్పాటు చేస్తామని వారు గౌరవంగా జీవించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా జిల్లాకు చెందిన మంత్రులతోపాటు జిల్లా కలెక్టర్‌తో మాట్లాడారని చెప్పారు. గత ప్రభుత్వం పేదలకు న్యాయం చేయలేదని, ఇళ్లు కూల్చి నష్టం చేసిందన్నారు. ఈ నేపథ్యంలో ఖమ్మం కలెక్టరేట్‌లో భూదాన్ భూముల నిర్వాసితులను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కలిశారు.

అనంతరం ప్రతిపక్ష రాజకీయాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. వెలుగుమట్ల సంఘటనపై రాజకీయ పార్టీలు ఎవరికి తోచింది వారు మాట్లాడుతున్నారని, ప్రజలకు అసలు నిజాలు తెలియాల్సి ఉందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో కూడా ఇళ్లు కూల్చి వేసిన ఘటనలు ఎన్నో ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అంశం గురించి ఆయన మాట్లాడుతూ.. 'రాష్ట్ర వ్యాప్తంగా వెలుగుమట్ల సంఘటనపై రకరకాల ప్రచారాలు చేస్తున్నారు. ఇక్కడ జరిగిన సంఘటనలపై రాష్ట్ర ప్రజలకు నిజం తెలియాల్సి ఉంది. వెలుగుమట్ల అంశంపై పూర్తిస్థాయి విచారణ జరిగింది, ఏ స్థాయి అధికారులైనా తప్పు చేస్తే శిక్ష తప్పదు. గత ప్రభుత్వ హయాంలో కూడా తమ ఇళ్లను కూల్చారని బాధితులు చెబుతున్నారు. వెలుగుమట్ల బాధితులు ఎవరూ స్వయంగా భూమి ఆక్రమణ చేసి ఇళ్లు వేసుకోలేదు. కొందరు వ్యక్తుల దగ్గర 30 వేల నుంచి అయిదు లక్షల వరకూ చెల్లించి ఇళ్లు నిర్మించుకున్నారు. దళారీలు వెలుగుమట్లలో అందినంత దోచుకున్నారు. అర్హులైన ప్రతి పేదవాడికి ఈనెల 15 లోపు ఇళ్ల స్థలంతో పాటు ఐదు లక్షలతో అన్ని రకాల మౌలిక వసతులు కల్పించి ఇళ్లు నిర్మించి ఇస్తాం. నిరుపేదలను దోచుకున్న దళారీలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. ప్రతి రూపాయి వసూలు చేసి తిరిగి ఇస్తాము,

# కందకం స్థలంలో దర్జాగా భవనాలు

## 65 నెంబర్ హైవేపై హైకోర్టు ఆదేశాలు బేఖాతర్

### కన్నెత్తి చూడని కమిషనర్

### రూ. వందల కోట్ల విలువైన మున్సిపల్ స్థలంలో అక్రమార్కుల తిష్ట

### కబ్జాలు అక్రమ నిర్మాణాలతో అధికారులకు కాసుల వర్షం?



సంగారెడ్డి(ప్రజా జ్యోతి): కలెక్టర్ మేడం మీరు కాస్తా సంగారెడ్డి జిల్లా సదాశివపేట బల్దియా పై దృష్టి పెట్టండి అంటూ పట్టణ ప్రజలు కోరుతున్నారు. మునిసిపాలిటీలో 65వ జాతీయ రహదారిని అనుకొని రూ. వందల కోట్ల విలువచేసే ప్రభుత్వానికి




చెందిన (కందకం) స్థలంలో ఎలాంటి తాత్కాలిక శాశ్వత నిర్మాణాలు జరప రాదని హైకోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ కొందరు అక్రమార్కులు, రాజకీయ పార్టీల నాయకులు వారి అనుచరులు గడిచిన ప్రత్యేక అధికారి పాలనలో భారీ భావన నిర్మాణాలకు తెర లేపారు. మా పార్టీ అధికారంలోకి వచ్చింది కదా..! అని కొందరు (కందకం) ఖాళీ స్థలంలో దొడ్డిదారిలో ఇంటి నంబర్లు మంజూరు చేయించుకొని అప్పటివరకు ఉన్న వారి తాత్కాలిక నిర్మాణాలను తొలగించి భారీ కమర్షియల్ భవనాలను నిర్మిస్తున్నారు. ఇదంతా అధికార కళ్ల అధికారుల కళ్ళముందే జరుగుతున్న ఎవరూ పట్టించుకోవడం లేదు.

**ఇంటి నంబర్ల కేటాయింపు...**

ప్రభుత్వానికి చెందిన కందకం స్థలంలో ఇంటి నెంబర్లు కేటాయించ రాదని నిబంధనలు ఉన్నప్పటికీ మున్సిపల్ రెవెన్యూ విభాగంలో ఓ కీలక అధికారి కందకం స్థలంలో కబ్జాలు పెట్టిన అక్రమార్కుల నుండి భారీ మొత్తంలో డీల్ చేసుకొని ఇంటి నంబర్లు కేటాయిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.

**రెసిడెన్షియల్ అనుమతులతో...**

పట్టణంలో రెసిడెన్సిలా అనుమతులు తీసుకొని కొందరు భారీ కమర్షియల్ నిర్మాణాలు చేపడుతున్నారు ముఖ్యంగా జాతీయ రహదారి వెంట కొందరు




బడా వ్యాపారులు బడా రాజకీయ నాయకుల అనుచరులు రెసిడెన్షియల్ పేరిట తక్కువ ఫీజు చెల్లించి మున్సిపల్ అనుమతులు పొంది అనుమతులకు విరుద్ధంగా బహుళ అంతస్తుల బిల్డింగులు, కమర్షియల్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మిస్తున్నారు. ఇలాంటి నిర్మాణాలకు నిబంధనలు కూడా పాటించడం లేదు సెట్ బ్యాక్ లేకుండానే బహుళ అంతస్తులు నిర్మిస్తున్నారు ఇలాంటి భవనాల్లో షాపింగ్ మాల్స్ ఏర్పాటు చేస్తుండగా



కనీసం పార్కింగ్ సౌకర్యం కూడా ఉండడం లేదు.

**ట్యాక్స్ ల్లో చేతివాటం...**

రెసిడెన్షియల్ అనుమతులు పొంది భారీ కమర్షియల్ నిర్మాణాలు చేపడుతున్న నిర్మాణదారుల నుండి నిబంధన మేరకు వసూలు చేయాల్సిన ఆస్తి పన్నుల్లో రెవెన్యూ విభాగంలోని ఓ కీలక అధికారి తన చేతివాటాన్ని ప్రదర్శించి భారీ భవనాల నుండి తక్కువ మొత్తంలో టాక్సు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. పట్టణంలో 65వ నెంబర్ జాతీయ రహదారిని అనుకొని ఉన్న ఓ అక్రమ కమర్షియల్ కాంప్లెక్స్ లో 35 సముదాయాలు ఉన్నప్పటికీ రెవెన్యూ విభాగంలోని సదరు కీలక అధికారి ముందుగా రూపాయలు ఎనిమిది లక్షల టాక్స్ విధించి ఆ తర్వాత ఏకంగా రూపాయలు నాలుగు లక్షల వరకు టాక్సు తగ్గించడంలో అనేక అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. ఈ అధికారి పట్టణంలో టాక్స్ ల వసూళ్లలో అనేక అక్రమాలకు పాల్పడినట్టు ఆరోపణలు వెలువెత్తుతు న్నాయి. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ఉన్నతాధికారులు పట్టించుకోని సదాశిపేట పట్టణంలో కబ్జాకు గురవుతున్న వందల కోట్ల విలువైన



కందకం సర్కారు స్థలాన్ని కాపాడి అక్రమ నిర్మాణాలు, భారీ భవనాలు ఇండ్ల నుండి వసూలు చేసే టాక్స్ ల వసుళ్లలో చోటు చేసుకున్న అవినీతిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు మాజీ కౌన్సిలర్లు కోరుతున్నారు.

## మహారాష్ట్రలో ఘోర ప్రమాదం

ఘటనే మహారాష్ట్రలో వెలుగు చూసింది. తాజాగా నాగ్‌పూర్‌లోని ఓ బాణాసంచా గోడౌన్‌లో పేలుడు జరిగి సుమారు 18 మంది కార్మికులు సజీవదహనం అయ్యారు. మరికొంతమంది కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. వివరాల్లోకి వెళ్తే.. కటోల్ తహసీల్‌లోని రౌల్గావ్‌లో ఉన్న మైనింగ్, పారిశ్రామిక పేలుడు పదార్థాల తయారీ సంస్థ సామీ ఎనర్జీ లిమిటెడ్ ఫ్యాక్టరీలో పేలుడు సంభవించింది. ఈ సంఘటన ఈ ఉదయం 6 నుంచి 7 గంటల మధ్య జరిగిందని అధికారులు పేర్కొన్నారు. మార్నింగ్ షిఫ్ట్ చేసే కార్మికులు ఉదయం పనికి వచ్చి పేలుడు పదార్థాల తయారీ చేస్తున్న క్రమంలో ఈ భారీ పేలుడు జరిగి ఉండొచ్చని అధికారులు చెబుతున్నారు. పేలుడు జరిగిన సమయంలో కంపెనీ యూనిట్‌లో దాదాపు 25 నుంచి 30 మంది కార్మికులు పనిచేస్తున్నట్లు సమాచారం. పేలుడు తర్వాత, కంపెనీలో భారీ మంటలు చెలరేగాయి, ఆ మంటలు కొద్ది క్షణాల్లోనే ఫ్యాక్టరీ ఇతర ప్రాంతాలకు వ్యాపించాయి. దీంతో కొందరు కార్మికులు మంటల్లోంచి బయటకు రాలేక అక్కడే సజీవ దహనం అయిపోయారు. మరి కొందరు ప్రాణాలు బయటకు పరుగులు పెట్టారు. సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. మరి కొందరు రెస్క్యూ సిబ్బంది గాయపడిన 15 మందిని చికిత్స నిమిత్తం నాగ్‌పూర్‌లోని ఆసుపత్రికి తరలించారు. అయితే, కొంతమంది కార్మికులు ఇంకా లోపల చిక్కుకున్నట్టు తెలుస్తోంది. వారిని బయటకు తెచ్చేందుకు రెస్క్యూ బృందాలు తీవ్రంగా శ్రమిస్తున్నాయి.

## పేదల ఇళ్లు కూల్చేస్తావా..?

మొదటిపేజీ తరువాయి..

అంటున్నాడని ఆర్మీ బాధితుల గోసను కూడా కేటీఆర్ ప్రజల ముందుంచారు. ఒక్క ఇల్లు కూలగొట్టకుండా గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం 5 కిలోమీటర్లు మూసీ సుందరీకరణ చేసిన విషయంను గుర్తు చేశారు. ఇళ్లు కూలగొట్టకుండా సుందరీకరణ చేయలేరా అని ప్రజలంతా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయాలని పిలుపునిచ్చారు. రూ.16 వేల కోట్లతో అయిపోయేదానికి రూ. 1.50 లక్షల కోట్లు ఖర్చు పెడుతున్నారన్నారు. ఒక కాకికి నొప్పి కలిగితే మిగతా కాకులన్నీ ఎట్లా వాలుతాయో.. ఎక్కడ కూల్చివేతలు జరిగిన మన అందరం కలిసి కొట్లాడాలని కేటీఆర్ పిలుపునిచ్చారు కొడంగల్‌లో



రేవంత్ రెడ్డి ఇల్లు రెడ్డి కుంట ఖీూలో ఉందని, దాన్ని కూలగొట్టే దమ్ము ఈ అధికారులకు ఉందా?.. అంటూ ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి అన్న తిరుపతి రెడ్డి ఇల్లు దుర్గం చెరువు ఖీూలో ఉంటుందని, హిమాయత్ సాగర్‌లో మంత్రి పొంగులేటి ఇల్లు బఫర్ జోన్‌లో ఉంటుందన్నారు. ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి ఇల్లు చెరువు మధ్యలో ఉంటుందన్నారు. వీటిని కూలగొట్టే దమ్ము రేవంత్ రెడ్డికి లేదన్నారు. కానీ పేద వారి ఇండ్లు అయితే కూల్చేస్తాడు.. రేవంత్ రెడ్డి అబ్బ జాగీరా బఫర్ జోన్ 50 మీటర్లు పెట్టడానికి?.. అంటూ ఫైర్ అయ్యారు. గతంలో 7 మీటర్లు ఉన్న బఫర్ జోన్ ఇప్పుడు 50 మీటర్లు ఎలా పెట్టారన్నారు. 50 మీటర్ల బఫర్ జోన్ పెట్టి లక్షా 50 వేల ఇండ్లు కూల్చేసి, ప్రజలను రోడ్డున పడేసి రేవంత్ రెడ్డి ఏం సాధిస్తాడని కేటీఆర్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డి రూ.200 కోట్లతో జూబ్లీహిల్స్ మధ్యలో ఇంకో ఇల్లు కట్టుకుంటున్నాడని, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు ప్రజాభవన్, మధిరలో క్యాంప్ ఆఫీసు రెండు ఇండ్లు ఉండగా, మూడో ఇల్లు కట్టుకుంటున్నాడన్నారు. రేవంత్ రెడ్డికి రెండు ఇండ్లు కావాలి, భట్టి విక్రమార్కకు మూడు ఇండ్లు కావాలి కానీ పేద వాళ్లకు ఒక ఇల్లు ఉంటే కూలగొడుతున్నారని కేటీఆర్ కాంగ్రెస్ పై సెటైర్లు వేశారు.

## ఖమ్మం భూదాన్ భూములలో భూ దందా

మొదటిపేజీ తరువాయి..

అమ్మినవారిపై చర్యలు తీసుకుంటారా? లేదా? ప్రభుత్వ భూముల్ని అమ్మిందెవరు? పాలకుల పాపమా? కొనుగోలు చేసిన పేదలకు శాపమా? ఇది... ఖమ్మం అర్బన్ మండలం వెలుగు మట్ల ప్రాంతం. ఇక్కడ ఇళ్లకట్టుకుని నివాసం ఉంటున్న పేదలు కన్నీటిగాథ... ప్రభుత్వ అధికారుల పనితీరును ప్రశ్నిస్తోంది. పాలకుల నిర్లక్ష్యానికి అద్దంపడుతోంది. భూదాన్ భూముల్లో వెంచర్లు వేసిన కబ్జాదారులు కోట్లు గడించారు. ఆభూముల్ని కొనుగోలుచేసిన పేదలకు కడగండ్లు మిగిలాయి. వెలుగుమట్ల రెవెన్యూ పరిధిలో 147, 148, 149 సర్వే నంబర్లలో 31.07 ఎకరాల భూదాన్ భూమి ఉంది. 149 సర్వే నంబర్ లో ఆచార్య వినోభా భావే పేరుతో ఉండి, 1954 సంవత్సరం నుంచి రెవెన్యూ రికార్డ్ మేరకు కాస్రా పహాణీలో ఉన్న 27.7 ఎకరాల భూమిలో పలు ప్రాంతాల నుంచి వలస వచ్చిన సుమారు 600 కుటుంబాలు నివాసం ఉంటున్నారు. వెలుగు మట్లలో ఉన్న భూముల్ని స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వ అధికార యంత్రాంగం సంకల్పించింది. ఈ భూముల్ని అమ్మి సొమ్ముచేసుకున్నవారిని వదిలేసిన ప్రభుత్వం... కొనుగోలు చేసిన పేదలను రోడ్డుపాల్జేసింది. ప్రభుత్వ అవసరాలకు... భూదాన్ ట్రస్టు భూముల్ని స్వాధీనం చేసుకునే ప్రయత్నం... ఉద్రిక్తంగా మారింది. పోలీసుల బందోబస్తుతో ఆక్రమిత స్థలంలో బుల్డోజర్ల సాయంతో ఇండ్లను కూల్చేశారు. రెవెన్యూ అధికారులు వెలుగుమట్ల భూముల్ని స్వాధీనం చేసుకున్నారు. పేదల ముసుగులో ఏర్పడిన ముఠా నాయకులు.. సర్కారు భూముల్ని పేదలకు అమ్మి కోట్ల రూపాయలు ఆర్జించారు. 2014 పేదల సంఘంగా ఏర్పడిన కొందరు... నిరుపేదల్ని మోసం చేసి.. ఇపుడు నట్టేట ముంచేశారు. భూదాన్ భూముల్లో రియల్ ఎస్టేట్ తరహాలో వెంచరు వేసి, ఇంటి స్థలాలుగా అమ్మి సొమ్ముచేసుకున్నారు. ఇంటి స్థలాలను కొనుగోలు చేసిన వాళ్లకు... వాళ్ల పేరుతోనే ప్రభుత్వం నుంచి పట్టాలు ఇప్పిస్తామని నమ్మబలికారు. గుడిసెలు వేసుకున్న నివాసితులకు భూదాన్ ట్రస్ట్ బోర్డ్ ద్వారా పట్టాలు ఇప్పిస్తామని మరి కొందరిని నమ్మించారు. పక్కా ఇండ్లు నిర్మించుకున్న వారికే స్థలం దక్కుతుందని నమ్మించడంతో, ఆర్థిక స్థోమత లేకపోయినా సొంత గ్రామాల్లో ఉన్న వ్యవసాయ భూమిని అమ్ముకుని కొందరు, ఆడపిల్లల పెండ్లిళ్ల కోసం దాచుకున్న సొమ్ముతో మరికొందరు, ఆడవాళ్ల మెడలో ఉన్న బంగారాన్ని అమ్మి, కుదువపెట్టి ఇంకొందరు ఇండ్లను నిర్మించుకున్నారు. ఖమ్మం పట్టణ ప్రాంతానికి అత్యంత సమీపంలో ఉన్న వెలుగు మట్లలో భూదాన్ భూముల్ని కారుచౌకగా అమ్మేశారు. 2014లో భూదాన్ భూములను ప్రైవేటు వ్యక్తులు అమ్ముతుంటే... ప్రభుత్వ అధికారులు పెద్దగా పట్టించుకోకపోవడంతో 600 మందికి పైగా ఇక్కడ ఇంటి స్థలాలను కొనుగోలు చేసి మోసపోయారు. 12 యేళ్ల క్రితం 200 గజాల స్థలం ప్లాటును 55వేల రూపాయలకు విక్రయానికి పెట్టారు. కాలక్రమంలో ఇక్కడ నివాసం ఏర్పరచుకోడానికి ఎక్కువ మంది ఆసక్తి చూపడంతో ఇంటిప్లాట్లు రెండు లక్షల రూపాయల దాకా అమ్ముడయ్యాయి. వెలుగు మట్లలో భూ దాన్ భూములను స్వాధీనం చేసుకునే ప్రక్రియ ఉద్రిక్తంగా మారింది. నివాసం ఉంటున్న వారికి, అధికారులకు మధ్య వాగ్వాదం జరగడంతో పాటు జేసీబీలకు స్థానికులు అడ్డుపడడంతో కాసేపు పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. హైకోర్టు ఆదేశాల మేరకు ఆక్రమణలను తొలగిస్తున్నామని అధికారులు చెబుతుండగా, తమకు ఇండ్ల పట్టాలివ్వాల్సిన అధికారులు, కొంత మంది పెద్దలకు ఈ భూములను కేటాయించేందుకు తమను బలవంతంగా ఖాళీ చేయిస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967